ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధ వారము, మార్చి 21, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- IV నంబరు --5

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 30

## WEDNESDAY, THE 21ST MARCH, 2007

### 12 L.A. IX S. VOL-- IV No. - 5

30 - Phalgun, 1928 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : ఇరవై మూడవ రోజు )
బుధవారము, మార్చి **21, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. ప్రభుత్వ తీర్మానము

   భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డిగారి సస్పెన్షన్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-2)
5. స్వల్పవ్యవధి ప్రశ్నలు
6. జీరో అవర్
7. ప్రభుత్వ బిల్లులు

   1. 2007, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు
   2. 2007, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు
   3. 2007, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినవి)

8. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) -పై

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం. **X** (10) - హోం పాలన

   అభ్యర్థన నెం. **VIII (8)** - రవాణా పాలన

   అభ్యర్థన నెం. **V (5) -** రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సహాయం

   అభ్యర్థన నెం. **VI** (6) - ఆబ్కారీ పాలన

   అభ్యర్థన నెం. **VII (7)** - వాణిజ్య పన్నుల నిర్వహణ

   (ప్రతిపాదించబడినవి)

9. జీరో అవర్ (కొనసాగింపు)
10. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
11. 74వ నియమము క్రింద ప్రభుత్వము దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము

    1. " ప్రకాశం జిల్లా కందుకూరు మునిసిపాలిటీలో ప్రభుతవ్వ భూములలో ఉన్న అనధీకృత నిర్మాణములను క్రమబద్ధీకరించుట " ను గురించి
    2. " తమ కోరెకల సాధన కొరకు, జీవన ప్రమాణాల మెరుగుదల కొరకు అంగనవాడి వర్కరు చేస్తున్న ఆందోళన "ను గురించి

12. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పై చర్చ

    (కొనసాగింపు)


**&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Good morning everybody. I have received eight Adjournment Motions today:

1. Adjournment Motion given notice of by Sri G. Sayanna garu and others regarding the alleged attack on the Chief Editor of Siasat Urdu Daily on 20-03-2007 is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding measures to be taken to protect the interests of sugar cane farmers by paying minimum support price for sugar cane and to take over the NDSL as per the recommendations of the House Committee is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the need to resolve the problems of labourers in un-organised sector is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the alleged attack on the Editor of Siasat Urdu Daily on 20-03-2007 is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the alleged attack on the photographer and reporters of an Urdu Daily and the Editor of another Urdu Daily in the City on 20-03-2007 is disallowed.

6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding alleged forcible religious conversions in Padmavathi Womens University, Tirupathi and the suicide of P.G. Student on 11-03-2007 is disallowed.

7. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding providing better facilities to the students of S.S.C. Examinations is disallowed.

8. Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding alleged leakage of Intermediate and Degree question papers and mal-practices in the examinations is disallowed.

(ప్రతిపక్ష పార్టీసభ్యులచే అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ఒక మాట చెప్పమనండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ..........

(INTERRUPTIONS)

MR. SPEAKER: I request all the Members kindly to cooperate with the Chair to complete the today's heavy agenda.

శ్రీ నోముల నర్సింహయ్య: అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఇవన్నీ జరగకూడదు కదా!

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి (ఇందుర్తి): దీని మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: As far as the attack is concerned, I will invite the Minister for Home to my chambers and I also request the concerned Floor Leaders to come and meet me in my chambers so that we will sort out the issue. As regards the other Adjournment Motions, I request the Members kindly to raise the said issues during the course of discussions on the Budget Demands. Now, Question Hour.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు", " సియాసత్ ఎడిటర్ పై దాడి", " రాష్ట్రంలో అప్రకటిత పత్రికా రంగం పై దాడి నిదర్శనం'' అనే ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

MR. SPEAKER: Unless I get the cooperation from the Members, it is very difficult for the Chair to go ahead the business of the House. Yes, now, I will take-up the Question Hour.

శ్రీ చాడా వెంకటరెడ్డి: హోం మినిస్టర్ గారు రెడీగా ఉన్నారు.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): ఎవరు దాడి చేసారు అనేది బయటకి తియ్యమనండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి అందరూ వినండి. Kindly listen to me. To-day, we have a lot of agenda before us.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: One Photographer, one Reporter and an Editor of another Urdu Daily was also attacked.

MR. SPEAKER: We are not disputing that. As far as the attack is concerned, I will invite the Minister for Home to my chambers and I also request the concerned Floor Leaders to come and meet me in my chambers so that we will sort out the issue. As regards the other Adjournment Motions, I request the Members kindly to raise the said issues during the course of discussions on the Budget Demands. Now, Question Hour.

(INTERRUPTIONS CONTINUED)

శ్రీ చాడా వెంకటరెడ్డి: గవర్నమెంట్‌ను స్టేట్‌మెట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: I will call the Home Minister as also all of you to my chambers and we will find a way out for your issues. సమయం ఎందుకు వేస్ట్ చెయ్యాలి? Why do you want to waste the time.

(ఈ దశలో టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు " చెరుకు పై గిట్టుబాటు ధర కల్పించాలి" అనే ప్లకార్డును ప్రదర్శించారు )

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER: Regarding the attack on Photographer ...

(INTERRUPTIONS CONTINUED)

Now, Question Hour.

డా.జి.విజయరామా రావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, ................

మిస్టర్ స్పీకర్: మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది డిస్ ఎలవ్ అయ్యింది. మిగతా అంశాలు ఏవైతే ఉన్నాయో .....

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి: తీవ్రమైన అంశం ఇది. గవర్నమెంట్‌ను స్పందించమనండి. హోం మినిస్టర్ గారిని స్పందించమనండి.

(INTERRUPTIONS CONTINUED)

డా.జి. విజయరామా రావు: సార్, హౌస్ కమిటీ రిపోర్ట్ ఇచ్చింది.

MR. SPEAKER: This is my last appeal. We have already lost ten minutes.

ఉ.8.40

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, మీరు చెప్పినది సంతృప్తికరంగా లేదు.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, చర్య తీసుకోవాలి.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, ఆ సంఘటన వెనుక ఎవరున్నారనే విషయం వెలికి తీయాలి.

DR.Y.S.RAJASEKHARA REDDY: Sir, today the Telugu Desham Legislature Party, CPI, CPI(M) & M.I.M have given Adjournment Motions regarding the attack on the Chif Editor of Siasat "Urdu Daily News Paper and also on the attack on one Photographer and a Journalist of one daily and Editor of another daily. అధ్యక్షా, నిన్న రాత్రి సుమారు 11.30 – 12.00 గంటల ప్రాంతంలో ఆ సంఘటన జరిగింది. సియాసత్ ఎడిటర్‌గారి పైన ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం what has been brought to our notice is that నిందితులు కారుకు అడ్డంగా మోటార్ సైకిల్ యాక్సిడెంట్ జరిగినట్లుగా చూపించి ఎడిటర్ కార్ ఆగిన వెంటనే ఎడిటర్‌గారు కారు అద్దం దించిన తరువాత `కారులో ఉన్న ఎడిటర్‌గారిపైన అశుద్ధం పడేట్లు వేయడం జరిగింది. Even to think about it, it is repulsive. Immediately, the Police swung into action. ఆ విషయం తెలిసిన వెంటనే సీపీఐ, సీపీఐ(యం) కార్యకర్తలు అక్కడకు వెళ్లారు. మా మంత్రివర్గ సహచరుడు శ్రీ షబ్బీర్ ఆలీ గారికి ఆ విషయం తెలిసిన వెంటనే వారు కూడా అక్కడకు వెళ్లిన సమయంలోనే పోలీసులు కూడా సంఘటనా స్థలికి చేరుకోవడం జరిగింది. Even the Commissioner of Police, Hyderabad City also gone to the spot within a matter of minutes and the matter has been taken-up very seriously. ఎవరైతే మోటార్ సైకిల్ యాక్సిడెంట్ జరిగినట్లు లేక పొరపాటుగా జారినట్లు ఉందో ఆ మోటార్ సైకిల్ అక్కడే ఉన్నది కావున వెంటనే ఆ యజమాని వివరాలు తెలుసుకోవడం చాలా సులభమైంది. The Police have taken all the needful action into the matter. ఆ సంఘటన జరిగిన తరువాత కమీషనర్ ఆఫ్ పోలీసు, మంత్రి షబ్బీర్ ఆలీగారు ఎడిటర్‌ను కలిసిన తరువాత he wanted to come and meet me and the Home Minister. As suggested by the Commissioner of Police, he met the Home Minister between 11-30 p.m. and 12-00 Midnight. Immediately, the Home Minister has assured him to initiate immediate necessary action into the matter. ఆ యాక్సిడెంట్ లేదా ఇన్సిడెంట్‌కు

కారకులైన ఐదుగురిలో ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగింది. షోయబ్ ఖాన్, అజీం, సిరాజుద్దీన్ అనే ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగింది. అఖిల్ మరియు షేర్ భయ్యా అనే ఇద్దరు నిందితులు ఇంకా దొరకలేదు. Still they are at large. దీనికి సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ ఏమిటి, మంచిచెడ్డలు ఏమిటి అనేది పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఈ సంఘటనతోబాటు ఎంఐఎం వారిచ్చిన దానిలో ఇంకొక ఉర్దూ దినపత్రికకు సంబంధించిన ఫోటోగ్రాఫర్ మరియు జర్నలిస్టుపైన కూడా దాడి జరిగిందని చెప్పారు. దానికి సంబంధించిన సమస్య కూడా నా దృష్టికి ఇప్పుడే వచ్చింది.

(తెదేపా సభ్యులు శ్రీ ఇ.దయాకరరావు ఎడిటర్‌గారు మీ ఇంటికి వస్తే మీరు కలవలేదు అని అన్నారు)

అక్బరుద్దీన్‌గారు ఇచ్చినప్పుడే నాకు ఈ విషయం తెలిసింది. ఇంకొక పత్రికకు సంబంధించిన ఫోటోగ్రాఫర్ మరియు జర్నలిస్టుపైన కూడా దాడి జరిగిందని నా దృష్టికి ఇప్పుడే వచ్చింది. Regarding this incident, I will get the same enquired into. బేసిక్‌గా ఎంత ఫాస్టుగా పోలీసులు రియాక్ట్ కావాలో అంత ఫాస్టుగా రియాక్ట్ అయ్యారు. దయాకరరావుగారు చెప్పినట్లు ఎడిటర్‌గారు నా నివాసానికి కలవడానికి వచ్చారని చెప్పారు. అప్పటికే హోంశాఖామంత్రిగారు ఎడిటర్ గారిని కలిశారు కాబట్టి భద్రతా కారణాలవల్ల రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో నన్ను కలవడానికి పోలీసులు అనుమతించలేదు.

(తెరాస సభ్యులు డా.జి..విజయరామారావు సీపీయం సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

అధ్యక్షా, ప్రెస్ పైనగానీ, ప్రెస్ ఫ్రీడంపైన గాని, ఎవరిపైనైనా ఏవిధమైన దాడి జరిగినా కూడా we are condemning such type of undemocratic actions. ఖండించడమే కాకుండా ప్రభుత్వర వెంటనే తగు చర్యలు తీసుకొని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

(తెరాస సభ్యులు డా.జి..విజయరామారావు సీపీయం సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య శ్రీ చాడ వెంకటరెడ్డి నుంచి అంతరాయం)

MR.SPEAKER: As regards the other issues raised in the form of the Adjournment Motions will be taken up during the course of the discussion on the Demands. Mr. Chada Venkata Reddy garu, I request you to please resume your seat.

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట): అధ్యక్షా, ఈ విషయంపై చర్చ పెట్టమనండి.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, నిజాం సుగర్స్ విషయంలో శాసనసభా కమిటీ నివేదికను 8 నెలల క్రితం .......

MR.SPEAKER: If you want to have a discussion on the said issue, you please give me a notice under the relevant provisions. Mr. G. Vijayarama Rao garu, you please meet me after Question Hour in my chambers so that we can discuss and find a way out.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారూ, అడ్జర్న్‌మెంట్ పైన you have an option. మీకు డిమాండ్స్‌లో ఆ అంశం చర్చకు వచ్చినపుడు టేకప్ చేయండి. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ముఖ్యమంత్రిగారు ఇప్పటికే రియాక్ట్ అయి సమాధానం చెప్పారు.

Mr. Dayakar Rao garu, keeping in view of the importance and the seriousness of the issue, the Chief Minister has reacted to it and assured the House that necessary action would be taken up. Hence, let us leave the matter here. The entire house has expressed its serious concern over the said issue. There is no second opinion on this. Please resume your seats.

(Interruption from TDP Members)

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న మత మార్పిడులలో ప్రభుత్వ ప్రమేయముంది.

MR.SPEAKER: I request all the Members kindly to resume your seats as we are in the Question Hour.

ఉ 8.50

శ్రీ జి. కిషన్ రెడ్డి:- దీని వెనుక ఎవరు ఉన్నారో చెప్పమనండి.

(అంతరాయం)

MR.SPEAKER: I request all the Hon'ble Members to kindly be seated. The Hon'ble Chief Minister has immediately reacted and said that action is being initiated. Once action is initiated you have to wait for its finalisation. You are aware of the procedure. Please sit down.

శ్రీ ఇ. దయాకరరావు:- ఏ సబ్జెక్టూ చర్చకు రావడం లేదు సార్.

(అంతరాయం)

MR.SPEAKER: At 9.30 Question Hour will be closed. I request all the Members to be kindly seated.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మత మార్పిడులు జరుగుతున్నాయి.

MR.SPEAKER: Now that is enough. Please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అందరికీ న్యాయం చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది.

మిస్టర్ స్పీకర్:- మీకు తెలిసి ఉండాలి కిషన్ రెడ్డి గారూ. కొన్ని వాయిదా తీర్మానాలు ఈ సభ బడ్జెటు సెషన్‌లో ఉంది. డిమాండ్స్‌లో ఉన్నాము. డిమాండ్స్‌లో మాట్లాడే అవకాశాలు ఉన్న సమయంలో అడ్జర్న్ మెంట్ మోషన్స్ ఇవ్వడానికే వీలుండదు.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- ఇందాకటి వాయిదా తీర్మానానికి ముఖ్యమంత్రి గారు స్పందించారు.

(అంతరాయం)

MR.SPEAKER: You are aware of it. Please sit down. We are in Question Hour. Please sit down. We have lost twenty minutes.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఈ రోజు పద్మావతీ విశ్వవిద్యాలయంలో విషం పెట్టి చంపారు.

మిస్టర్ స్పీకర్:- ఈ విధంగా చేస్తే ఎట్లా ఉంటుంది? మాట్లాడితే ఎందుకు మాట్లాడారని, మాట్లాడక పోతే ఎందుకు మాట్లాడ లేదని అంటే ఎలా?

SRI G.KISHAN REDDY: This is not fair Sir. This is unfair.

MR.SPEAKER: Balaram Garu. I am calling Balram Garu. This is your question.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఉమామహేశ్వరి అనే పి. జి స్టూడెంట్ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. నోట్ రాసి పెట్టి చనిపోయింది. కడప జిల్లాకు చెందిన ---

MR. SPEAKER: Kishan Reddy Garu, you give me a notice on that, if you want a discussion. How do I explain to you about the position?

శ్రీ జి. కిషన్ రెడ్డి:- వాయిదా తీర్మానం ఇచ్చాను.

MR.SPEAKER: Your adjournment motion has been disallowed. I will show you the way. Please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ముఖ్యమంత్రి గారు వేరే వాయిదా తీర్మానం మీద స్పందించారు.

MR.SPEAKER: I cannot get into an argument. You will be losing the entire time. Let us take up Question Hour. We are running out of time now. నేను మీకు వివరంగా చెప్పాను. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానం ఈ సభలో చర్చకు రావాలంటే నన్ను కలవండి. I will show you the way. ఈ విధంగా ప్రతి ఒక్కరు మాట్లాడితే you are losing your question. Balaram Garu....

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి (అద్దంకి):- హౌస్ ఆర్డర్‌లో పెట్టండి సార్.

MR.SPEAKER: If you want a statement on that you give me a notice. Why are you so confused? I am guiding you. If you want a statement, you give me a notice. Statement will be given.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- మత మార్పిడిలను ప్రోత్సహిస్తున్నారు. మీరు నన్ను మాట్లాడవద్దు అంటే ఎలా? ఆ అమ్మాయి ఉత్తరం రాసి పెట్టి చనిపోయింది. విషం తీసుకుని చనిపోయింది. హిప్నటైజ్ చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు:– ఉదయం 9.30 కి చర్చ పెడతాము అన్నారు. రావడం లేదు.

మిస్టర్ స్పీకర్:– ఔనండీ. పొద్దున క్వశ్చనవర్ అంతా స్టాల్ చేసుకుంటా చర్చకు రావడం లేదు అంటే how is it possible? You see today's agenda. Now we have to take up Questions Hour. మీరు చూడండి. పొద్దున అజెండా ఏముందో చూడండి. With all seriousness if you want a discussion on that-నేను ఆప్షన్ చూపించాను.

(అంతరాయం)

I am sorry. I cannot help you. If you want a statement you give me a notice.

(అంతరాయం)

నిన్న మీరు అడిగనవి దానిని ఈరోజు అజెండాలో ఉన్నాయి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– వి.సి ని క్రిమినల్ కేస్ పెట్టి అరెస్టు చేయాలి.

MR.SPEAKER: You give me a notice. You cannot go on like this.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– వాయిదా తీర్మానం ఇచ్చాను.

MR.SPEAKER: I am advising you. You give me a notice. That is enough. You made yourself very clear. Please sit down. You have no option but to sit down please.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– మీరు డిజలౌ చేసిని దానికి ముఖ్యమంత్రి గారు ఎలా మాట్లాడారు? నేను ఇచ్చిన దానికి ఎందుకు చెప్పరు? ఇది అన్‌ఫేర్ కాదా?

మిస్టర్ స్పీకర్:– మీరు ఇచ్చిన వాయిదా తీర్మానం డిజల్ చేశాను. ఈ హౌస్‌లో చర్చ రావాలంటే–––

శ్రీ జి. కిషన్ రెడ్డి:– నేను చాలా నోటీసులు ఇచ్చాను. దేనికీ స్పందన లేదు. ఈ విషయంలో ముఖ్య మంత్రి గారు స్పందించాలి.

MR.SPEAKER: You cannot compel the Chair once adjournment motion is disallowed. Your adjournment motion has been disallowed. One member trying to stall the entire House is not good. మీరు ఒక నోటీసు ఇవ్వండి. ఈ హౌస్‌లో చర్చకు వచ్చే విధంగా చేస్తాను.

(అంతరాయం)

మీకు చర్చ కావాలంటే మీరు నోటీసు ఇవ్వాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ముఖ్యమంత్రి గారు దేనికి స్పందించరు?

MR.SPEAKER: You cannot compel the Chair. You give me a notice. If you want the matter again, you have Zero Hour. You can raise it. You give me notice అని చెప్పాను కదా.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- మజ్లిస్ పార్టీ వారు వాయిదా తీర్మానం ఇస్తే ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. దీనికి ఎందుకు చెప్పరు?

(అంతరాయం)

శ్రీ కె. బలరామకృష్ణ మూర్తి:- మినిస్టర్ గారిని మళ్లీ సమాధానం చెప్పమనండి. ఏమి చెప్పారో వినపడలేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను కిషన్ రెడ్డి గారికి ప్రత్యేకంగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను. సభా కార్యక్రమాలు మొత్తానికి అంతరాయం కలిగించే విధంగా దయచేసి వ్యవహరించకండి. ఒక మాట వినండి. ఒక ప్రముఖ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ పైన, ఒక కరస్పాండెంట్ పైన ఒక ఫోటోగ్రాఫర్ పైన దాడి జరిగింది. నిన్ననే ఆ దాడిని మరొక రూపంలో ప్రస్తావన చేయడానికి వీలుగా లేక గౌరవ సభ్యులు పత్రిగా స్వేచ్ఛ పట్ల విశ్వాసం కలిగిన వారు అందరూ కూడా దానిని ఖండిస్తూ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా దానిని సాధారణమైన అడ్జర్న్‌మెంట్ మోషన్‌గా కాకుండా దానికి ఉన్న ప్రత్యేకమైన పరిస్థితుల దృష్ట్యా సభ, సభలో ఉన్న పార్టీలు, ప్రభుత్వం అందరమూ కూడా పత్రికా స్వేచ్ఛకు కట్టుబడి ఉన్నవారం కాబట్టి దానిపైన ఆందోళన చెందనక్కర్లేదు, దాని పైన తీసుకున్నటువంటి చర్య ఇది we are committed. లోతుగా వెళ్లి అన్నీ విచారించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం వేరు. మీరు చెప్పేది మత మార్పిడి నిన్న వచ్చింది కాదు. చాలా కాలంగా జరుగుతున్నాయి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- మహిళా యూనివర్శిటీలో జరిగింది సార్.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- సర్. ఇదెక్కడి పద్ధతి? కిషన్ రెడ్డి గారూ దయచేసి కూర్చోండి. ఇందాకటి నుంచీ కూడా సభను మీరు ఒక్కరే నిర్వహిస్తున్నారు. కనీసం రెండు మాటలు జవాబు చెప్పేదానికన్నా ప్రభుత్వానికి అవకాశం ఉండాలి కదా. మత మార్పిడి అన్న అంశం నిన్నా లేకపోతే మొన్నా వచ్చిన అంశం కాదు. దానికి సంబంధించిన చర్చ కూడా కావాలి అంటే స్పీకర్ గారు దానికి కూడా అనుమతి ఇస్తాను మీరు రండి. కలవండి. వేరే ఫారమ్‌లో పెట్టుకుందాము అన్నారు. కనుక నిన్న పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడికి దీనికి లింక్ చేసి ముఖ్యమంత్రి గారు దీనికి స్పందించారు కాబట్టి ప్రతి అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు స్పందించాలి, జవాబు చెప్పాలి అని కోరడం అది న్యాయమైన మాట కాదు. దయచేసి సహకరించండి. కార్యక్రమాలు హుందాగా జరుపుకుందాము. మీరు లేవనెత్తిన అంశం కూడా ఏదో ఒక రూపంలో చర్చకు తీసుకు రావడానికి మీరు కూడా ప్రయత్నం చేయండి. ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నాకు మైకు ఇవ్వండి సార్.

MR.SPEAKER: Once adjournment motion is disallowed, it is only to set the record straight. Please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఇది అన్యాయం సార్.

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలౌ అయిన తరువాత repeatedly trying to stall the House is not good. నేను మీకు అవకాశం చూపించాను. How to take up the matter అని చెప్పాను. Yes, బలరామకృష్ణ మూర్తి గారూ మాట్లాడండి.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:- మినిస్టర్ గారిని సమాధానం చెప్పమనండి సరిగా వినపడలేదు.

SRI G. KISHEN REDDY: It is unfair Sir.

MR.SPEAKER: You are compelling the Chair. This is not good. Once I have disallowed it what is that you want now? If you want to have a discussion, you meet me in my chamber. That is enough. Please sit down.

శ్రీ జి. కిషనవ్ రెడ్డి:- ఏమిటి సార్? ఇది.

మిస్టర్ స్పీకర్:-ఎందుకు సార్, ఏమిటి సార్ అని ఈ విధంగా మాట్లాడితే హౌస్‌లో నేను ఏమి చెబుతాను. ఎస్. బలరామ్ గారు.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:- మినిస్టర్ గారు ఏమి చెప్పింది ఈ గొడవలో వినపడలేదు. మళ్లీ ఒకసారి చెప్పమనండి.

MR. SPEAKER: Reply has already been given. It is a written reply. రిటెన్ రిప్లయ్ చదివి వినిపించారండి.

( శ్రీ జి. కిషన్ రెడ్డి గారు అలాగే నిలబడి అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: Kishan Reddy Garu, you are stalling the entire House. You come under a proper notice. మాట్లాడే అవకాశం ఇసాను. ప్రాపర్ నోటీసులో రండి అని చెప్పిన తరువాత కూడా, ఎందుకు సార్? wrong సార్ అంటే what is this? Is this the way to behave? I am sorry. మీకు చర్చించడానికి అవకాశాలు ఏ విధంగా ఉన్నాయో మీరు నన్ను కలవండి, నేను చెబుతాను అని చెప్పాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నేను అనేక అంశాల పైన ఇచ్చాను. కానీ ఒక్కటీ డిస్కషన్‌కు రాలేదు.

(అంతరాయం)

MR.SPEAKER: I am sorry. I am naming you.

శ్రీ కె. రోశయ్య:- సర్. ఈ రకంగా ఒక్క సభ్యుడే సభను నడవకుండా అడ్డుపడి ఎందరు అపీల్ చేసినా, మీరు అపీల్ చేసినా, నేను అపీల్ చేసినా, నేను వినను, నా పద్ధతే నేను అని ఉండడం దురదృష్టకరం. దయచేసి ఇప్పటికైనా కంపెల్ చేయవద్దు అని చైర్ చెప్పారు. మీరు కంపెల్ చేయవద్దు. మమ్మల్ని కూడా మిమ్ములను బయటకు పంపించాము అనేటువంటి --

శ్రీ జి. కిషన్ రెడ్డి:– మీరు న్యాయం చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– న్యాయ, అన్యాయాలు చర్చించడానికి తయారుగా ఉన్నారయ్యా. న్యాయం, న్యాయం అంటున్నావు. న్యాయమో, అన్యాయమో పద్ధతి ద్వారా చర్చిద్దాము అని స్పీకర్ గారు చెప్పారు. తమరు కూడా దయచేసి ఆ పద్ధతికి అంగీకరించండి. అంతే కానీ ఇలా వ్యవహరించడం శాసన సభ అంతా అంగీకరించి వేరే ప్రశ్నోత్తరాలు తీసుకుంటే ఇది మాత్రమే చర్చించాలి అనడం న్యాయమా? మీరు చెప్పండి. 294 మందిలో మీరు ఒక్కరే ఇట్లా ఒక కాగితం పట్టుకుని ఇదే చర్చించాలి అనడం న్యాయమా?

## ప్రభుత్వ తీర్మానము
## భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారి సస్పెన్షన్ గురించి

Speaker Sir, I beg to move:

"That under Sub-Rule (2) of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following member named by Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri G.Kishan Reddy."

MR.SPEAKER: Motion moved. The question is:

"That under Sub-Rule (2) of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following member named by Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri G.Kishan Reddy."

(Pause)

The motion was adopted and the Member named was suspended.

శ్రీ జి. కిషన్ రెడి:– ఇది పక్షపాతం సార్.

MR.SPEAKER: You have been suspended. Please leave the House.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– నన్ను ఎందుకు సస్పెండ్ చేస్తున్నారు? వి.సి ని ఎందుకు రక్షిస్తున్నారు? మత మార్పిడి చేస్తున్నారు. మీ బిడ్డలకు ఇలా జరిగితే మీకు తెలుస్తుంది. పేపర్ చదవండి.

MR.SPEAKER: Please leave the House.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– మీ సోనియా గాంధీ వచ్చిన తరువాతనే ఇవన్నీ జరుగుతున్నాయి.

(Sri G.Kishan Reddy left the House)

ఉ 9.00

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ప్రకాశం జిల్లా, అద్దంకి నియోజకవర్గంలో సాంఘిక రక్షిత నీటి సరఫరా పథకం

ప్రశ్న నెం .. 66 ( 7523)

Sarvasri K. Balarama Krishna Murthy, D. Narendra Kumar (Ponnur), V. Narender Reddy (Mahaboobabad), S. Maruthi (Choppadandi) - Will the Hon'ble Minister for Rural Development, Rural Water Supply, Employment Generation be pleased to state:

(a) Whether it is a fact that a Community Protected Water Supply Scheme (CPWS Scheme) is sanctioned for Medarametla and other habitations in Addanki Assembly Constituency of Prakasam District;
(b) If so, the original sanctioned estimated amount and also the benefited villages thereof;
(c) Whether if is also a fact that inferior quality of steel and cement are being supplied for the construction work at the head works site near Gundlakamma Project and also there is no proper curing etc; and
(d) If so, the action taken against the concerned Contractor and Engineer?

**MINISTER FOR RURAL WATER SUPPLY (SRI D. SRINIVAS):**

(a) Yes Sir.
(b) The original sanctioned estimated amount is Rs. 1500.00 lakhs. Under this Scheme, 38 habitations including Medarmetla are convered in Korispadu, J. Panguluru, N.G. Padu, Ongole, Kothapatnam and Addanki Mandals of Prakasam District.
(c) No Sir.
(d) Does not arise.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:- సర్, ఇప్పుడు మినిస్టర్ గారు సమాధానం ఇచ్చిన దానిలో క్లారిటీ లేదు. సి.పి.డబ్ల్యు స్కీమ్ మేదరమెట్లది మొదట్లో ప్రపోజ్ చేసింది 73 హేబిటేషన్స్‌కు. దీనిలో మినిస్టర్ గారికి పూర్తి సమాచారం ఉన్నట్లు కనపడడం లేదు. అదే విధంగా దీనిలో73 హేబిటేషన్స్‌లో 9 ఎన్.ఎస్.ఎస్ గ్రామాలు. బ్యాలెన్స్ 64 గ్రామాలు వచ్చేసరికి పార్షియల్లీ కవర్డ్. ఇది అద్దంకి కాన్‌స్టిట్యుయన్సీలో పూర్తిగా కవర్ అవుతుంది. దీనికి రాజకీయ గ్రహణం పట్టి ఈ గ్రామాలన్నీ కూడా మార్చివేసి స్కీమ్‌నే గందరగోళ పరిస్థితుల్లో పెట్టడం జరిగింది. మొదటిలో ప్రపోజ్ చేసిన దానిలో అద్దంకి కాన్‌స్టిట్యుయన్సీలోనే పర్టిక్యులర్‌గా కొరిసపాడు మండలం అది కూడా నా కాన్‌స్టిట్యుయన్సీనే. తిమ్మనపాలెం అనే గ్రామం, ఎర్రబాలెం, మేదరమెట్ల, సోమవరపుపాడు, బొడ్డువానిపాలెం, దైవాలరావూరు, బొల్లవరపుపాడు, రావినూతల, పమిడిపాడు, కృష్ణంరాజు పాలెం, రాచపూడి , కనగాల వారి పాలెం. అదే విధంగా అద్దంకి మండలానికి వచ్చేసరికి వెంకటాపురం అనే గ్రామం అదే విధంగా నియోజక వర్గం హెడ్‌క్వార్టర్స్ కూడా దీనిలో పెట్టడం జరిగింది. అదే విధంగా జె.పంగళూరు మండలానికి వచ్చేసరికి అలవలపాడు, టి.కొప్పెరపాడు, రేనంగివరం, కాశ్యపురం, టి. తక్కెళ్లపాడు గ్రామాలు దానిలో పెట్టడం జరిగింది. అదే విధంగా సంతమాగులూరు మండలానికి వచ్చేసరికి ఏల్చూరు, అడివిపాలెం, సజ్జాపురం, కొప్పారం, బండివారిపాలెం, పత్తేపురం ఇవన్నీ కూడా ఎన్‌ఎస్‌ఎస్ గ్రామాలు. అంతే కాకుండా నాగులుపాడు మండలం కూడా అద్దంకి కాన్‌స్టిట్యుయన్సీ క్రింద వస్తుంది. కె. తక్కెళ్లపాడు, కొత్తకోట అనే గ్రామాలను ఈ స్కీము క్రింద పెట్టి తయారు చేస్తే ఈ స్కీము అంతా గందరగోళం చేసి కొన్ని గ్రామాలు ఈ లిస్టులో లేకుండా చేసి చివరకు వచ్చేసరికి *ఈ వెంకటాపురం, అలవలపాడు, టి.కొప్పెరపాడు, రేణంగివరం, కశ్యాపురం అంతేకాకుండా టి. తక్కెళ్ల*

పాడు ఏల్చూరు, అడివిపాలెం, సజ్జాపురం, కొప్పెరం, బండివారిపాలెం, పత్తేపురం ఇవన్నీ కూడా ఎన్ఎస్ఎస్ క్రిందకు వచ్చే గ్రామాలు. వీటి అన్నిటిలో కూడా సమాచారం తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. ఫస్ట్‌లో వచ్చిన ప్రపోజల్స్ ఇవి. అన్నీ కూడా నేను ఇ.ఎన్.సి ఆఫీసుకు వెళ్లి పరిశీలన చేయడం జరిగింది. ఆ తరువాత వచ్చేసరికి స్కీము మొదలు పెట్టేసరికి పద్ధతి ప్రకారం అవకతవకలు ఏ విధంగా చేయాలో అనే ధోరణితోనే వీళ్లు ముందుకు పోవడం జరిగింది. దాదాపు ఇది రు.15 కోట్లతో ఈ స్కీమ్ టేకప్ చేసినా సరైన సూపర్‌విజన్ లేకపోవడం అదే విధంగా ఎన్.ఎస్.ఎస్ విలేజెస్ ఏవైతే ఉన్నాయో ఆ గ్రామాలను ఇందులో ఇన్‌క్లూడ్ చేయకపోవడం ఇవన్నీ అవక తవకలు చేశారు. అదే విధంగా ఐబిఆర్‌సిఎల్ కంపెనీకి వచ్చే విధంగా 4.87 శాతం ఎక్సెస్ పెట్టి కొల్యూడ్ అయి పోయారు. దానిలో ఒకే కంపెనీకి ఎలిజిబిలిటీ వస్తుంది. అంతకు ముందు జి.ఆర్.పి పంపులకు డిజైన్ చేయడం దరిగింది. ఇప్పుడు దానిని మార్చివేసి డి.ఐ పంపుల క్రింద కన్వర్ట్ చేస్తే దాదాపు రు.4.00 కోట్లు మిస్ యూజ్ అయింది. ప్రస్తుతానికి వచ్చేసరికి గుండ్లకమ్మ ప్రాజెక్టు క్రింద ఇంతక ముందు తమ్మవరం స్కీమ్ అని ఉండేది. దానిలో మేదరమెట్ల, సోమవరపుపాడు, బొడ్డువానిపాలెం, దైవాలరావూరు, బొల్లవరపుపాడు, రావినూ తల, పమిడిపాడు, కృష్ణంరాజు పాలెం, రాచపూడి , కసగాలవారి పాలెం గ్రామాలకు సర్వ్ అవుతుంది. మంచి నీళ్ల స్కీమ్ ఒకటి ఉంది. ఈ స్కీము మునిగిపోతుంది. ఇప్పుడు ఇది మునిగిపోతే ఆ గ్రామాలకు నీళ్లు వెళ్లే పరి స్థితి లేదు. ఇది కొంచెం క్లారిటీ తెలుసుకోవాలని చెబుతున్నాను. ఇది సింపుల్‌గా నో సర్, ఎస్ సర్ అంటే దీనిలో ఫలితాలు రావడం లేదు. దీని మీదకు వచ్చేసరికి మైల్‌స్టోన్స్ ఫిక్స్ చేశారు. మైల్‌స్టోన్-1 క్రిందకు వచ్చేస రికి 120 రోజుల్లో కంప్లీట్ చేయకపోతే ఇచ్చిన పనిని లిక్విడేటెడ్ డ్యామేజెస్ క్రింద per day రు.26 వేలచొప్పున పెనాల్టీ వేసే అవకాశం ఉంది. అదే విధంగా మైల్‌స్టోన్-2 క్రింద రు.60 వేల చొప్పున పెనాల్టీ వేసే అవకాశం ఉంది. అదే విధంగా మైల్‌స్టోన్-3, 65 రోజుల్లో కంప్లీట్ చేయాలి. దీనికి రు.27 వేల చొప్పున పెనాల్టీ చేయడా నికి అవకాశం ఉంది. దాని అగ్రిమెంట్ టైమ్ కూడా మార్చి 15, 2007 నాటికి అయిపోయింది. అగ్రిమెంట్ అయిపోయాక కూడా ఏమి చర్యలు తీసుకున్నారు? దీనిలో ఇంకా కొద్దిగా మినిస్టరు గారికి క్లారిటీ ఉంటే బాగుంటుందని చెబుతున్నాను. దీనిలో వాడిని ఇనుములో కూడా అవకతవకలు జరగలేదని మంత్రి గారు చెబు తున్నారు.

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారు చెబుతారు కూర్చోండి.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:- నేను వెళ్లి చూసి వచ్చాను. అందుకే చెబుతున్నాను. వాడిన ఇనుములో కూడా మూడు రకాలు వాడారు.

శ్రీ డి. శ్రీనివాస్:- బలరామకృష్ణమూర్తి గారు ఆయన నియోజకవర్గంలోని గ్రామాలు అన్నీ చదివేశారు.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:- మీరు ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా ఉన్నారు.

ఉ. 910

శ్రీ డి. శ్రీనివాస్: వారి కాన్‌స్టిట్యుయెన్సీలోని అన్ని గ్రామాల పేర్లను వారు బ్రహ్మాండంగా చదివారు. ఒరిజినల్‌గా ఈ ప్రాజెక్ట్ 79 హ్యాబిటేషన్స్‌కు సంబంధించింది. నాకున్న యిన్‌ఫర్మేషన్ నేను చెబుతున్నాను. రు. 15 కోట్ల పెట్టుబడికి కన్‌ఫైన్ అయి 38 హ్యాబిటేషన్స్‌ను కవర్ చేస్తూ ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేయడం జరిగింది. నాకు తెలిసినంతవరకు మొత్తం ప్రాజెక్టు వారి కాన్‌స్టిట్యుయెన్సీలో వుంది. ఎగ్రిమెంట్ ప్రకారం ఈ ప్రాజెక్ట్ ఈ

మార్చ్ నాటికి కంప్లీట్ కావలసిన మాట వాస్తవం . కానీ ఇందులో టెక్నికల్ సమస్యలు చాలా వచ్చాయి. దీనిలో వాటర్ ట్రాయల్ పర్మిషన్ యివ్వడం సెప్టెంబర్ 2006లో వచ్చింది. కొన్ని టెక్నికల్ కారణాల వల్ల డిలే అవుతూవుంటుంది. ఇప్పుడున్న లెక్క ప్రకారం అక్టోబర్ నెలకల్లా పూర్తయ్యే అవకాశాలు వున్నాయి. దీనికి ఉపయోగించిన స్టీల్ కానీ, సిమెంట్ కాని సబ్‌స్టాండర్డ్‌ది ఉపయోగించారని వారు మాట్లాడుతున్నారు. వీటికి సంబంధించి యిన్‌స్పెక్షన్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్‌లో, అదే విధంగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్‌లో జరిపించడం జరిగింది. నార్మల్‌గా థర్డ్ పార్టీ యిన్‌స్పెక్షన్స్ జరిపించిన తరువాతే వాటియొక్క స్ట్రెంగ్త్, వేలిడిటీ తెలుసుకున్న తరువాతే వాడడం జరిగింది. దీనిలో ఎటువంటి పొరబాటు లేదు. సబ్‌క్వాలిటీ మెటీరియల్ వాడారన్న సమస్యే లేదు. అన్నీ ఐయస్ఐ మార్క్ మెటీరియల్స్ మాత్రమే వాడడం జరిగింది. 38 గ్రామాలకు సంబంధించిన ఈ ప్రాజెక్ట్ అక్టోబర్ నాటికల్లా పూర్తవుతుందనే విషయం నేను మనవి చేస్తున్నాను. ఇది కాకుండా ఏదో ప్రాజెక్టును గురించి మునిగిపోతుందని ఎప్రెహెన్షన్స్ చేస్తున్నారు. if there is anything, we will certainly look into that. దాన్ని పరిశీలించి ఏమిచేయాలనేది తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి: అధ్యక్షా, ఇది మునిగిపోతుందని చెబుతూ వుంటే మమ్మల్ని వ్రాసి యివ్వమంటారు. మంత్రిగారు విషయం తెలుసుకోవాలి. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ క్రింద యిది సబ్‌మెర్జ్ అవుతుందని రెవిన్యూ వారు , ప్రాజెక్ట్ ఇంజనీర్స్ మీటింగ్స్ పెట్టుకున్నారు. ఏడు గ్రామాలకు నీరు యిచ్చే దాన్ని అర్థాంతరంగా ఆపుతే ఎలా? సోర్స్ లేక ఆగిపోయింది. కంప్లీట్ చేస్తామని చెప్పినప్పటికీ అనేక అవకతవకలు చేసి , రైతుల మీద కేసులు పెట్టి గందరగోళం చేసి దౌర్జన్యం చేసే ప్రయత్నం చేశారు. ఇంత చేసినా కూడా ఉన్న పరిస్థితులను బట్టి సాఫీగా సాగాలనే వుద్దేశంతో మేము కోఆపరేట్ చేయడం జరిగింది. దీనిలో స్టీల్ బ్రహ్మాండంగా వాడామని చెబుతున్నారు. ఏ స్టీల్ టెస్టింగ్‌కు పంపించారో తెలియదు. నేను ఫీల్డ్‌కు పోయినప్పుడు హనుమాన్ కంపెనీ, శివ కంపెనీ , TI Scam Companies are there. మెటీరియల్ వుంటే నేను తీసుకువెళ్లి కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ మీటింగ్‌లో పెట్టాను. అక్కడ సరిగా సమాధానం చెప్పిన వారు లేరు. అంతా గందరగోళం . డ్యామ్ వాటర్ లెవెల్ కంటే సంప్ క్రిందికి కట్టారు. వాటర్ వూజింగ్ వచ్చి డ్యామేజ్ అయ్యే ప్రమాదం వుంది.

MR. SPEAKER: That is enough. మంత్రిగారూ, జవాబు చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, మేము ఏ స్టీల్, సిమెంట్ వాడామో వాటినే టెస్ట్ కొరకు పంపించాము. ఆ రిపోర్టులు వున్నాయి అధ్యక్షా. ఆ రిపోర్టులు తమకు పంపుతాను, ఎగ్జామిన్ చేయించండి. నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. అధ్యక్షా, గందరగోళం అంటూ సభ్యులు మాట్లాడుతున్నారు. ప్రభుత్వానికి వేరే వుద్దేశం వుందని బలరామకృష్ణమూర్తి గారు అనుకుంటే ఆయన నియోజకవర్గంలో రు. 15 కోట్ల ప్రాజెక్టు ఎందుకు యిస్తాము? ఆయన నాకు పాత స్నేహితుడు. ఆ ప్రాంతంలో నీరు అవసరంచర్యలు తీసుకోవలసి వుంటే తీసుకుంటాము. ప్రభుత్వానికి వేరే వుద్దేశం లేదు.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి: అధ్యక్షా, డేట్ ఫిక్స్ చేయించండి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారితో కలిసి కన్వీనియెంట్ డేట్ మీరు ఫిక్సప్ చేసుకోండి.

## పాఠశాలలకు ఆట స్థలం

ప్రశ్న నెం . 18 (6995)

డా. యస్. శైలజానాథ్ (శింగనమల) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరాః

అ) కార్పొరేట్ విద్యా సంస్థలలోని విద్యార్థుల శరీరాలు, మనస్సులు పటిష్టపడడం కోసం ఒక మంచి ఆటస్థలం వుండాలన్న షరతు ఏదైనా వుందా?

ఆ) అనేక సంస్థలు సదరు షరతును అతిక్రమించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే అట్టి పాఠశాలలపై తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి యస్. రాజ్యలక్ష్మి ): అధ్యక్షా,**

అ) అవునండీ.

ఆ) లేదండీ. అయితే కొన్ని కేసులలో ప్రభుత్వం 1.1.1994 విద్యాశాఖ ఎం . ఎస్ . నం . 1 జీ.వో . లోని 21 వ నియమం క్రింద పేర్కొన్న నిబంధనల ప్రకారం కొన్ని పాఠశాలల విషయంలో 5 (7) వ నియమాన్ని సడలించింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ యస్. శైలజానాథ్: అధ్యక్షా, సంతోషం . పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు చక్కటి సమాధానం యిచ్చారు. అయితే కార్పొరేట్ హైస్కూల్స్ కావాలని మోసం చేస్తున్నాయని అనకుండా పాఠశాల విద్యాశాఖ 1994లో సడలింపు యిచ్చారు కాబట్టి యిదేమీ తప్పు కాదని మాట్లాడడం సబబు కాదు. పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు ఒక విషయం ఆలోచించాలి. ఒక సర్వే ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలలోని విద్యార్థులలో 30 శాతం మంది ఒబెసిటీ సమస్యను ఎదుర్కొంటున్నారని, ఈ ఒబెసిటీ సమస్య రాబోయే సంవత్సరాల్లో మేజర్ డిసీజ్‌గా మారబోతున్నదని పేర్కొనడం జరిగింది. ఐక్యరాజ్యసమితి కూడా యిదే విషయం చెప్పిందనేది మరొకమాటు గుర్తు చేసుకుందాము. ఒబెసిటీ వున్న ఈయొక్క 30 శాతం మంది విద్యార్థులు భవిష్యత్తులో దీర్ఘకాలిక రోగులుగా మారి ఈ సమాజానికి బరువుగా మారుతున్న విషయం పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు గుర్తుంచుకోవాలి. నేను కార్పొరేట్ విద్యా విధానం పట్ల వ్యతిరేకతతో మాట్లాడడం లేదు. వారి గొప్పదనం గురించి, పేపర్ లీకేజ్ గురించి మాట్లాడడం లేదు. నేను అడిగేది ఒకటే. పిల్లలకు మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం రెండూ కావాలంటే మంచి ఆటస్థలం, మంచి పిటి టీచర్, క్రమంతప్పని వ్యాయామం అవసరం . ఈ విషయం నేను అనేక మీటింగ్స్‌లో చెప్పాను. చిన్న సందు దొరికితే పూర్తిగా దూరిపోయే అలవాటు వున్న వ్యాపార విద్యాసంస్థలకు ఇటువంటి వెసులుబాటు కల్పించడం సమంజసం కాదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు ఆటస్థలం కావాలనే నిబంధన ఖచ్చితంగా అమలుచేయాలని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి యస్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, 01.01.1994 నాడు యిచ్చిన ప్రభుత్వ ఉత్తర్వు నం . 1 లోని నిబంధన ప్రకారం కొత్త పాఠశాలను ప్రారంభించాలంటే యాజమాన్యం గ్రామీణ ప్రాంతాలలో ఖచ్చితంగా ఆటస్థలం కలిగివుండవలసిన అవసరం వుంది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు, మునిసిపల్ ఏరియాలకు కొంత

వెసులుబాటు కలిగించడం జరిగింది. 21 వ నిబంధనను అనుసరించి ఈ షరతుకు కొంతమేరకు మినహాయింపు యిచ్చే అవకాశం వుంది. గౌరవసభ్యులు చెప్పిన విషయం పాఠశాల విద్యాశాఖ క్షుణంగా పరిశీలిస్తున్నది. పిల్లలకు ఆటస్థలం, టీచర్స్ ఏర్పాటు చేయాలనే దానిమీద చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అయితే పట్టణ ప్రాంతాలలో స్థలాభావం వల్ల ఆటస్థలం విషయంలో నిబంధనలను కొంత సడలించడానికి వీలుగా 20.12.1988 నాడు జీవో నం . 524 జారీ చేయడం జరిగింది. ఈ మేరకు అప్పటినుండి పట్టణ ప్రాంతాలలో పాఠశాలలను స్థాపించే వారికి ఆటస్థలం విషయంలో కొంతమేరకు మినహాయింపు యివ్వడం జరిగింది. ఇది గతం నుండి జరుగుతోంది. ఇటీవల రిట్ పిటిషన్ నం . 11747/ 2006 లో హైదరాబాదు నగరంలో స్థలాభావం వల్ల ఆటస్థలం విషయంలో మినహాయింపుపై గౌరవ హైకోర్టు కొంతమటుకు అనుమతించడం జరిగింది. పట్టణ ప్రాంతాలలో వుండే పాఠశాలలకు తగు ఆటస్థలం లేకపోతే యాజమాన్యానికి అందుబాటులో వున్న యిన్‌డోర్ స్టేడియంలు, మునిసిపల్ ప్లేగ్రౌండ్స్ వాడుకోవడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. వీలైనంతవరకు స్థలాలు ఎక్కడైనా వుంటే ఐడెంటిఫై చేసి తప్పకుండా ఆ నిబంధనను పాటించడానికి విద్యాశాఖ ప్రయత్నిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఉ.9.20**

**MR. SPEAKER : Question No.93(7295) has been postponed at the request of the Minister**

**(** At this juncture, TDP Members who posed the said question started pleading with the Chair to take up the same without any postponement.)

MR. SPEAKER : I can understand your request. I will post the question immediately. It was postponed due to Minister's request. I will post the question within the next two days.

## నిర్బంధ లోక్-అదాలత్ పద్ధతిని ప్రవేశ పెట్టుట

**ప్రశ్న నెం.41(7209)**

**SRI E. PRATHAP REDDY** (Atmakur) -Will the Hon'ble Minister for Commercial Taxes, Law and Courts be pleased to State:

a) Whether there are any proposals to introduce compulsory Lok-Adalat System to compromise and for early settlement of cases between litigants and
b) If so, the details thereof?

**MINISTER FOR COMMERCIAL TAXES (SRI KONATHALA RAMAKRISHNA)**

a) No Sir.
b) Does not arise.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు కోర్టుకు ఏదైనా లిటిగేషను కొరకు పోతే ఎప్పటి లోపల మనకు న్యాయం జరుగుతుంది? ఎప్పటి లోపున తీర్పు వస్తుంది? చాలా కేసులు మనం కింది లెవెల్లో కాంప్రమైజ్ చేసి, కంపల్సరీ లోక్ అదాలత్‌ల ద్వారా ఒక వారం రోజులలో పరిష్కారం చేయవచ్చు. ఈ రోజు ప్రజలలో అవేర్‌నెస్ పెరిగింది. ప్రతి ఒక్క చిన్న దానికి కోర్టుకు పోతున్నారు. కోర్టులలో లిటిగేషన్సు పెరిగిపోతున్నాయి. కోర్టులలో బాధితులకు త్వరగా న్యాయం జరగడం లేదు. మినిస్టరు గారిని అడిగేది, ఏదైనా ఒక లిటిగేషను పరిష్కారం కొరకు కోర్టుకు పోతే ఎన్ని రోజులు పడుతుంది? ఒక జీవిత

కాలం పడుతోంది. కంపల్సరీ లోక్ అదాలత్‌లను పెట్టడం వల్ల నష్టం ఏమిటి? ఇటీవల సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సబర్‌వాలా గారు చెప్పారు, లోక్ అదాలత్‌ల వల్ల లిటిగేషన్సు తక్కువ చేయగలుగుతామని. దానిని గురించి మీరేమైనా ఆలోచిస్తున్నారా? ముఖ్యమంత్రి గారు, లా మినిస్టరు గారు లిటిగేషన్సును తక్కువ చేయడానికి డిస్కస్ చేసి, జుడీషియరీ రిఫారమ్సును తీసుకురావలసిన అవసరం ఉంది. మేము ప్రాక్టీస్ చేసే రోజులలో కాజ్‌లిస్టులు రెండు, మూడు వచ్చేవి. ఇప్పుడు ఇంత లావు బుక్ వస్తోంది. ఈ రోజు కేసులు త్వరగా రీచ్ కావడం లేదు. పూర్వకాలంలో చెప్పినట్లు, 'జిస్‌కా హాత్ మే దండా .. ' అన్నట్లు ఎవరు స్టే తీసుకువచ్చినా దాని మీద ప్రొలాంగ్ అవుతూ పోతోంది.

1981లో ఆ రోజు ఉన్న లా మినిస్టర్ అయ్యపు రెడ్డి గారు లోక్ అదాలత్ పెట్టడం వంటి చర్యలు తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్ : అయ్యపు రెడ్డి గారు అని ఎందుకు? మా నాన్న గారు అని చెప్పడంలో తప్పేమీ లేదు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : ఈ రోజు వరకూ దాని మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు?

శ్రీ కొణతల రామకృష్ణ : గౌరవ సభ్యులు చెప్పిన దానికి ప్రభుత్వం సానుకూలంగా తీసుకుని స్పందిస్తూ, చాలా కాల ంగా పెండెన్సీ ఉన్న కేసుల పరిష్కారం చేయడానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది. పర్టిక్యులర్‌గా లోక్ అదాలత్ వచ్చేక సుమారు 1,74,000 కేసులు ఉంటే వాటిలో 77,744 కేసులు పరిష్కారం అయ్యాయి. బహుశా దేశంలోనే అత్యధిక కేసులు పరిష్కారం చేసిన 2వ లేక 3వ రాష్ట్రంగా మన రాష్ట్రం ఉంది. అంతే కాకుండా 6 పెరమనెంటు లోక్‌అదాలత్‌లను, 6 ప్రాంతాలలో మంజూరు చేయడం జరిగింది. వాటికి సంబంధించిన అన్ని చర్యలూ తీసుకోవడమే కాకుండా మరో 2 దశలలో అన్ని జిల్లాలలో పెరమనెంటు లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రభుత్వం వచ్చేక లిటిగేషన్సు మేనేజ్‌మెంటు విషయంలో పెండెన్సీ తగ్గించడానికి సత్వర న్యాయం పేద ప్రజలకు జరగాలనే ఆలోచనతో సుమారుగా 20-30 కోర్టులను అదనంగా ఈ 2 సంవత్సరాలలో మంజూరు చేయడం జరిగింది. మరొక 10 సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులను, 25 జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులను త్వరలోనే ప్రారంభించడానికి కావలసిన చర్యలను ముఖ్యమంత్రి గారి ఆమోదం తీసుకోవడం జరుగుతోంది. జాతీయ స్థాయిలో లా మినిస్టర్సు, లా సెక్రటరీస్ కాన్ఫరెన్సు జరిగింది. దానిలో ఈ లిటిగేషన్ మేనేజ్‌మెంట్ విషయంలో గ్రామ న్యాయాలయ వ్యవస్థను పెట్టి ఈ కేసుల సత్వర పరిష్కారం విషయంలో పేద ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం పూర్తిగా స్పందిస్తుంది.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) : స్పీకర్ సార్. సత్వరం కొన్ని కేసులు పరిష్కారం కావాలనే లోక్ అదాలత్‌లను ఏజెన్సీ హెడ్‌క్వార్టర్సులో పెట్టారు. కాని ఈ మధ్య కిందనున్న లాయర్లు ఈ కోర్టులను తీసివేయాలని, కిందికి మార్చాలని మినిస్టరు గారికి ఒక మెమోరాండం ఇచ్చినట్లు తెలిసింది. హైకోర్టుకు వచ్చి సమర్పించడం జరిగిందని తెలిసింది. ఏజెన్సీలలో కోర్టులను పెట్టడం వల్ల కేసులు సులభంగా, తక్షణమే పరిష్కారం చేసుకోగలుగుతున్నారు. దయచేసి నేను కోరేది, సుప్రీం కోర్టు ఏ ఉద్దేశ్యంతో ఈ కోర్టులను పెట్టిందో, అదే విధంగా యధాతధంగా గిరిజనుల సౌకర్యం కోసం అక్కడే వాటిని ఉండేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా ఈ రోజు కాంపెన్సేషన్ విషయంలో కేసులు సత్వర పరిష్కారం కాకపోవడం వల్ల ప్రభుత్వానికి, అటు బాధితునికి ఇద్దరకూ అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వానికి అనవసరంగా వడ్డీ పే చేస్తున్నాము. బాధితునికి సరైన సమయంలో అమౌంటు రావడం లేదు. వీటి గురించి ఆలోచన ఏమైనా ఉందా? ఆల్ ఇండియా చీఫ్ జస్టిస్‌ల కాన్ఫరెన్సులో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రతి 500 కేసులకు ఒక కోర్టును తీసుకోవాలని పెట్టారు. దాని మీద ఆలోచిస్తున్నారా? న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉంటే డెవలప్‌మెంటు బాగుంటుంది. దీని మీద ఏమి ఆలోచిస్తున్నారు?

శ్రీ కొణతాల రామకృష్ణ : గౌరవ సభ్యులు దేముడు గారు లేవనెత్తిన సమస్య, ఏజెన్సీ విషయంలో గిరిజనులకు సత్వర న్యాయం జరగాలనే ఆలోచనతో గతంలో మూసి వేసిన 9 ఏజెన్సీ కోర్టులను మళ్లీ మంజూరు చేయడం జరిగింది. అవి ఫంక్షన్ చేస్తున్నాయి. వాటి ద్వారా గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ లోక్ అదాలత్ లను నిర్వహించి, కేసులు త్వరగా పరిష్కరించడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరిగింది. దీనితో బాటు ప్రతాపరెడ్డి గారు సూచించిన మేరకు ప్రతి జిల్లాలో కూడా ఫుల్ టైము లా సెక్రటరీస్‌ను ఏర్పాటు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు 108 మన స్టేట్‌లో ఉంటే, వాటి టైము వాస్తవానికి జులై 15, 2005 నాటితో అయిపోయింది. వాటిని మరో 5 సంవత్సరాలు, అంటే, 2010 వరకూ పొడిగించడం జరిగింది. వాటి ద్వారా న్యాయం జరగడానికి గ్రామ న్యాయాలయ వ్యవస్థను పునరుద్ధరించి, వాటి ద్వారా గ్రాస్‌రూట్‌లో సామాన్య ప్రజలు గ్రామ స్థాయిలో కోర్టులకు పోకుండా వారి వద్దనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోడానికి కేంద్ర ప్రభుత్వం కూడా తీవ్రంగా ఆలోచించి, రాష్ట్ర ప్రభుత్వాలను సూచనలు కోరింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, వాటి నిర్వహణకు పూర్తిగా సహకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలియజేసింది.

## డి.టి.డబ్ల్యు.వో. పదవుల స్థాయిని

ప్రశ్న నెం. 77 (7515)

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్): గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. రాష్ట్రంలో ఐటిడిఎలు లేని జిల్లాలలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారులుగా పని చేస్తున్న వారి హోదాను పెంచే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఆ. లేనట్లయితే, వారి హోదాను ఆర్.డి.ఓ. హోదాకు పెంచేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలను చేపడుతుందా?

**సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. గోవిందనాయక్ : ఆనరబుల్ స్పీకర్ సర్. మీరు న్యాయం చేయిస్తానని అంటేనే నేను అడుగుతాను. నోరు లేని గిరిజనులకు న్యాయం చేయాలని అడుగుతున్నాను. నేను డిటిడబ్ల్యుఓలను ఐటిడిఏలు లేని జిల్లాలలో వారి హోదాను పెంచే ప్రతిపాదనలు ఉన్నాయా అంటే, లేవన్నారు. వారికి, ప్రభుత్వానికి ఇంత వ్యత్యాసం ఎందుకు అధ్యక్షా? మీరు చెప్పండి. న్యాయం చేస్తారా? నోరు లేని గిరిజనులు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : ఆల్టర్నేట్‌గా ఏమైనా ఉన్నాయేమో అడగండి.
ఉ. 9 . 30

శ్రీ ఎ . గోవిందనాయక్ : అధ్యక్షా, 21 జిల్లాల్లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 23 డిడివోలు అన్ని జిల్లాలకు ఒకే రాంకులో వున్నారు . ట్రైబల్ వెల్ఫేర్ 9 జిల్లాలకు మాత్రమే ఐటిడిఏ లలో ఐఏఎస్ ఆఫీసర్స్ , పివో లేనిచోట డిటిడబ్ల్యువో ర్యాంకు చాలా చిన్నది, దానిని పెంచే ప్రతిపాదన ఉన్నదా అంటే లేదని అంటున్నారు . సోషల్ వెల్ఫేర్‌కు 23 జిల్లాల్లో డెప్యూటీ డైరెక్టర్ ర్యాంకు వారిని తీసుకున్నారు . ట్రైబల్ వెల్ఫేర్‌కు 9 జిల్లాల్లో మాత్రమే ఐఏఎస్ అధికారులు వున్నారు . వేరే జిల్లాలో ఐటిడిఏ లేనిచోట డిటిడబ్ల్యువో వుంటారు వారికి గిరిజనులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు చేసే స్థోమత లేదు కాబట్టి పెంచాలని అడుగుతున్నాము . తప్పేముంది ? ఇది కాకుండా రాయలసీమ మొత్తం జిల్లాల్లో రాయలసీమ రీజియన్‌లో ఎంఎల్ఏ, ఎంపిలలో ట్రైబల్స్ లేరు . ముఖ్యమంత్రిగారిని అడిగాము . రాయలసీమ జిల్లాల్లోని మంత్రులను, ఎంఎల్ఏలను , ఆ ప్రాంతం నుండి ఎంఎల్‌సిని నామినేట్ చేయాలని అడిగాము . ఇక్కడ అన్యాయం జరుగుతున్నది . న్యాయం చేయాలంటే కనీసం డిడి, సోషల్ వెల్ఫేర్ , ఆర్‌డివో అయినా డిడి, ట్రైబల్ వెల్ఫేర్‌ను పెడితే తప్ప న్యాయం చేయలేము .

శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవసభ్యులు గోవిందనాయక్‌గారు ఐటిడిఏ లేనిచోట డిటిడబ్ల్యువో , డెప్యూటీ డైరెక్టర్‌ను అప్‌గ్రేడ్ చేసే ఆలోచన ఉందా అని అడిగారు . లేదని ముందే చెప్పాను . ఈ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలంటే తగినంత పనిభారం ఉండాలి . తగినంత జనాభా ఉండాలి . ఆర్థికంగా కూడా వెసులుబాటు ఉండాలి . ఆర్థిక శాఖ మీద పనిభారం పడవద్దు . ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని చెబుతారు . సోషల్ వెల్ఫేర్ శాఖలో ప్రతి జిల్లాకు డెప్యూటీ డైరెక్టర్స్ ఉన్నారు . ఆ విధంగా ఇక్కడ లేరు అని అంటున్నారు . ఎస్‌సి జనాభా ప్రతి జిల్లాకు దాదాపు 2, 3 శాతం తేడాతో ప్రతి జిల్లాలో జనాభా ఎక్కువగా ఉంది . ట్రైబల్స్ ఆ విధంగా లేరు . కొన్ని జిల్లాల్లో చాలా ఎక్కువగా ఉన్నారు . కొన్ని జిల్లాల్లో చాలా తక్కువగా ఉన్నారు . గిరిజనులు ఎక్కువగా ఉన్నచోట ఏజెన్సీ ప్రాంతాలలో ఐటిడిఏలు ఏర్పాటుచేశారు . పనిభారం ఎక్కువ ఉంది, నిధులు కూడా ఎక్కువగా ఇవ్వాల్సి ఉంది కాబట్టి ఐటిడిఏలు ఏర్పాటుచేశారు . డిటిడబ్ల్యువో పోస్టు డిడి స్థాయికి పెంచాలనే ఆలోచన ఉంది . గౌరవ ముఖ్యమంత్రిగారు దీనికి సూత్రప్రాయంగా ఆ విధంగా చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు . డిటిడబ్ల్యువో పోస్టుకు, ఆర్‌డివో, డెప్యూటీ డైరెక్టర్ స్థాయి లేదు . గౌరవసభ్యులకు తెలియంది కాదని తెలియజేస్తున్నాను .

# జైళ్లలో సంస్కరణలు

ప్రశ్న నెం . 49(6924)

శ్రీ ఆర్ . సూర్యప్రకాశ రావు (రాజమండ్రి) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ కొన్ని కేటగరీలలోని ఖైదీలకు సామాజిక సేవా పనులలో ప్రమేయం కల్పించడానికి వేలుగా, జైళ్లలో సంస్కరణలను తీసుకుని వచ్చేందుకు ఏదేని ప్రతిపాదన వుందా ?

ఆ అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

ఇ ఈ విషయంలో తుదినిర్ణయావన్ని ఎప్పటిలోగా తీసుకోవడమవుతుంది ?

హోంశాఖ మంత్రి (శ్రీ కె . జానారెడ్డి)

అ అవునండీ . ఒక సంవత్సరం మించి జైలు శిక్ష పడని, కొన్ని తీవ్రత కాని ఇతర నేరాలలో దోషులుగా పరిగణించబడిన కొన్ని కేటగరీలలోని నేరస్థులకు సామాజిక సేవలో ప్రమేయం కల్పించేందుకు ఒక ప్రతిపాదన ఉంది . ఇది క్రిమినల్ న్యాయవ్యవస్థకు సంబంధించిన సంస్కరణ . జైళ్లకు సంబంధించింది కాదు .

ఆ ఆంధ్రప్రదేశ్ నేరస్థుల సామాజిక సేవ అనే పేరిట ఒక కొత్త బిల్లు ప్రభుత్వ పరిశీలనలో వుంది . చిన్నతరహా నేరాలలో దోషులైన కొన్ని కేటగరీలలోని నేరస్థులకు జైలుశిక్షకు బదులుగా నేరస్థుని సామాజిక సేవకు వినియోగించడం ఒక ప్రత్యామ్నాయంగా ఉంటుంది . తీవ్రత కాని ఇతర నేరాలలో దోషులయిన తరువాత నేరస్థునికి జైలులో శిక్షను అనుభవించడానికి బదులుగా సమాజంలో సేవచేసే అవకాశాన్ని కల్పించడమవుతుంది . ఈ పథకం అభివృద్ధి చెందిన అన్నిదేశాలలోను అమలులో ఉంది . అంతేకాకుండా, జింబాబ్వే, ఉగాండా, కెన్యా, శ్రీలంక దేశాలలో కూడా అమలులో వుంది . దోషనిర్ధారణ అయిన తరువాత నేరస్థుడు జైలులో శిక్షను అనుభవించవలసిన అవసరం లేదు . అయితే, సమాజంలో కొన్ని గంటలు పనిచేయడం ద్వారా శిక్షను అనుభవించే అవకాశాన్ని కల్పించడమవుతుంది . ఆయనకు ఎటువంటి ప్రతిఫలాన్ని చెల్లించడం జరగదు . ఆయన కొన్ని షరతులకు కట్టుబడాల్సి ఉంటుంది . షరతులకు కట్టుబడి ఉండడంలో వైఫల్యం అయిన సందర్భంలో జైలులో నిర్బంధించడానికి దారితీస్తుంది . సేవచేయడానికి నేరస్థుడిని ప్రభుత్వసంస్థలు, అనాథ శరణాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, తదితర సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు మున్నగువాటిలో ఉంచడమవుతుంది . ఈ పథకం అమలుచేయడంలో ప్రయోజనాలు ఉండాయి . అవి ఏమనగా, నేరస్థుడు అతని ఉపాధిని కోల్పోవడం జరగదు . క్రిమినలుగా ముద్రపడడం గానీ లేదా ఒకవేళ ఆయనను జైలుకు పంపినట్లయితే ఇతర నేరగాళ్లతో కలిసివుండడం వల్ల వారి నేర లక్షణాలు అబ్బడం జరుగదు . జైలులో వున్నపుడుకంటే మరింత పటిష్టవంతంగా తనంతతానుగా సంస్కరించబడతాడని నమ్ముతున్నాము . ఈ బిల్లును

ఆమోదించిన తరువాత, ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలుచేయాలని ప్రతిపాదించడమయింది .

శ్రీ ఆర్ . సూర్యప్రకాశ రావు : అధ్యక్షా, అధ్యక్షా, సమాజాన్ని ప్రభావం చేసే ముఖ్యమైన ఇస్యూ ఇది . ఒకసారి నేరంచేసి శిక్ష అనుభవించినవాడు జీవితకాలంలో నేరస్థులుగా ఉంటే అది సమాజంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది . తెలిసి, తెలియక నేరం చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో ముఖ్యంగా చిల్లరనేరాలు, చిన్న చిన్న నేరం చేసినవారిని సమాజంలో మంచి ప్రవర్తన కలవారిగా దృష్టి మరల్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది . చిల్లర నేరాలలో పట్టుబడితే, జైలుకు వెళ్లడం, అలాగే నేరస్థులలో పరివర్తన కలిగేవిధంగా కొన్నిచర్యలు తీసుకోవడం ద్వారా సమాజంలో కొన్ని దుష్పరిణామాలు తొలగించడానికి ఆస్కారం ఉంది . ఆ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వంవారు జీవితశిక్ష పడిన వారిచేత రోడ్లు, భవనాలు తదితర, పార్క్ మెయిన్‌టెనెన్స్, మొక్కలు నాటించడం వంటి పనులు చేయించి, చదువుకున్న ఇంజనీర్లు, డాక్టర్లు ఉంటే వారిచేతి చేతివృత్తులు చేయించడం వలన శిక్షాకాలం పూర్తయిన తరువాత సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని తమరిద్వారా గౌరవమంత్రిగారికి తెలియజేస్తున్నాను . అలాగే ప్రస్తుతం ఎంతమంది ఖైదీలు జైలులో వున్నారు ? అందులో చిన్న చిన్న నేరాలకు పాల్పడుతూ రెండు సంవత్సరాల లోపల శిక్షను అనుభవిస్తున్న ఖైదీలు ఎంత మంది వున్నారు ? జైలులో ఖైదీలలో పరివర్తన తేవడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలి . ప్రస్తుతం ఖైదీల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని , కొత్తగా జైళ్లు నిర్మించే ప్రతిపాదన ఉందా ? చిన్ననేరాలకు పాల్పడుతూ, శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు, సమాజిక సేవచేయడాని, వారితో ఎటువంటి పనులు చేయించాలనే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉంది ? జైళ్ల ఆధునికీకరణలో భాగంగా కోర్టులో హాజరు పరచాల్సిన రిమాండ్ ఖైదీలను న్యాయమూర్తులు విచారణచేసిన వీడియో లింకేజ్ ఎటువంటి ఫలితాలను ఇస్తుందో తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ కె . జానారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు వేసిన ప్రశ్నలలోనే ఆ భాగాలన్నీ వున్నాయి . ఏ విధంగా ఖైదీలు ఒక సంవత్సరం లోపు శిక్షపడితే వారిని మూడు నెలలు, రెండు నెలలు ఎమోషన్‌తో ఉన్నవారిని సంస్కరించడానికి వీలుగా వేరే పద్ధతిలో సామాజిక శిక్ష అనుభవించితే బాగుంటుందనేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది . ఆ విషయమై సభ్యుల అభిప్రాయాల మేరకు ప్రభుత్వ పరిశీలిస్తుంది . తగిన సమయంలో బిల్ రూపంలో వస్తాము . మిగతా విషయాలు సంవత్సరం లోపల శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ఎంతమంది ఉన్నారు ? జైళ్ల యొక్క సౌకర్యాలు ఏ విధంగా పెంచాలనే విధంగా ప్రశ్న రూపంలో వస్తే సమాచారం అంతా వస్తుంది . దీనికి సంబంధించి సుమారు సంవత్సరం లోపల శిక్ష అనుభవిస్తున్న వారు 600 మంది ఉండవచ్చని అంచనా .

ఉ.9.40

## రాష్ట్రంలో ప్రాంతాల వారిగా ఆదాయ, వ్యయ వివరాలు

ప్రశ్న నెం.15(7406)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, జి.దేముడు, పి.వెంకట రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలీ (విజయవాడ-పశ్చిమ), ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ), పాయం వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) - గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) గత మూడు సంవత్సరాలలో వివిధ ఖాతా పద్దుల క్రింద ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల వారీగా వసూలైన రెవిన్యూ ఎంత ?

(ఆ) వివిధ ఖాతా పద్దుల క్రింద ప్రాంతం వారీగా ఖర్చు చేసిన మొత్తం ఎంత ?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీల శాఖామాత్యులు ( శ్రీ కె.రోశయ్య ):**

(అ) గత మూడు సంవత్సరాలకు, ప్రస్తుత సంవత్సరానికి వివిధ వనరుల నుండి రాష్ట్రం యొక్క స్వంత పన్ను రాబడులు/పన్నేతర రాబడి నుండి అందిన మొత్తం రాబడి వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

(ఆ) గత మూడు సంవత్సరాలకు, ప్రస్తుత సంవత్సరానికి వివిధ పద్దుల క్రింద ప్రాంతం వారీగా మొత్తం ప్రణాళికా వ్యయం వివరాలను సభాసమక్షంలో వుంచడమైంది.

నెం.7406 శాసన సభ ప్రశ్నకు సమాధానం ( అనుబంధం )

(అ) రెవిన్యూ

| వరుస సంఖ్య | ప్రాంతం | సంవత్సర వారీ రెవిన్యూ ( రు. కోట్లలో ) | | | |
|---|---|---|---|---|---|
| | | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 ( జనవరి 07) |
| 1. | ఆంధ్రా | 2786 | 3494 | 3702 | 3690 |
| 2. | రాయలసీమ | 730 | 867 | 1004 | 987 |
| 3. | తెలంగాణ | 5565 | 4725 | 5935 | 6093 |
| 4. | ప్రధాన కార్యస్థానాలు | 5095 | 8311 | 9708 | 9319 |
| | మొత్తం | 14186 | 17397 | 20349 | 20089 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5. | ఇతర ప్రాంతాలు | 3220 | 3283 | 4055 | 4980 |
| 6. | వెరశి మొత్తం | 17406 | 20680 | 24404 | 25069 |

ఈ మొత్తం రాబడికి గాను, ప్రాంతం వారీగా తెలియజేసిన రాబడిలో దాదాపు 80 శాతం రాబడి, అమ్మకపు పన్ను, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్టు, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, గనులు, ఖనిజాలు, అడవులు మున్నగు వంటి ప్రధాన పద్దుల నుండి వచ్చింది. ఇతర ప్రాంతాల క్రింద చూపిన రాబడిలో మిగిలిన 20 శాతం రాబడి డ్యూటీలు, ఇతర పన్నులు వడ్డీ రాబడులు, డివిడెండ్లు, వృత్తి పన్నుతో సహా ఇతర పన్నుల ద్వారా వసూలు చేయడమైంది.

ప్రధాన కార్యస్థానాల క్యాటగిరీలో క్రింద చూపిన రాబడిలో పెట్రో ఉత్పత్తులు, లిక్కరు, పిఎస్‌యుల, (టిడిఎస్‌తో సహా ) ద్వారా సింగిల్ పాయింట్ నుండి అందిన రాబడులు, బొగ్గు, ఇతర సెస్సు మొన్నగు వాటి నుండి అందిన రాబడులు చేరి వున్నాయి.

(ఆ) వ్యయం

| వరుస సంఖ్య | ప్రాంతం | సంవత్సరం వారీగా అయిన వ్యయం ( రు. కోట్లలో ) | | | |
|---|---|---|---|---|---|
| | | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 ( జనవరి 07) |
| 1. | ఆంధ్రా | 3848 | 3799 | 4532 | 3499 |
| 2. | రాయలసీమ | 2150 | 2411 | 2684 | 2881 |
| 3. | తెలంగాణ | 5158 | 5546 | 4111 | 5987 |
| 4. | ప్రధాన కార్యస్థానాలు | 706 | 893 | 976 | 682 |
| 5. | మొత్తం | 11862 | 12649 | 15303 | 13039 |

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి మంత్రిగారు సమాధానమిస్తూ మొత్తం వివిధ ఖాతా పద్దుల క్రింద ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో, ప్రాంతాల వారీగా వసూలైన రెవిన్యూ వివరాలను ఇచ్చారు. అయితే వారిచ్చిన సమాచారం పూర్తిగా లేదు, అసంపూర్తిగా వుంది. సమాచారం ఇచ్చిన తీరు కూడా చాలా బాధాకరంగా వుంది. హైదరాబాదు 6వ జోన్ అని చాలా క్లియర్‌గా గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టులో పొందుపరచబడి వుంది. ఆ మేరకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో కూడా వుంది. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా, ప్రధాన కార్యస్థానాలు అని 4 అంశాలుగా సమాధానంలో పేర్కొన్నారు. 2003-04 నుంచి 2006-07 జనవరి వరకూ ఏ విధంగా రెవిన్యూ వచ్చిందనే వివరాలను వారు ఇక్కడ ఇచ్చారు. ఇక్కడ మొట్టమొదట మంత్రి గారు తీర్చాల్సిన సందేహం హైదరాబాదు 6వ జోన్ క్రిందకు వస్తుందా లేదా అనేది.

తరువాత, ఈ సంవత్సరం ఆదాయం చూస్తే, తెలంగాణా, హైదరాబాదు కలిపి రు.15,412 కోట్ల ఆదాయం రాగా, మిగతా ప్రాంతాల నుంచి రు.4,677 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే, ఇక్కడ నుంచి 3/4వ వంతు ఆదాయం మన రాష్ట్రానికి సమకూరుతోంది. ఖర్చు చూసినట్లయితే ఇక్కడ మనకు కనబడుతున్నది కేవలం రు.6669 కోట్లు మాత్రమే. అంటే ఈ ప్రాంతంలో సగం కంటే తక్కువ ఖర్చు పెడుతున్నామనే విషయం అర్థమవుతోంది. ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత ప్రాజక్టులను కడుతున్నారు కాబట్టి ఈ మాత్రమైనా ఖర్చు కనపడుతోంది.

వాస్తవంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో వెనుకబడ్డ ప్రాంతాల వారి సమగ్రాభివృద్ధికి ప్రణాళికా రూపకల్పన చేస్తామని చెప్పారు. మరి ఆ రూపకల్పన ఏదీ ? విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి, వెనుకబడ్డ ప్రాంతాలకు రాయితీ ఇచ్చే అవకాశం వుందా అని అడుగుతున్నాను. మన ప్రక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్రలలో ర్యాంకింగ్ విధానం అమలు చేస్తున్నారు. మన దగ్గర కూడా ఈ విధంగా ర్యాంకింగ్ విధానాన్ని అమలు చేయడానికి ప్లాన్ చేస్తారా ? ఎక్కువ ఆదాయం వచ్చే తెలంగాణాకు ర్యాంకింగ్ ఇచ్చి ఆ క్రమంలో నిధులను ఖర్చు చేస్తారా అని అడుగుతున్నాను.

అట్లాగే బొగ్గు, ఇతర సెస్సు అన్నీ ప్రధాన కార్య స్థానాల నుండి చూపించారు. వాస్తవంగా బొగ్గు మొత్తం తెలంగాణా ప్రాంతం నుంచి లభిస్తుంది కాబట్టి ఆదాయం కూడా అక్కడ నుంచి వచ్చే ఆదాయమే. ఈ లెక్కలు చూపెడుతున్న తీరు కూడా సరియైన పద్ధతిలో లేదు. ఈ విషయం మీద సమగ్రమైన పద్ధతులలో చర్చ జరగవలసిన అవసరం వుందని అభిప్రాయపడుతున్నాను. బొగ్గు మీద కాని, ఇతర సెస్సులు కాని, ఏ ప్రాంతం నుంచి ఎంతెంత మొత్తాలలో కలెక్ట్ చేస్తున్నారో చెప్పాల్సిన అవసరం వుంది.

తక్కువ ఆదాయం వున్న రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలకు ఎక్కువ ఖర్చు పెడుతున్నారు అందువల్ల దానికి కూడా ర్యాంకింగ్‌ను అమలు చేసే విధంగా ఒక విధానాన్ని రూపకల్పన చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేసినపుడు మాత్రమే ప్రాంతాల మధ్య సమన్వయం కుదురుతుంది. ఈ సంవత్సరానికైన వ్యయం చూస్తే, ఆంధ్ర ప్రాంతంలో 3,489 కోట్లు, రాయలసీమ ప్రాంతంలో రు.2881 కోట్లు, తెలంగాణా ప్రాంతంలో రు.5,987 కోట్లు, ప్రధాన కార్య స్థానాలలో రు.682 కోట్లు ఖర్చు చేసారని చెప్పారు. మరి ఏ పద్దుల క్రింద ఖర్చు పెట్టారు, ఏ డిపార్టుమెంట్ల ద్వారా ఎంతెంత ఖర్చు పెట్టారో మంత్రి గారు జవాబు చెప్పాలని కోరుతున్నాను. ఇది ఈ రాష్ట్రంలో బాగా రగులుతున్న సమస్య. తెలంగాణా ప్రాంతానికి ఆదాయం ఎక్కువగా వున్నప్పటికీ కూడా ఖర్చు పెట్టకుండా, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ప్రభుత్వం ఖర్చు చేయాల్సిన స్థాయిలో ఖర్చు చేయడం లేదు కాబట్టి మంత్రి గారు ఈ విషయం పైన సరియైన జవాబు చెప్పాలని తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను సాధ్యమైనంత వరకూ వివరణాత్మకమైన జవాబు చెప్పే ప్రయత్నం చేసాను. హెడ్‌క్వార్టర్స్‌కు సంబంధించినంత వరకూ, అది కేవలం హెడ్ క్వార్టర్స్ నుంచి మాత్రమే ఆదాయం కాదు. వారు బొగ్గు ఇక్కడ వుందని అన్నారు. అది బొగ్గు నుంచి వచ్చే ఆదాయం కాదు. బొగ్గు మీద వుండే సెస్. బొగ్గును వాడుకున్న ప్రాంతాలు, అంటే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల వారూ అందులో వున్నారు. వారి నుంచి వసూలైన సెస్‌ను తీసుకున్నాము. ఉదాహరణకు పెట్రో కెమికల్ ప్రాడక్ట్స్ వున్నాయి, అవన్నీ రాష్ట్రంలో ఎక్కడ

కన్‌జూమ్ అయినప్పటికీ వాటికి టోటల్‌గా జరిగిన టాక్సెస్ పేమెంట్ హైదరాబాదులో జరుగుతుంది. ఉదాహరణకు లిక్కర్ వుంది. దానికి సంబంధించి బ్రివరేజెస్ కార్పొరేషన్ వుంది. ఆ కార్పొరేషన్ అమ్మే అమ్మకాలకు సంబంధించి వారికి ఎక్కడ నుంచి ఎంత ఆదాయం వచ్చినా, హెడ్‌క్వార్టర్స్ క్రింద వచ్చినట్లుగా చూపిస్తారు.

పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ అన్నీ కూడా, వారి ఆదాయం ఇక్కడే వచ్చినట్లుగా చూపిస్తారు. టిడిఎస్ క్రింద వచ్చేది ఇక్కడే వచ్చినట్లుగా చూపిస్తారు. కోల్ మీద వచ్చేది కూడా ఇక్కడే చూపిస్తారు. ఉదాహరణకు నాగార్జున ఫెర్టిలైజర్స్ వుంది, వారి రిజిస్టర్డ్ ఆఫీసు ఇక్కడ వుంటే, ఫ్యాక్టరీ కాకినాడలో వుంది. వారి రిజిస్టర్డ్ ఆఫీసు ఎక్కడ వుందో, అక్కడ టాక్సెస్ పే చేసినట్లుగా చూపిస్తారు. రాయలసీమ పేపర్ మిల్ వుంది. వారు కట్టవలసిన పన్ను హెడ్‌క్వార్టర్స్‌లో కట్టినట్లుగా చూపిస్తారు.

అందువల్ల హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చే ఆదాయం ఒక్క ప్రాంతం నుంచి వచ్చినట్లుగా నిర్ధారించడానికి వీలు లేదు. అది సప్లయ్ చేసే ఉత్పత్తులు ఎక్కడ, ఎంత ఖర్చయింది, దాని మీద వచ్చేది ఎంత అనేది తేల్చేది కూడా కాదు. నేను లాస్ట్ టైమ్ కూడా చెప్పాను. ఈ ఆన్సర్ ఇవ్వడమే చాలా సంక్లిష్టమైనది. వీలైనంతవరకూ మీకు సమగ్రమైన సమాచారం ఇవ్వాలని చెబుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో 2003-04 సంవత్సరంలో రు.5,565 కోట్లు ఆదాయం వచ్చింది, ఖర్చు 5158 అయింది. 2004-05లో ఆదాయం 4725 కోట్లు కాగా, ఖర్చు రు.5546 కోట్లు అయింది. 2005-06లో ఆదాయం రు.5935 కోట్లు వుండగా, ఖర్చు రు.7111 కోట్లు అయింది. 2006-07లో జనవరి వరకూ, అసలు మేజర్ ఎక్స్‌పెండిచర్ ఫిబ్రవరి, మార్చి నెలల్లో వస్తుందనుకోండి, 6093 కోట్ల ఆదాయం వుంటే, ఖర్చు చూసుకుంటే, రు.5987 కోట్లు అయింది. కొద్దిగా తక్కువ వున్నప్పటికీ ఫిబ్రవరి, మార్చి నెలల్లో వుండే ఎక్స్‌పెండిచర్ కూడా కలుస్తుంది. రాయలసీమ ప్రాంతంలో కొంత వెనుకబడిన ప్రాంతాలు వున్నాయనే అభిప్రాయం కూడా వుంది. ఇప్పుడే కాదు, మొట్టమొదటి నుంచీ కూడా వారి దగ్గర అభివృద్ధి లేదు కాబట్టి ఆదాయం కూడా తక్కువ వస్తుంది.

అభివృద్ధి చెందని ప్రాంతాలలో మనం ఎక్కువ ఖర్చు పెట్టి, వాటిని అభివృద్ధి చేస్తే, భవిష్యత్తులో అక్కడ నుంచి కూడా మనకు ఆదాయాలు రావడానికి వీలుంటుంది. అందుచేత ఆదాయాలను కాని, వ్యయాలను కాని జాగ్రత్తగా చూచి, ఏ ప్రాంతానికీ అన్యాయం జరగకుండా, అన్ని ప్రాంతాలకూ న్యాయం జరగాలి, ఆ న్యాయం చేయడంలో కూడా బాక్‌వర్డ్‌నెస్‌ను ప్రధానాంశంగా తీసుకోవాలనే మాటను వెంకట రెడ్డిగారు చెప్పారు. అందరి మాటా కూడా అదే, మేము చేస్తున్నది కూడా ఆ రకంగానేనని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సర్, మంత్రిగారు సమాచారం పూర్తిగా ఇవ్వలేదని చెప్పలేదు, నామమాత్రంగా మాత్రమే ఇచ్చారని నేను చెప్పాను, మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. కొన్ని డిపార్ట్‌మెంట్ల నుంచి సమాచారం వచ్చింది. ఇంకా అసలు ఆదాయం ఎన్నెన్ని డిపార్ట్‌మెంట్ల నుంచి రావాలి ?

ఉ.9.50

శ్రీ కె. రోశయ్య: ఒక్క నిమిషం వెంకటరెడ్డిగారూ, సమాచారం సక్రమంగా లేదనేది ఉన్న అంకెల్లో తప్పు ఉందని కాదు. ఉదాహరణకి పెట్రోలియం రాయలసీమలో ఎంత కంస్యూమ్ అయింది, దాని మీద ఎంత వస్తుంది? ఆంధ్ర ప్రాంతంలో ఎంత ఖర్చు అయ్యింది, పెట్రోలియం, పెట్రోలియంప్రొడక్ట్స్ మీద వచ్చిన

ఆదాయంతప్ప అది తప్పుఅనీ, పొరపాటుఅనీ, మిస్‌లీడింగ్‌అని లేదు. పర్‌ఫెక్ట్ ఫిగర్స్, దాని రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఇక్కడ ఉంది. కాబట్టి ఇక్కడే పే చేస్తున్నారనే మాట చెబుతున్నాను.

( అంతరాయం )

ప్రభుత్వంలో ఎవరున్నా నర్సింహారెడ్డిగారు మంత్రిగారు ఉన్న రోజుల్లో కూడా అధికారులు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకొని చెప్పడం జరిగింది.

శ్రీ చాడా వెంకటరెడ్డిః మంత్రిగారు సమాధానంలో మళ్లీ చెప్పారు. ప్రతీ హెడ్‌క్వార్టర్ హైదరాబాద్‌లో ఉంది కాబట్టి మేము దీని అకౌంట్‌లోనే తీసుకుంటాము. ప్రధాన కార్యాలయం ఇక్కడ ఉంది కాబట్టి దాని అకౌంట్ తీసుకుంటామన్నారు. మేము దానిని తిరస్కరిస్తున్నాము, వ్యతిరేకిస్తున్నాము. బొగ్గు, ఖనిజాలు కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో ఉన్నాయి. దీనికి సంబంధించి అది తెలంగాణా అకౌంట్‌కి రావాలి. పెట్రోలియం, ఇతర ఖర్చులకు సంబంధించి, దాని టాక్స్‌లు ఎక్కడ వస్తాయో ఆ అకౌంట్‌కి రావాలి. దాని పూర్తి సమాచారం రావలసిన అవసరం ఉంది. బొగ్గుకి సంబంధించి ఎంతుందో, ఆ పద్దు క్రింద ఇన్‌కమ్ స్పెసిఫిక్‌గా రావాలి. సెస్ ద్వారా ఎంత వస్తుంది? ఎక్సైజ్‌కి సంబంధించి చూస్తే, ప్యాడీ ద్వారా తెలంగాణా ప్రాంతాలకి సంబంధించి సమాచారం రావలసి ఉంది. ఇతర ప్రాంతాలు లేవు. మంత్రిగారు జవాబులో నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. స్పీకర్‌గా తమరే న్యాయం చేయాలి. మీరు అయిందని అంటున్నారు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అయిందని చెప్పలేదు. ప్రశ్నలు అడగండి, మంత్రిగారు చెబుతారు. ఈ ప్రశ్న చాలా బ్రాడ్‌బేస్డ్‌గా ఉంది. దీని మీద వివరంగా మీరు చర్చించడానికి స్కోప్స్ ఉన్నాయని మార్గాలు చూపించానుతప్ప సబ్ హెడ్స్ కోల్ మీద, పెట్రోలియం మీద , హెడ్ ఆఫీస్‌లో రిజిస్టరయి, ఏ ప్రాంతంలో ఎంత ఖర్చు అయిందనే మొదలైన వివరాలు అడుగుతున్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డిః ఎక్సైజ్‌కి సంబంధించి ఈ ప్రాంతాలవారీగా ఏ డిపార్ట్‌మెంట్ క్రింద ఎంత ఎక్సైజ్ అయింది, ఇన్‌కమ్ ఏ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంత వచ్చింది చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిన ప్రశ్న ఉద్దేశ్యం మంత్రిగారికి అర్థమయింది, వారు చెబుతారు.

శ్రీ కె. రోశయ్యః అసలు వారిప్రశ్నకి సమాధానం చదివి వినిపిస్తాను. వారిని ఈ ప్రశ్న అడగండనే నైతిక హక్కు లేదు కాబట్టి అడగలేదు, లేకుంటే స్నేహితులుగా వారిని పిలిచి అడుగుదామని అనుకున్నాను. ఈ ప్రశ్నలకు క్వాలిటీ ఉంటే జవాబు కూడా క్వాలిటీ ఉంటుంది. The question is like this: (a) the Andhra, Telangana and Rayalaseema area-wise revenue derived under different Heads of Accounts during the last three years; వారు మూడు ఏరియాస్ అడిగితే, నేను నాలుగు ఏరియాస్ గురించి చెప్తాను. The area-wise expenditure incurred under different Heads of Accounts thereof? దేని క్రింద ఎంత ఖర్చు అయింది, ఇంకా ఫర్‌దర్ సమాచారం కావాలంటే దాచిపెట్టవలసిన అవసరం లేదు. వేరే ప్రశ్న వేయమనండి. పెట్రోలియంకానీ, బొగ్గుకానీ తీసుకుంటే, రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కన్జ్యూమ్ చేసింది, ఎంత సెస్ వచ్చింది, అంటే ఇక్కడ హెడ్ క్వార్టర్స్ అకౌంట్‌లో తేల్చిన లెక్క కాదు. జిల్లాల నుండి

రావాలి. దానికి సమయం ఎక్కువ పడుతుంది. వేరే ప్రశ్న వేయమనండి. ఏ ఐటెమ్ క్రింద ఎంత ఆదాయం వచ్చింది, అది ఏ ప్రాంతం నుండి ఎంత వచ్చింది, దీనితో సమాధానం రాకుంటే స్పెసిఫిక్‌గా ప్రశ్న వేయమనండి. సమాధానం తెప్పించి ఇస్తాము.

శ్రీ చాడా వెంకటరెడ్డిః మంత్రిగారు జవాబు చదివి వినిపించారు. తమరు ఏమి అర్థం చేసుకున్నారో, నాకు అర్థం కావడం లేదు. ఏ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంతెంత ఖర్చు, ఆదాయం అడిగాను. డిపార్ట్‌మెంట్‌వైజ్ అడిగాను. తెలంగాణాలో సేల్స్ ట్యాక్స్, ఇన్‌కమ్ ట్యాక్స్, ఏ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంత వస్తుందని అడిగాను. ఏ డిపార్ట్‌మెంట్ అంటే, దాని మీనింగ్ ఏమిటి? ఆ వివరాలు ఇచ్చారా? ప్రాంతాలవారీగా ఇచ్చారుతప్ప వివిధ డిపార్ట్‌మెంట్స్ ఇవ్వలేదు. ఎక్సైజ్‌కి సంబంధించి ఏ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంతెంత అయింది? ఇప్పుడు కూడా స్పెసిఫిక్‌గా అడిగాను. వారి వద్ద లేకుంటే సమాచారం లేదని చెప్పమనండి, వేరే రూపంలో అడగమని చెప్పడం ఏమిటి? నా ప్రశ్నలోచాలా స్పెసిఫిక్‌గా అడిగాను. ఏ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంత ఆదాయం వచ్చింది, ఏ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంతెంత ఖర్చు అయిందని అడిగాను. డిపార్ట్‌మెంట్స్ అంటే, ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెడ్ క్వార్టర్స్‌లో వివిధ డిపార్ట్‌మెంట్స్ గురించి అకౌంట్స్ ఉన్నాయా, లేవా, అడగమనండి. లేకుంటే చెప్పమనండి. లేదా ప్రశ్న పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ కె. రోశయ్యః వారి టేబుల్ మీద పెట్టిన సమాధానం దయచేసి చూడమనండి. ఈ మొత్తం రాబడికిగాను, ప్రాంతంవారీగా తెలియచేసిన రాబడిలో దాదాపు 80 శాతం రాబడి, అమ్మకపు పన్ను, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్, స్టాంపులు, రిజిస్ట్రేషన్స్, గనులు, ఖనిజాలు, అడవులు మున్నగువంటి ప్రధాన పద్దుల నుండి వచ్చింది. ఇతర ప్రాంతాల క్రింద చూపిన రాబడిలో మిగిలిన 20 శాతం రాబడి డ్యూటీలు, ఇతర పన్నులు,వడ్డీ రాబడులు, డివిడెండ్లు, వృత్తిపన్నుతోసహా ఇతర పన్నుల ద్వారా వసూలు చేయడమయింది. ఇందులో ఇచ్చిన వివరాలలో ఏ రీజన్ నుండి ఎంత వచ్చిందనే విషయం ఐటెమ్స్ అన్నీ కలిపి దీని క్రింద వచ్చింది. మళ్లీ బ్రేకప్ సేల్స్‌ట్యాక్స్ ద్వారా ఏ ప్రాంతంకి ఎంత వచ్చింది అంటే అది వేరే ప్రశ్న. వారడిగిన ప్రశ్న చూడమనండి. ఏ ప్రాంతం నుండి, ఏ రూపంలో వచ్చింది. ఇవన్నీ ఒకటే రకమయిన ట్యాక్సేషన్ కాబట్టి ఆ ట్యాక్స్ ద్వారా వచ్చిన ఆదాయంఅని చెప్పాను. వెంకటరెడ్డిగారు ఏదైనా ఒక జిల్లా క్రింద స్పెసిఫిక్‌గా ఒక శాఖ నుండి వచ్చిన ఆదాయం చెప్పండని వేరే ప్రశ్న వేయమనండి, దానికి సమాధానం రాబట్టి వారికి ఇవ్వడానికిగాను ఎటువంటి అభ్యంతరం లేదు.

MR. SPEAKER: It is all clarified. That is enough. Question No.7157 ..

(INTERRUPTIONS)

After 9.30 a.m., I will allow only single supplementary. నేను మొదలే చెప్పాను. దీనిలో ఒకటి, మీరు టెక్నికాలిటి గురించి మాట్లాడుతున్నారు. ఏ హెడ్ క్రింద ఎంత డిరైవ్‌అయిందనే మాట చెప్పారు. డిఫరెంట్ హెడ్స్ గురించి చెప్పారు. సమాధానంలో ఉంది.

( అంతరాయం )

చదివి వినిపించారు. It was stated that 80% of the taxes are collected under certain Heads of Accounts. చదివి వినిపించారు. 20 శాతం మిగతా హెడ్స్ అన్నారు. మంత్రిగారు ఏమన్నారంటే, స్పెసిఫిక్‌గా

ఎక్సైజ్, సేల్స్‌ట్యాక్స్, మిగతావాటి క్రింద  ఆ ఏరియావైజ్, ఆ హెడ్ క్రింద ఎంత కలెక్ట్ అయిందో, దానికి కూడా సమాధానం ఇస్తామన్నారు.

( అంతరాయం )

మ్యాటర్ క్లియర్‌గా ఉంది.  ఇది క్వశ్చన్ అవర్.  You leave it here.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకటరెడ్డిః  తమరు సభను ప్రాపర్‌గా నడపాలికదా?

MR. SPEAKER: You have to understand that this is question hour. At 10' o clock the question hour will be closed. You have to listen to me and you have to be responsible. క్వశ్చన్ అవర్‌లో లిమిటేషన్స్ మీకు తెలుసు.  మీరు వేసిన ప్రశ్న చాలా బ్రాడ్ బేజ్డ్‌గా ఉంది. వెంకటరెడ్డిగారూ వినండి.  మీరు అడిగిన ప్రశ్న అంతా  రెవెన్యూకి సంబంధించింది.  డిఫరెంట్స్ హెడ్స్ క్రింద కలెక్ట్ అయింది అడిగారు.  మంత్రిగారు చెప్పారు.  80 శాతం, మిగతా 20 శాతం ఈ విధంగా ఉందని వారు చెప్పారు.

ఉ.10.00

మీరు అడగిన ప్రశ్నకు, మీరు అడగుతున్న ఉప ప్రశ్నకు టెక్నికల్ వ్యత్యాసం ఉంది.  ఈ ప్రశ్న ఎటువంటిదంటే it is a very broad based question.  మీరు అప్రాప్రియేషన్ బిల్‌పై మాట్లడేటప్పుడు గానీ, కమర్షియల్ ట్యాక్సెస్, సేల్స్ ట్యాక్సెస్ విషయాలు చర్చకు వచ్చినప్పుడు మీరు చర్చించవచ్చు.  At that point of time, you can take it up.   ఏ ఏ హెడ్స్ క్రింద ఎంతెంత సొమ్ముని ప్రాంతాల వారిగా  ఖర్చు చేశారు అని మీరు అడిగారు.  దానికి సమాధానం  మంత్రి గారు చెప్పారు.  80శాతం ఈ హెడ్ క్రింద, 20 శాతం  మరో హెడ్ క్రింద వచ్చిందని చెప్పారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- మంత్రి గారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పలేదు.

MR.SPEKER : I have tried to enlighten you.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- గత మూడు సంవత్సరాలుగా, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాతాల వారిగా వివిధ పద్దుల క్రింద తెలియజేయమని మేము ప్రశ్న అడిగాము. వారు సమాధానం చెప్పాలేదు. రీజియన్‌వైజ్‌గా అడిగాము.

మిస్టర్ స్పీకర్ :- మీరు రిటెన్ రిప్లై చదవండి. All the revenue 80% ట్యాక్స్ ఎట్లా కలక్ట్ అయిందో మంత్రి గారు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి :- 80% అని వేగ్‌గా  చెపుతున్నారు .

మిస్టర్ స్పీకర్ :-స్పెసిఫిక్‌గా ఏ ఏ ప్రాంతం క్రింద, ఎంత ఖర్చైందన్న విషయమ్పై, మీరు వేరే ప్రశ్న అడగండి. వారు సమాధానం చెపుతారు. దాంట్ల కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. ప్రాంతాల వారిగా ఆదాయం ఎంత వచ్చింది, ఖర్చు ఎంత అయింది అడిగారు. దానికి సమాధానం చెప్పారు. ఇది క్వశ్చన్ అవర్. ఈ ప్రశ్నపై వివరంగా మీరు చర్చించాలని అనుకొంటే, కమర్షియల్ ట్యాక్స్ డిమాండ్స్ చర్చకు రాబోతున్నాయి. అప్రాప్రియేషన్ బిల్ వస్తుంది. అప్పుడు వివరంగా మాట్లాడి అడగండి. It is already 10' o clock. We will leave it here.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, వెంకటరెడ్డి గార్కి ప్రశ్నకు గానీ, సభలో ఏ సభ్యుని ప్రశ్నకు గానీ, చెప్పే సమాచారాన్ని దాచిపెట్టాల్సిన దుర్గతి మాకు లేదు. ఇవి ఓపెన్ బుక్స్. ఎవరైనా చూసుకోవచ్చు. మీరు అడిగిన ప్రశ్న కొంత ఇబ్బంది కరమ్గైంది. అంటే ఇబ్బంది ఏమీ లేదు. జవాబు చెప్పడానికి. మీరు అడిగిన ప్రశ్న దయాచేసి ఒకసారి చదవండి. "Derived under different Heads of Accounts." మీరు ఏ హెడ్ వైజ్‌గా ఏ ప్రాంతానికి ఎంత వచ్చిందనేది దీని అర్థమా? దయచేసి చెప్పండి. నేను అర్థం చేసుకొన్నంత వరకు......

శ్రీ చాడా వెంకటెరెడ్డి :- తెలుగులో చ దవండి.

శ్రీ కె. రోశ య్య :- గత మూడు సంవత్సరాలలో వివిధ ఖాతా పద్దుల క్రింద ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల వారీగా వసూలైన రెవెన్యూ ఎంత. ఏ ఏ హెడ్స్ అంటే చదివి వినిపించాను. ఈ ప్రశ్నలో ఏ ప్రాంతానికి ఏ హెడ్ క్రింద ఎంత వచ్చి ఉందని అంటే, ఇంకా నాలుగు రోజులు ఆలస్యమైనా తెప్పించి చెప్పే వారము. దీంట్లో దాచిపెట్టాల్సింది ఏమీ లేదు. అలాగే ఎక్స్‌పెండీచర్ కూడా, లేనిది ఎక్కువగా చూపించడం కానీ, ఉన్నది తగ్గించడం కానీ లేదు. శాసనసభ పవిత్రమైన వేదిక. దీనిపై సత్యదూరమైన మాట చెప్పాల్సిన దుర్గతి ఎప్పుడూ లేదు. ఉండదని చెప్పాను. ఇంకా మీరు సమాధానం ఇన్‌సఫీషియంట్ అనుకొంటే, వేరే ప్రశ్న రూపములో మీరు అడగండి. దానికి సమాధానం చెపుతాను. మీరు ఇప్పుడు ఉప ప్రశ్నలు ఏవైతే అడుగుతున్నారో, వాటికి సంబంధించి మరో ప్రశ్న వేయండి. దానికి కూడా సమాధానం తెప్పించి ఇస్తాను. దాంట్లో దాపరికం ఏమీ లేదు. ఈ ప్రశ్నకు సమాధానం ఇదివరకే ఒకసారి వచ్చి పోస్ట్‌పోన్ అయింది. మళ్లి పోస్ట్‌పోన్‌మెంట్ అక్కర లేదు. వేరే ప్రశ్న అడగండి. మీకు ఆ లిబర్టీ ఉంది. స్పెసిఫిక్‌గా అడగండి. వారు (టి.ఆర్.ఎస్) కూడా అడగవచ్చు. ఎక్సైజ్ క్రింద, సేల్స్ ట్యాక్స్ క్రింద ఏ ఏ ప్రాంతాల్లో ఎంతెంత వచ్చిందని మీరు అడగవచ్చు. లేదు, ఏ ఏ జిల్లాల నుండి ఎంతెంత వచ్చిందో అది కూడా అడగవచ్చు. ఉన్నటువంటి సమాచారాన్ని సభముందు ఉం చడానికి మాకు అభ్యంతరం లేదు. దాచిపెట్టాల్సిన అవసరం కూడా లేదు. ఉన్నటువంటి సమాచారాన్ని సభ ముందు ఉంచాలి. ఉంచి తీరాలి. దీన్ని దాచిపెట్టేవారం కాదు.

MR.SPEAKER : You can always come back to the House, you can give notice under different rule and you can get reply to it. You give me notice; I will examine it and ensure that it will come up in certain form.

(అంతరాయం)

నర్సింహారెడ్డి గారు దయచేసి అర్థం చేసుకోండి. ఈ విషయంలో చాలా వివరంగా చెప్పారు. మీరు ప్రొటెస్ట్ దేనిపైన చెపుతారు. ఈ ప్రశ్నలో మీరు పార్టిసిపేట్ చేయలేదు. ఉ.9.30ని.లు దాటిన తరువాత సింగల్ సప్లమెంటరీలు. ఏదో సమయంలో లేచి నిరసన తెలియజేస్తామంటే ఎట్లా. దేనిపై నిరసన తెలియజేస్తారు.

శ్రీనాయిని నర్సింహారెడ్డి :- ఇది హౌజ్ ప్రాపర్టి. మేము ప్రొటెస్ట్ తెలియజేస్తాము. అధ్యక్షా, ఈ ప్రశ్నపైన రోశయ్య గారిని వారి ఆఫీసర్స్ తప్పుద్రోవ పట్టిస్తున్నారు. తెలంగాణాకి వచ్చిన ఆదాయాన్ని తక్కువగా చూపిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణాకు గత 50 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూ వచ్చింది. ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేయవంటే చేయడం లేదు. మళ్లీ ప్రశ్నను అడగమంటున్నారు. మళ్లీ హౌజ్ అంటే ఆంధ్రా, తెలంగాణా వేరు ఔతోంది. ఇక మీరు ఇచ్చే సమాధానం ఏమీ ఉండదు. ఇప్పుడు మీరిస్తున్న మిస్‌లెడ్ సమాధానానికి మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. పార్టీ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, నర్సింహారెడ్డి గారికి ఆగ్రహం వచ్చింది. వారు ఆఫీసర్స్ మిస్‌లీడ్ చేస్తున్నారని అంటున్నారు. దయచేసి అటువంటి అపోహ అక్కరలేదు. అధికారులు ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నేను శాసనసభకి సమాధానం చెప్పాలి. ఏదైనా తప్పు జరిగితే, తమరు ఆఫీసర్స్‌ని కాదు ఫూల్ చేసేది, నన్ను ఫూల్‌అప్ చేస్తారు. నేను మళ్లా వారి దగ్గరకు వెళ్లాలి. కరక్టు చేసుకోవాల్సింది నేను. నేను ఏమి చెప్పానంటే, ప్రభుత్వంలో ఉన్న అధికారులు.... పొరపాటున ఎప్పుడైనా తప్పుగా అంకె ఉంటే, ఉండే అవకాశం ఉంటుందేమో కానీ, కావాలని మిస్‌లీడ్ చేయడం అనే విషయం న్యాయం కాదు. ఎటు తిరిగి, తరువాత వారు ఇచ్చేది ఏమిటి, 'మా తెలంగాణా మాకు ఏర్పడుతుందని' వారు ఒక మాట అన్నారు. అప్పుడు లెక్కలు శుభ్రంగా మీరు చూసుకొంటారు. మేము జవాబు చెప్పాల్సిన పనిలేదు. కనుక ఇటువంటివి కావు. ప్రశ్నోత్తరాల సమయంలో వారు ప్రశ్నవేశారు. సమాధానం వీలైనంతవరకు ఇచ్చాను. మీరు సమాచారం కావాలంటే, దయచేసి వేరే ప్రశ్న వేయండి, దానికి సమయం కొంత పట్టినా, వివరాలు తెప్పించి ఇస్తానని అన్నాను. జిల్లాల వారిగా పెట్రోలు అమ్మకం ఎంత జరిగింది, పెట్రోలు అమ్మకంలో ఒక జిల్లాలోనే హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే రేటుకి , ఒక పల్లెటూరులో ఉండే రేటుకి రెండుపైసలో, ఐదు పైసలో, పది పైసలోతేడా ఉంటుంది. ట్యాక్స్ కలక్షన్ బంక్ వైజ్‌గా రావాలి. ఈ డీటేల్స్ అన్ని కావాలంటే, చాలా టైమ్ పడుతుందని చెప్పానే తప్ప, దాచిపెట్టాల్సిన పని లేదు. తెలంగాణా నుండి వచ్చిన ఆదాయం తక్కువగా చూపిస్తున్నామనే ప్రశ్నే లేదు. తెలంగాణాకి గత మూడు సంవత్సరాలుగా ఆదాయానికి మించి నీటిపారుదల రంగానికి గానీ, మిగతా రంగాలకు గానీ ఇతోదికంగా ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని అంకెలే ఋజువు చేస్తున్నాయి. దీంట్లో ఎవరికి సందేహం అక్కరలేదని తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-2)

MR. SPEAKER: The rest of the questions are deemed to have been answered. Now, we will go to the Short Notice Questions.

(INTERRUPTIONS)

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

The first Short Notice QuestionS.N.Q. No.36(7526 -Q) is postponed at the request of the Member.

(INTERRUPTIONS)

ఉ.10.10

MR. SPEAKER: S.N.Q. No. 7521-S

(Interruptions)

మిస్టర్ స్పీకర్ : శశిధర్ రెడ్డి గారూ , మనం సమయం పాటించాలి. సమయం పాటించడం ఎంతో ఇంపార్టెంటు. దానిని మీరు గమనించాలి. 10 గంటలకు క్వశ్చనవర్ క్లోజ్ అయిపోతుంది.

## గిరిజన గ్రామాలలో త్రాగునీటి సమస్య

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.36-బి(7521-ఎస్)

sri G. Demudu, P. Venkata Reddy – Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation be pleased to state:

a) Whether it is a fact that there is no drinking water facility to the Girijan villages in the remote areas and
b) Whether it has been brought to the notice of the Government that the Girijans residing in those villages are suffering from several diseases as they are drinking polluted water due to the above said reason and
c) If so, the steps taken in the matter.

**MINISTER FOR PANCHAYATI RAJ (SRI D. SRINIVAS) :**

a) There are some habitations where safe drinking water facility is yet to be provided.
b) Some cases particularly, during the rainy season have been reported.
c) 1730 works costing Rs. 35.95 crores have been sanctioned during 2006-07 for providing drinking water to Girijan villages.

(అంతరాయం )

MR. SPEAKER: I am sorry. I sympathise with you. I made it very clear. By 10.00 A.M the Question-Hour will close. మనం మాగ్జిమం ప్రశ్నలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. This is the practice. Time is important. Please co-operate.

( అంతరాయం )

SRI P. SASHIDHAR REDDY (Medak): Sir, you get the question postponed.

MR. SPEAKER: I will examine it. Please take your seats.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మన రాష్ట్రంలో అన్ని ఏజన్సీ ప్రాంతాలూ ఒకే విధంగా ఉండవు. శ్రీకాకుళం నుంచి ఆదిలాబాద్ వరకా అడవులు వ్యాపించి ఉన్నాయి. కొన్ని గిరిజన ప్రాంతాలు మైదానాలలో అంటే పల్లంలో ఉంటే కొన్ని ఎత్తు ప్రాంతాలు అంటే కొండ ప్రాంతాలలో ఉన్నాయి. ఎత్తైన కొండ ప్రాంతాలలో ఉన్న మారు మూల ప్రాంతాలకు మంచి నీళ్లు లేవు అనే ఇష్యూగత ప్రభుత్వంలో కూడా ఎన్నోసార్లు ఈ సభ ముందుకు తెచ్చిన విషయం తమకు తెలుసు. అప్పుడు పరిష్కారం కాలేదు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అప్పటి నుంచి ఇప్పటి వరకూ కొన్ని డిమాండ్సు మీద మాట్లాడటం జీరో అవర్లో ఈ మంచి నీటి సమస్యను ఇక్కడ తీసుకురావడం జరిగింది. అసలు డబ్బు ఖర్చు పెట్టలేదని అనను. మీరు కొంత డబ్బు ఖర్చు పెట్టారు. అయితే ఖర్చు పెట్టిన దంతా రోడ్ పాయింట్సు దగ్గర దగ్గర గ్రామాలకు మాత్రమే చేస్తున్నారు. మారు మూల గిరిజన గ్రామాలకు, అంటే రోడ్ పాయింట్సుకు 20-30 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాలు సరిగా లేవు. అక్కడ బోర్‌వెల్సు ఏర్పాటు చేయడానికి అవకాశం లేకపోవడం వల్ల మంచి నీరు ఇవ్వడం లేదు. అక్కడ వారు డైరెక్టుగా సాగు నీరు మంచి నీరుగా త్రాగుతున్నారు. 5 రోజుల నుంచి, విశాఖ ఏజెన్సీ ఏరియాలో వర్షాలు పడ్డాయి. కొండలలో ఉన్న చెత్తాచెదారాలు కాల్వలలోకి కొట్టుకు రావడం వల్ల ఆ నీరే అక్కడి ప్రజలు త్రాగవలసి వస్తున్నది. అందువల్ల మళ్లీ డయేరియా రావడానికి అవకాశం ఉంది. మొన్న అడిగేను, ఈ రోజు అడుగుతున్నాను, మాకు కరెంటుతో పని లేదు. గ్రావిటీ మీద నీళ్లు

ఇవ్వడానికి అవకాశం ఉంది. అందువల్ల మీరు ఎత్తయిన కొండలలో ఉన్న ప్రాంతాలలో గ్రావిటీ మీద జలపాతాల ద్వారా క్రింది గ్రామాలకు నీళ్లు ఇవ్వవచ్చు. ఒక పంచాయతీలో 30 నుండి 50 గ్రామాలున్నాయి. అన్నీ చిన్న చిన్న గ్రామాలు. కొండ ప్రాంతాలలో ఎత్తయిన ప్రదేశాలలో మీరు ఒక మినీ ప్లాంటు నిర్మించి, పైపుల ద్వారా గ్రావిటీ ద్వారా రక్షిత మంచి నీరు అందించవలసిన అవసరం ఉంది. ప్రక్కనే ఉన్న వరంగల్ జిల్లాలో రామప్ప చెరువు నుండి 4 మండలాలకు మీరు నీరు ఇస్తున్నారు. అదే ఏజెన్సీ ప్రాంతాలలో అక్కడ కరెంటు అవసరం ఉంది. మాకు కరెంటు అవసరం లేదు. నీరు పుష్కలంగా ఉంది. జీవగడ్డలున్నాయి. 365 రోజులూ నీరు పారుతూనే ఉంటుంది.

ఇప్పటికైనా సరే, ఎప్పటిలోగా ప్రభుత్వం నీరు ఇస్తుంది? వర్షాలు రాబోతున్నాయి. దాని ద్వారా రోగాలు వస్తాయి. వర్షాలు వచ్చి, రోగాలు రావడం ద్వారా జనాలు చనిపోతున్నారు. ప్రతి సంవత్సరం రోగాల వల్ల గిరిజన ప్రాంతాలలో జనాలు చనిపోతున్న సం గతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుసు. అక్కడ సిబ్బంది లేరు. ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది, ఎస్ఎంపై సిబ్బంది లేరు. ఏమీ లేకుండా పిఆర్‌వోలకు ఈ విషయాన్ని అప్పజెపితే వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటారు తప్ప, ఇక్కడ మంచి నీళ్ల సౌకర్యం కల్పించడం లేదు. అందుకు కారణం సిబ్బంది లేకపోవడమే. తక్షణమే సిబ్బందిని ఏర్పాటు ఎప్పటిలోగా చేస్తారు? లేనట్లయితే మళ్లీ జ్వరాలు వస్తాయి. జనాలు వర్షాలు రావడం మూలంగా రోగాలు వచ్చి, చనిపోయే పరిస్థితి వస్తుంది. బురద నీరు వస్తుంది. అందువల్ల ఎక్కువ మంది జనాలు చనిపోతారు. మీరు వచ్చి, 3 సంవత్సరాలు అయిప్పటికీ, దీనిని అరికట్టలేకపోతే, ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించవలసి వస్తుంది. కాబట్టి, ఎప్పటి లోగా మీరు ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తారు? గ్రావిటీ మీద నీరు ఇస్తారా లేదా తెలియజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలైన విశాఖ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో నీటి సదుపాయం కల్పించడానికి ఐటిడిఎ ల ద్వారా సర్వే జరిపి, రూ.21 కోట్లు నిధులు అవసరమని చెప్పి, ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించింది. ఐటిడిఎ పంపించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించిందా? విశాఖ జిల్లా గిరిజన ప్రాంతాలలో త్రాగు నీటికి సంబంధించి, 2006-07లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ఎంత నిధులు విడుదల చేశారు? మంత్రి గారు సమాధానం ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఎందుకంటే, బోర్లు పని చేయడం లేదు. రక్షిత నీటి పథకాలు అంతంత మాత్రంగా ఉన్నాయి. కొన్ని గ్రామాలలో 3 కిలోమీటర్లు 4 కిలోమీటర్లు నడిచి వెళ్లి, కావిళ్లతో వాగుల నుంచి, లేదా నదుల నుంచి నీరు తీసుకురావలసిన పరిస్థితి ఉంది. అక్కడ వంద కుటుంబాల c1వరకూ కలిగిన పల్లెలు ఉన్నాయి. వాటికి శాశ్వత మంచి నీటి పథకం లేదు. నా నియోజకవర్గంలో కూనవరం మండల కేంద్రంలో ఫ్లోరైడ్ స్కీం ఉంది. రూ.7 కోట్లు పెట్టి, ఈ స్కీము ద్వారా 35 గ్రామాలకు త్రాగు నీరు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఆ పథకం ఇంకా నత్తనడకే నడుస్తున్నది. నీటి సరఫరా లేని పరిస్థితిలో ఉంది. అనేక గ్రామాలలో స్కీములు పని చేయడం లేదు. మంచి నీళ్లు ఇవ్వడం లేదు. ములకపల్లి అనేక గిరిజన గ్రామం కొండ ప్రాంతంలో ఉంది. అక్కడ రోజూ 3 కిలో మీటర్లు నడిచి వెళ్లి, నీరు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. వంద కుటుంబాలు ఉన్నాయి. ప్రతి గిరిజన గ్రామానికి ఒక రక్షిత మంచి నీటి పథకం అమలు చేస్తారా లేదా? ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలను ఎంపిక చేశారు. ఎంపిక చేసి, సంవత్సరం అయింది. వాటర్ డ్రెయిన్స్ కనెక్షను ఇచ్చారు గాని, కరెంటు కనెక్షన్సు ఇవ్వలేదు.

విద్యుత్ లైన్లు ఇవ్వలేదు. డబ్బులు కట్టాలన్న పేరుతో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో రక్షిత నీరు ఇవ్వక నిర్వీర్యం అవుతున్నది. వెంటనే, ఆదర్శ గ్రామాలను నిర్మించడానికి విద్యుత్ కనెక్షన్సుకు ప్రభుత్వం నిధులు వెచ్చించి, వెంటనే ఈ ఎండా కాలంలో గిరిజన గ్రామాలకు మంచి నీరు ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, గిరిజన తాండాలకు సంబంధించిన విషయం. మంచి నీటి సమస్య అన్నది రక్షిత మంచి నీటి పథకాలు గ్రామ పంచాయతీ పరిధిలోకి తీసుకుని, మైదాన ప్రాంతాలలో ఉండే గిరిజన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోకుండా వాస్తవంగా గ్రామ పంచాయతీ హెడ్‌క్వార్టను తీసుకుని, ఏదైనా రక్షిత మంచినీటి పథకం తెస్తే, ఆ గ్రామాలకు నీరు వస్తుంది. దానికి సంబంధించి అనేక గిరిజన తాండాలు ఉన్నాయి. మా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో 46 శాతం గిరిజన తాండాలున్నాయి. వీటికి సంబంధించి, రక్షిత మంచి నీటి పథకాలు లేవు. అదే విధంగా స్కీము వచ్చినా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఏర్పాటు చేస్తు న్నప్పటికీ అనేక గిరిజన తాండాల మంచి నీటి సౌకర్యాలు లేవు. నడిచి వెళ్లి, వ్యవసాయ బావుల వద్ద నుండి మహిళలు నీరు తీసుకుని రావడం మూలంగా అనేక సందర్భాలలో ఆ స్త్రీలు వాటిలో పడి చనిపోయారు. ఈ మైదాన ప్రాంతాలలో ఉండే గిరిజన తాండాలను దయచేసి దృష్టిలో పెట్టుకుని, రక్షిత మంచి నీటి పథకాలను మంజూరు చేయాలని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ ఎ. గోవిందనాయక్ : అధ్యక్షా, మంచినీటి సోర్సెస్‌లేని కారణంగా కొన్ని తండాలు, గూడేలలోని గిరిజనులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. సోర్సెస్ లేని తండాలకు, గూడేలకు మోటార్స్‌ద్వారా నీరు సరఫరాచేసే ప్రయత్నం ఏమైనా ప్రభుత్వం చేస్తుందా? ఏజెన్సీ ఏరియాల్లో, ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో కోట్ల రూపాయలతో నీటి సరఫరాకోసం చాలా ట్యాంక్స్ కట్టారు. అందులో ఒక్కటి కూడా పనిచేయటంలేదు. అవి పనిచేయాలి. టైమ్‌కు నీరు ఇవ్వాలంటే రూ.5 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించారు. ఆ డబ్బు ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారు?

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ప్రభుత్వ నిబంధనలమేరకు నార్మల్‌గా ఆర్.డబ్ల్యు.ఎస్. గ్రాంట్స్‌నుండి 6.6% గిరిజన ప్రాంతాలకే ఖర్చుపెట్టాలని నిర్ణయించటం జరిగింది. ఈ కేటాయించిన డబ్బులో 60% ఐ.టి.డి.ఎ. ప్రాంతాలలో మాత్రమే ఖర్చుపెట్టటం జరుగుతోంది. మిగతా 40% నాన్‌ట్రైబల్ సబ్‌ప్లాన్‌క్రింద ఐ.టి.డి.ఎ. కానటువంటి గిరిజన ప్రాంతాలలో ఖర్చుపెట్టటం జరుగుతోంది. 2006-07లోని స్టేట్ స్కీమ్స్ ప్రకారం ప్లాన్ అవుట్ లే రూ.243.93 కోట్లు ఉంటే అందులో 6.6% అంటే రూ.16.9 కోట్లు టి.ఎస్.పి., నాన్ టి.ఎస్.పి.క్రింద మంజూరుచేయటం జరిగింది. దాంట్లో నాన్‌ట్రైబల్ సబ్‌ప్లాన్‌క్రింద రూ.9.02 కోట్లు విలువైన స్కీమ్స్ శాంక్షన్ చేయటం జరిగింది. వాస్తవంగా అయితే 40% అంటే కేవలం రూ.7 కోట్లు వస్తాయి. ఐ.టి.డి.ఎ. ప్రాంతంలో స్కీమ్స్ అన్నింటినీ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఇంజనీరింగ్ డివిజన్‌వారు టేకప్ చేస్తున్నారు. వారి సూపర్‌విజన్‌లో పనులు జరుగుతున్నాయి. నాన్ ట్రైబల్ సబ్‌ప్లాన్ ఏరియాలో మాత్రమే ఆర్.డబ్ల్యు.ఎస్. ద్వారా చేస్తున్నాము. సెంట్రల్ స్పాన్సర్డ్‌దాంట్లో రూ.11.98 కోట్లులో 40% అంటే కేవలం రూ.4 కోట్ల పైచిలుకు మాత్రమే రావటానికి అవకాశం ఉండగా రూ.6.7 కోట్లు నాన్‌ట్రైబల్ సబ్‌ప్లాన్‌క్రింద ఖర్చుచేయటం జరిగింది. రూ.15.72 కోట్లతో నాన్‌ట్రైబల్ ఏరియాల్లో వర్క్స్ జరుగుతున్నాయి. అదేవిధంగా ఆర్.డబ్ల్యు.ఎస్. గ్రాంట్‌క్రింద ట్రైబల్ వెల్ఫేర్ డివిజన్‌ద్వారా విశాఖపట్నం, పాడేరు ఏరియాల్లో 239 వర్క్స్, 24,147 పాప్యులేషన్‌కు రూ.2.62 కోట్లతో శాంక్షన్ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా ట్రైబల్ ఏరియాస్‌లో నీటి

పరీక్షచేయటానికి, it is a part of the National Quality Services Programmeక్రింద టెస్టింగ్ కిట్స్ ప్రతి గ్రామపంచాయితీకి సరఫరాచేయటం జరుగుతోంది. వాస్తవానికి ప్రతి గ్రామానికి, ప్రతి హేబిటేషన్‌కు రీచ్ కావటం కష్టమౌతోంది. అయినప్పటికీ సాధ్యమైనంతవరకు అన్ని ట్రైబల్ హేబిటేషన్స్‌ను కవర్‌చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అవసరం అనుకుంటే స్పెషల్ స్కీమ్స్‌ద్వారా ఈ గ్రామాలను ఆదుకునే ప్రయత్నం చేస్తాము. లొకేషన్స్ ఆరకంగా ఉండటంవలన ఈ ప్రాబ్లమ్ వస్తోంది. అయినప్పటికీ ఖచ్చితంగా చేస్తామని చెబుతున్నాను. గత మూడు సంవత్సరాలలో చాలా చోట్ల పెద్దయెత్తున సి.పి.డబ్ల్యు. స్కీమ్స్ ఇవ్వటం జరిగింది, వర్క్స్ జరుగుతున్నాయి, ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. వాటిని రెవ్యూ చేస్తున్నాము. తొందరగా వాటిని పూర్తిచేస్తే ఖచ్చితంగా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాకుండా ఇంకా కొన్ని ఇష్యూస్ పెండింగ్‌లో ఉన్నాయని నా దృష్టికి తెచ్చారు. రాజయ్యగారు మాట్లాడుతూ ఒక స్కీమ్ పనిచేయటం లేదని, ఆ స్కీమ్ కంప్లీట్ అయినప్పటికీ పనిచేయటం లేదని అన్నారు. వారు డీటెయిల్డ్‌గా వ్రాసి పంపిస్తే తగు చర్యలు తీసుకుంటాము. ట్రైబల్ విలేజెస్‌కు, హేబిటేషన్స్‌కు టాప్ ప్రయారిటి ఇచ్చి ఆదుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాము.

## జీరో అవర్

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రైతు ప్రభుత్వమని చెప్పుకునే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల వ్యధలు చెప్పలేనివిగా మారాయి. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రావటంలేదంటూ రైతాంగం రోడ్లెక్కినా, మేమందరం ఈ సభలో గొంతువిప్పినా ప్రభుత్వంయొక్క నిర్లిప్తత, అలక్ష్యతలవలన రైతులు దోపిడీకి గురవుతున్నారు. ఇంతకుముందు చూశాము. పసుపు రైతుల సమస్యలపై సభలో చర్చ జరిగితే స్టేట్‌మెంట్ పెడతామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటివరకు సభలో స్టేట్‌మెంట్ పెట్టలేదు. అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో చెరకు రైతాంగం, టమోటా రైతాంగం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేలాదిమంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎంత దురదృష్టంఅంటే చివరకు చెరకు రైతులు కూడా ఆత్యహత్యలు చేసుకునే దౌర్భాగ్యం ఈ రాష్ట్రంలో వచ్చిందంటే దానిని చూసి ఈ ప్రభుత్వం సిగ్గుపడాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటివరకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చిత్తూరు, కర్నూలు, నిన్నకాక మొన్న మెదక్ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రంలో చెరకు రైతాంగాన్ని షుగర్ ఫ్యాక్టరీస్ యాజమాన్యం నిలువుదోపిడి చేస్తున్నారు. పూర్తి సామర్ధ్యంమేరకు ఫ్యాక్టరీలు పనిచేయకుండాచూస్తున్నారు. వారియొక్క లాభాలు తగ్గిపోతాయనే ఉద్దేశ్యంతో రైతులతో అగ్రిమెంట్ చేసుకుని కూడా, రైతులు ఫ్యాక్టరీస్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ వారికి క్రషింగ్ ఆర్డర్స్ ఇవ్వని కారణంగా రైతుల చెరకు చేలల్లో ఎండిపోతున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం కళ్లుతెరవాలి. ఈ రాష్ట్రంలో చెరకు రైతుల ఆత్మహత్యలు కూడా మొదలయ్యాయి. వాటిని నివారించాలి. మెదక్ జిల్లా, నిజామాబాద్ జిల్లా, చిత్తూరు జిల్లాల్లోని చెరకు రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. కొంతమంది ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు, కేంద్రంలో మంత్రివర్యులుగా ఉన్నవారిని ఉదాహరణకు తీసుకుంటే వారియొక్క ఫ్యాక్టరీలు జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్‌లలో ఉన్న గాయత్రి షుగర్ ఫ్యాక్టరీని సాంకేతిక కారణాలతో ఇప్పటివరకు ఓపెన్ చేయలేదు. ప్రభుత్వంగాని, ప్రభుత్వ అధికారులుగాని దానిని తెరిపించే ప్రయత్నం చేయకపోవటం చాలా దురదృష్టకరం. ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, డిమాండ్ చేస్తున్నాను. చెరకు రైతులను ఈరోజు చూస్తున్నాము. వారి శ్రేయస్సుకోసం గాయత్రి షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్

చేస్తున్నాము. రాష్ట్రంలో మిగిలిన ఫ్యాక్టరీస్‌ను కూడా పూర్తి సామర్ధ్యంతో నడిపించాలి. అదేవిధంగా ఎక్కడైతే షుగర్‌కేన్ ఎక్కువగా పండుతుందో దానిని మిగతా ప్రాంతాలకు తరలించేవిధంగా ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్‌ను సబ్సిడి రూపంలో ఇవ్వాలి. మార్క్‌ఫెడ్‌ద్వారా జాగరి సెంటర్స్ ఓపెన్ చేయాలి. ఇ.జి.ఎస్.క్రింద వారికి వారికి హార్వెస్టింగ్ ఛార్జెస్ కూడా ఇవ్వాలి. టమోటా రైతులు కూడా ఈ రోజు పది రూపాయలకు అమ్ముకునే పరిస్థితి ఉన్నది.

MR. SPEAKER: You already made a mention of that. Now, the Minister will reply.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత ఇద్దరు మంత్రులతో ఈ విషయాలను చెప్పి సార్ట్ అవుట్ చేస్తాను.
ఉ.10.30

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER : You have made a mention. Now, please sit down. జీరో అవర్‌లో ఏదైనా అంశాన్ని మీరు లేవనెత్తితే సంబంధిత మంత్రులు దానిని నోట్ చేసుకుంటారు. He has made a note of it. ఈ విషయం అందరికీ తెలుసు. దానిని మీరు చర్చించాలనుకుంటే మీరు నోటీసు ఇవ్వండి. అప్పుడు దానిని నేను పరిశీలిస్తాను..........

(తెలుగుదేశం సభ్యుల నుంచి ఇంకా అంతరాయం )

Now you please sit down. What is this? Minister has made a note of it. మీకు స్టేట్‌మెంట్ కావాలంటే అందుకు అడిగే పద్ధతులు ఉంటాయి. మీరు ఈ విధంగా చేస్తుంటే మిగతా వారికి జీరో అవర్‌లో రెయిజ్ చేసే అవకాశాలు పోతాయి. Then, Zero hour would be on rotation if this is the case. I would like to reiterate once again that in zero hour, Ministers will only make a note of the issue raised. If you want a Statement, I have made it very clear. Give me a Notice. I will examine it. ప్రతి రోజూ మీ వైపు నుంచే జీరో అవర్ స్టార్ట్ అవుతుంది. I made it clear. Zero hour mention should be limited. జీరో అవర్‌లో ఇంతకంటే స్కోప్ లేని విషయం మీకు తెలుసు. You cannot compel to respond.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః సర్, పసుపుకు సంబంధించి తమరిచ్చిన డైరెక్షన్ ప్రకారం మార్కెటింగ్ మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు..... అందుకు గాను ఆయన స్టేట్‌మెంట్ ఇవ్వటానికి రెడీగా ఉన్నారు. తమరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు వారు ఆ స్టేట్‌మెంట్ సభ ముందు ఉంచుతారు.

(పసుపు, చెరకు, టమాట ఈ మూడింటిని క్లబ్ చేసి స్టేట్‌మెంట్ ఇప్పించాలనితెలుగుదేశం సభ్యులు పట్టుబట్టసాగారు)

MR. SPEAKER : I will fix up the time.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్)ః అధ్యక్షా, డిఎస్‌సి,1998లో సరియైన మార్గదర్శక సూత్రాలు పాటించలేదని, అనేకరకాలైన అక్రమాలు జరిగాయన్న విషయాల గురించి ఆనాడు మీరు కూడా ఈ సభలో ఉండి చూశారు. అప్పుడు ప్రతిపక్షనాయకులుగా ఉన్న ఈనాటి ముఖ్యమంత్రి గారు ఆ డిఎస్‌సిలో అన్యాయం

జరిగిందని అనేకసార్లు ఈ అసెంబ్లీలో ప్రస్తావించారు. అంతేకాకుండా ఎన్నికల ముందు రాజశేఖర రెడ్డి గారు నిర్వహించిన పాదయాత్రలలో కాని, ఎన్నికల ప్రచారంలో కాని ఎవరైతే డిఎస్సి,1998 పరీక్షలు రాశారో వారిలో అర్హులైన వారందరికీ ఉద్యోగాలిస్తామని హామీ కూడా ఇచ్చారు. ఎన్నికలు అయిపోయిన వెంటనే డిఎస్సి రాసి క్వాలిఫై అయిన రెండువేల మంది టీచర్లు ఆనాడు లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌కు వచ్చి ముఖ్యమంత్రి గారు అంతకుముందు ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేసినప్పుడు కూడా తప్పకుండా మీకందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా మంత్రి గారు ఐఏఎస్ అధికారులైన శ్రీ జన్నత్ హుస్సేన్ గారు, శ్రీ సుబ్బారావు గారు, మన్మోహన్ సింగ్ గారు ఈ ముగ్గు రితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేస్తే ఆ కమిటీ కూడా దానిలో అర్హులైన వారు దాదాపు రెండువేల పైచిలుకు టీచర్లున్నారని, వారికి తప్పకుండా ఉద్యోగాలు కల్పించాలని చెప్పినట్లు, ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారు ప్రకటించినట్లు పేపర్లలో కూడా వచ్చింది. ఈనాడు వేలాదిమంది టీచర్లు రిటైర్ అయిపోతున్నారు. ఏ స్కూల్‌లో చూసినా టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. ఇవ్వాళ డిఎస్సి,1998లో అర్హులైన టీచర్లకు ఉద్యోగావకాశాలు కల్పించకపోతే వారి వయోపరిమితి దాటి పోయి వారికి శాశ్వతంగా ఉద్యోగాలు దొంకని పరిస్థితి వచ్చేందుకు ఆస్కారముంది. అందుకనే మీ ద్వారా ఒకటే విన్నవించుకుంటున్నాను. ప్రభుత్వం గతంలో ఈ డిఎస్సి,1998లో క్వాలిఫై అయిన టీచర్లకు ఉద్యోగాలు ఇస్తామని ఏవిధంగా వాగ్దానం చేసిందో ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకొని వాళ్లందరికీ అపాయింట్‌మెంట్స్ ఇచ్చిఉద్యోగభద్రత కల్పించాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవటం జరిగింది. ఇప్పటికే కమిటీ రిపోర్ట్ కూడా ఇవ్వటం జరిగింది. అభ్యర్థులకు ఫలితాలను కూడా తెలియచేయటం జరిగింది. మరొకసారి పరిశీలన చేయటం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెరాస సభ్యులు శ్రీ ఇ.రాజేందర్, శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ప్రతిఒక పార్టీ వారు లేవనెత్తిన అంశాన్ని సంబంధిత మినిస్టర్ గారు నోట్ చేసుకుంటారని మీకు తెలుసు. దానిపై చర్చ కావాలనుకుంటే దానికి వేరే పద్ధతులున్నాయి. Government is ready. I will fix the time. Kindly cooperate. Other Members have to raise their matters. They have to raise their issues. Please sit down. ఈ విధంగా ప్రతిఒక పార్టీ వారూ జీరో అవర్‌లో ఏదో ఒక అంశాన్ని లేవనెత్తి మాకు స్టేట్‌మెంట్ ఇప్పించండి..... లేకపోతే రిప్లై ఇప్పించండి అంటే, this is not the forum. You cannot compel. మీరు లేవనెత్తిన అంశాలు ఇప్పుడే పరిష్కారం కావాలంటే, it is not possible. ఈ విధంగా అల్లరి చేస్తామంటే..... ఏదో చేస్తామంటే, then from tomorrow, Zero hour will begin from that side. This is not proper. జీరో అవర్‌లో మీరు ఏవైనా ఇమ్మీడియట్‌గా అటెండ్ కావలసిన ఇష్యూస్‌ను రెయిజ్ చెయ్యాలి. వాటిని సంబంధిత మంత్రులు నోట్‌చేసుకుంటారు. రాజేందర్ గారూ, జీరో అవర్‌లో there are ways and means of putting your request. But this is not proper. Kindly understand. In the Zero Hour, Ministers will only make a note of the issues raised. If you want a discussion on that, it is not possible. If the Government have the information and they come forward, then it is o.k. But I cannot direct them. You can understand. If you want a discussion on this, you can come under a different rule. It can be taken up. You are also obstructing the other Members from raising their matters. This is not good. Will you please go back to your seats? Let the other Members also avail themselves of their opportunities.

(INTERRUPTIONS CONTINUED)

Then, I am sorry. I cannot help you. I will simply stop the Zero Hour. To the extent possible, the Minister has responded. Now, let us leave it here. Please go back to your seats.

(MEMBERS BELONGING TO TRS PARTY THEN RESUMED THEIR SEATS.)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ : అధ్యక్షా, నిన్న రాత్రి సుమారు పది గంటల సమయంలో సియాసత్ పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ జయేద్ అలి ఖాన్ గారు కార్యాలయం నుండి బయటికి పోతున్న సందర్భంలో కొంతమంది దుండగులు ఆయనను అవమానించాలని, ఆయనపై దాడి చేయాలని ఒక పకడ్బందీ పథకాన్ని వేసి ముందుగా ఒక గుంపువారు వచ్చి ఆయన కారు ఢీకొట్టేటట్లుగా మరొక గుంపువారు........ ఎంత తీవ్రాతితీవ్రమైనవిషయమంటే...... ఈ సభ్య సమాజంలోని ప్రజలు దానిని ఖండించాలన్నా సరియైన పదజాలం దొరకదు....... అశుద్ధాన్ని ....... ఒక గౌరవనీయమైన వ్యక్తి మీద, ఒక పెద్ద మనిషి మీద, సెక్యులర్ క్రెడెన్షియాలిటీతో ఆయన పత్రిక నడుపుతున్నారు. అలాంటి ఆయనను అవమానించాలన్న ఉద్దేశంతో ఆయన మీద వేస్తే మూడవ గుంపు వారు ఈ రెండు గుంపుల్లోఉన్నవారిని తీసుకుపోవాలనే ఒక ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. ఆయన ఏ ఒక రాజకీయ పార్టీ వ్యక్తి కాదు. ముఠా వ్యక్తి కాదు. ఆయన జనాన్ని దోచుకొని బలిసిన వ్యక్తి కాదు. ఆయన మతం పేరుతోరాజకీయాలు చేయడం లేదు. మతం పేరుతో ప్రజలను దోచుకోవడం లేదు. ఆయన పత్రిక సెక్యులర్ క్రెడెన్సియాలిటీకలిగిన పత్రిక. చాలా గౌరవనీయమైన వ్యక్తి మీద దాడి జరిగింది. ఈ విషయంపై ఉదయం ముఖ్యమంత్రి గారు స్పందించి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని చెబుతున్నారు. ఆ ముగ్గురు వ్యక్తులలో ఒకరికి కాలు విరిగింది. కాలు విరిగినందున అతడు పోలీసులకు దొరికిపోయాడు తప్ప పోలీసులు అతడిని వెతికి పట్టుకుందేమీ లేదు. ఈ రోజు సిపిఎమ్పార్టీ తరపున నేను డిమాండ్చేస్తున్నాను. ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదు. ఇది ఒక ప్లాన్డ్ యాక్టివిటీ...... దీనిని ఎవరు ప్లాన్ చేశారు? ఎవరు దీని వెనకాల ఉన్నారు?

ఈ రోజున హైదరాబాదు నగరంలో కాని పాత నగరంలో కాని తాము తప్ప మరొకరు మాట్లాడకూడదు, తాము తప్ప ఇంకొకరు తిరగకూడదు, తాము ఏమి చెబితే అదే వేదమనే పద్ధతిలో హైదరాబాదు నగరాన్ని కొంతమంది దుండగులు ఈ రకమైన చర్యలకుపాల్పడుతూ హైదరాబాదు నగరం మొత్తం పాడు చేశారు. మీరు ఈ కుట్రను మొత్తం కూడా బయటికి తీయాలి. కొంతమంది పోలీసు అధికారులు అలాంటి వారితో చేతులు కలుపుతున్నారు. మీ పోలీసు అధికారులు అలాంటి వారికి సహకరిస్తున్నారు. కనుకనే హైదరాబాదు నగరంలో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఉ.10.40

ఇక్కడ మేము ఒక రాజకీయం పార్టీనో, ఒక వ్యక్తినో ఏమీ అనడం లేదు. ఈరోజు మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాం . బాగా, బలంగా పని చేస్తున్న సి.పి . ని ప్రభుత్వం మార్చింది. ఆవిధంగా సి.పి. ను మార్చడమే వారికి ఉత్సాహాన్ని కలిగిస్తోంది. మేము ఈ హైదరాబాదు నగరంలో ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందనే పద్ధతిలో వాళ్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఈవిషయంలో కఠినంగా వ్యవహరించి కుట్రదారులెవరో బయటపెట్టాలి, శాసనసభలో చర్చ జరపండి. వాళ్లు ఒక ముఠాగా వుంటూ, ఈ నగరాన్ని పరిపాలించే సంస్కృతిని మనం అనుమతిస్తే, గౌరవనీయులైన వ్యక్తులను కూడా కాపాడలేకపోతే ప్రభుత్వం ఉండీ దండగ అధ్యక్షా ! సియాసత్ పత్రికా ప్రముఖుడైన జావేద్ అలీఖాన్ గారిపై దాడి జరిగితే, ఇంత చేతగాని

పద్ధతిలో ప్రభుత్వం ఉంటే, అది చాలా దుర్మార్గం . కుట్రదారుల విషయాలను బయటపెట్టి ఈసభలో చర్చ పెట్టమని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ జరిగినటువంటి దాడిని గానీ, ఘటనను గానీ ప్రభుత్వం చాలా తీవ్రంగా ఖండిస్తోంది, వ్యక్తిగతంగా నేను కూడా దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు కూడా తెలియజేశారు. ఒక గంటలోపే ఆ విషయాలన్నింటినీ సేకరించడంతోబాటు రాత్రి 11, 12 గంటల ప్రాంతంలో జావేద్ అలీఖాన్‌గారు ప్రత్యక్షంగా వచ్చి నాదగ్గర విజ్ఞప్తి చేశారు, స్వయంగా నేను చూశాను. ఆ తర్వాత ఇద్దరిని స్పాట్‌లో పట్టుకోవడం జరిగింది. ఇప్పటికి ముగ్గురిని అరెస్ట్ చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాం . సిటీలో శాంతిభద్రతలు కాపాడడానికి చాలా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇందులో ఏ కులం గానీ, ఏమతంగానీ, ఏ ముఠా గానీ ఉన్నప్పటికీ, ఇటువంటి చర్యలకు పాల్పడిన ఎడల కఠినంగా వ్యవహరించాలన్నది ప్రభుత్వం యొక్క నిశ్చయం . గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 60, 70 లక్షల జనాభా ఉన్న ఈ సిటీలో irrespective of parties, నిష్పక్షపాతంగా వ్యవహరించడంతోబాటు, వారివారి పెత్తనాలు చెలాయించడానికి, దౌర్జన్యంగా వ్యవహరించడానికి, లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించడానికి, లేక అసాంఘిక లేదా అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఎటువంటి అవకాశాలు ఇవ్వకుండా వుండాలన్నదే ప్రభుత్వ నిశ్చయం . ఆమేరకు మేము గత రాత్రి నుంచీ సమాలోచనలు జరుపుతున్నాం . దీని వెనుక ఏ పార్టీ వున్నా , గ్రూపులున్నా, వ్యక్తులున్నా వారిని అన్వేషించే ప్రయత్నంలో ఉన్నాం . దాడి చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తున్నాం . అందులో ఎటువంటి సంశయం, సంకోచం అవసరం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇటువంటి విషయాలలో ప్రభుత్వం తీసుకునే పటిష్టమైన నిర్ణయాలకు మీ సహకారం కూడా అందించాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Two other press people and one photographer are also attacked. That should also be condemned.

శ్రీ కె. జానారెడ్డి : అక్కడ ఫోటోగ్రాఫర్‌పై జరిగిన దాడి విషయంలో కూడా ఇదే స్థాయిలో ఇంతే తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీన్ని లీనియన్స్‌గా తీసుకుని పెద్ద మనుషులను గానీ, ఇతరులను గానీ ఈ పద్ధతిలో అవమానపరచాలని కొత్త టాక్టిక్స్‌తో ప్రయత్నం చేయాలనే ఆటలు సాగనివ్వమని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ఇది జీవిత ఖైదీలకు సంబంధించిన విషయం . వారి క్షమాభిక్షకు సంబంధించిన విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జీవిత ఖైదీలకు చెందిన కుటుంబాల వారందరూ కూడా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. గతంలో హోం మినిష్టర్‌గారికి కూడా విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 50 యాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో, ఈ స్వర్ణోత్సవాలను దృష్టిలో పెట్టుకుని రిమాండ్ తో కలిపి ఐదు సంవత్సరాల శిక్షా కాలం పూర్తి చేసిన జీవిత ఖైదీలను క్షమాభిక్ష ద్వారా విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో వందల మందికి పైగా యావజ్జీవ కారాగార శిక్ష పడి జైళ్లలో మగ్గుతున్న జీవిత ఖైదీలుగా అనుభవిస్తున్న వారి

దయామయ పరిస్థితిని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో, దీర్ఘకాలిక శిక్ష అనుభవిస్తున్న జీవిత ఖైదీలు, ముఖ్యంగా రిమాండ్‌తో కలిపి ఐదు సంవత్సరాల శిక్షా కాలం పూర్తి చేసిన వారికి, 65 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధ ఖైదీలకు, సత్ప్రవర్తన కలిగివున్న వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలను విడుదల చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వీరి కుటుంబాలన్నీ బజారుపాలవుతున్నాయి. చాలా మంది సత్ప్రవర్తన కలిగి యున్నారు, తమ ప్రవర్తనను మార్చుకున్నారు. వీళ్లందరినీ విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం ఒక ప్రకటన కూడా చేసింది. జనవరి 26, రిపబ్లిక్ డే నాటికే ఇళ్లకు వస్తామని అనేక మంది చాలా ఉత్సాహంగా వున్నారు, అయితే ఎందుకో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. దాని వల్ల ఆ ఖైదీల కుటుంబాల వాళ్లు నిరాశానిస్పృహలకు లోనై తీవ్ర అసంతృప్తి, ఆందోళనలకు గురయ్యారు. అన్ని రాజకీయ పార్టీలకు ఈ విషయానికి సంబంధించి ఉత్తరాలు వస్తున్నాయి. , ప్రభుత్వానికి కూడా అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి. వేరే ఉద్దేశ్యం ఏమీ లేదు. ఎందుకంటే, సత్ప్రవర్తన కలిగి, 65 ఏళ్ల నిండిన, రిమాండ్‌తో కలుపుకుని ఐదు సంవత్సరాల శిక్షా కాలం పూర్తి చేసిన వారికి , మారిన వారి విషయంలో గతంలో ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం జరిగింది. ఇప్పుడు కూడా అదే మాదరిగా , క్షమాభిక్ష పెట్టడానికి ఈ సెషన్‌లోనే ఈ శాసనసభలో ప్రకటించాలని కోరుతున్నాను. జనవరి 26 నాడే ప్రకటిస్తామన్నారు, ప్రకటించలేదు. కాబట్టి ఇప్పుడైనా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇప్పటికే చాలా ప్రాసెస్ చేసిన సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు . ఇది కేవలం సామాజిక సమస్య, ఇతర పార్టీల పెద్దలతో సంప్రదించి, సలహాలు తీసుకోవాలనే ఆలోచనతో కొంత పెండింగులో వుంది. గౌరవ సభ్యులు తమ విజ్ఞాపనలను అందజేశామన్నారు. అయితే అది నాకు అందలేదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : స్వయంగా సిఎం గారికి ఇచ్చాం .

శ్రీ కె. జానారెడ్డి : నాకు ఒక కాపీ అందజేయండి. ఒకవేళ మీరు ఇచ్చి వున్నా, ఇప్పుడు మీరందరూ ప్రత్యక్షంగా చూస్తున్నారు, వీళ్లందరూ కోరితే వెంటనే ప్రాసెస్ చేయడానికి ఏర్పాట్లు చేస్తాం .

جناب محمد معظم خان۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ گرما کا موسم آرہا ہے۔ شہر حیدر آباد میں پانی کی تکلیف ہونے والی ہے ۔ میں حکومت کے ذریعہ حکومت کو یہ بتلانا چاہتا ہوں کہ شہر حیدر آباد کو پانی سربراہ کرنے کیلئے 260 MGD. پانی کی ضرورت ہے 231 MGD. پانی سربراہ کرنے کا حیدر آباد میٹرو واٹر ورکس اینڈ سیوریج بورڈ کی جانب سے اعلان کیا جارہا ہے لیکن صرف 200 MGD. ہی پانی سربراہ کیا جارہا ہے۔ مارچ کا مہینہ شروع ہو گیا ہے Hyderabad Metro Water Works and Sewerage Board کے حساب سے بھی مزید 30 ایم۔جی۔ڈی۔ کی ضرورت ہے۔ شہر حیدر آباد کیلئے پانی مختلف آبی ذخائروں سے حاصل کرنے کی تفصیلات اس طرح بتلائی جارہی ہیں ۔ ۔ ۔

| | | | |
|---|---|---|---|
| 1) | Krishna Phase -I | سے | 90 MGD. |
| 2) | Singur Phase - III & IV | سے | 75 MGD. |
| 3) | Manjira - II | سے | 45 MGD. |
| 4) | Himayath Sagar & Osman Sagar | سے | 21 MGD. |
| | | جملہ : | 231 MGD. |

حیدر آباد کو HMWV&SB کی جانب سے صرف 200 MGD. ہی پانی ہی سربراہ کے جارہا ہے جبکہ شہر حیدر آباد کی آبادی ساٹھ لاکھ سے بھی زیادہ ہو چکی ہے ۔ ایک دن کے وقفے سے صرف دو گھنٹے پانی سربراہ کیا جارہا ہے جس کے لئے 356 MGD. پانی کی ضرورت ہے۔ چیف منسٹر صاحب نے شہر حیدر آباد میں 24 گھنٹے پانی سربراہ کرنے کا بارہا اعلان کر رہے ہیں۔ اگر 24 گھنٹے پانی شہر حیدر آباد کو سربراہ کیا جائے تو 500 MGD. پانی کی ضرورت پڑے گی۔ پانی کی قلت کے سبب عوام کو کافی تکلیف ہو رہی ہے ۔ میں حکومت کو یہ بتلانا چاہتا ہوں کہ شہر حیدر آباد میں 250 Un Served Areas ہیں جبکہ صرف Old City میں 100 سے زیادہ Un Served Areas ہیں۔ شہر حیدر آباد میں Submerssible Pump کے ذریعہ بورویل سے جو پانی حاصل کیا جاتا ہے اُس کی الکٹرسٹی بل ادا نہ کرنے پر اُس کے کنکشنس منقطع کر دیئے گئے ہیں جس کی وجہ سے عوام کو کافی مشکلات ہو رہی ہیں۔ مارچ کا تقریباً آدھا مہینہ بھی گزر چکا ہے اور وزیر بلدی نظم ونسق نے ایک میٹنگ بھی طلب نہیں کی ۔ نظام کے زمانے میں جو Pipe Lane بچھائی گئی تھی وہ کافی پرانی ہونے کی وجہ سے پانی رستے ہوئے پولیوشن پیدا ہو رہا ہے اور حیدر آباد اور سکندر آباد کی اِن Pipe Lanes کو تبدیل کرنے کی اشد ضرورت ہے ۔ ٹینکرس کے ذریعہ بھی پانی سربراہ کیا جائے کیونکہ شہر حیدر آباد میں پانی کی شدید تکلیف ہو رہی ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس تعلق سے فوری ایک میٹنگ طلب کرنے کے لئے وزیر بلدیہ کی ہدایت دیں۔

ఉ.10 .50

MR. SPEAKER : You made your point . Now the Minister will respond.

శ్రీ కోనేరు రంగారావుః గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI : Sir, there is lot of pollution problem. Many people have been admitted in Hospital. My humble submission is to call for a meeting of City MLAs.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా ఒవైసీ గారు చెప్పినట్లు ఈ సమస్యల మీద గౌరవసభ్యులతో కూడిన అధికారులతో కలిపి ఒక మీటింగు అరేంజ్ చేసి విషయాలన్నీ చర్చిస్తాము.

SRI AKBARUDDIN OWAISI : This is the third time they are saying that they will call for a meeting. For the Ration Cards also the Minister said he would call for a meeting. For Civil Supplies also, the Minister said he would call for a meeting. Atleast in this Session he should convene a meeting Sir.

MR. SPEAKER : Owaisi saab, the Minister has assured the House that he will convene the Meeting. We will ensure that the meeting will be convened. Don't worry. The Minister will convene the meeting as per the convenience of the Minister and other Members.

శ్రీ ఎల్. రాజారావుః అధ్యక్షా, పాడేరు ఐటిడిఎ పరిధిలో పది సంవత్సరాలుగా ఎ.ఓ. పోస్టు, రెండు సంవత్సరాలుగా డిటిడబ్ల్యు పోస్టు, ఎనిమిది నెలలుగా డిఇఓ పోస్టు, ఎపిడి పోస్టు ఖాళీగా ఉన్నాయి. నా నియోజక వర్గంలోని మూడు మండలాలలో ఎమ్‌పిడిఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాడేరులో సిహెచ్‌సి డిసిహెచ్‌సి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారులు లేకపోతే డెవలప్‌మెంట్ అనేది సాధ్యం కాదు. అందువల్ల చాలా నష్టం జరుగుతుంది. ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పక పరిశీలిస్తాను.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్)ః అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో అటవిక , గిరిజన తెగలకు చెందిన 50 లక్షల మంది వాల్మీకి బోయలు ఎలాంటి కులవృత్తి లేక ఆర్థికంగా, సామాజికంగా, విద్యా ఉద్యోగపరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు. వీరిలో మూడు శాతం మంది విద్యావంతులు ఉన్నారు. ఐదు శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయి. వారు వ్యవసాయ కూలీలుగా, కర్షకులుగా, దుర్భర స్థితిలో బ్రతుకుతున్నారు. 1951లో వాల్మీకి బోయలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ జాబితాలో చేర్చింది. కాని ఆంధ్ర రాష్ట్రంలో ప్రాంతీయ విభేధాలతో వారిని రెండు వర్గాలుగా విభజించి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌గా చేర్చారు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో వారిని బిసి-ఎ క్రింద 1968లో జి.ఓ. నెం 1520 ద్వారా చేర్చారు. అందువల్ల వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. వీరికి కులవృత్తి లేకపోవడం వల్ల తోచిన వృత్తుల పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారు.

వడ్డెర కులస్థులకు ప్రత్యేకంగా డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. ఆ విధంగా వీరికి కూడా ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ఉన్న వారికి ఎస్‌టిలుగా గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పక వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః అధ్యక్షా, ఇది ఇంధన శాఖకు సంబంధించినది. 2003 నుండి నేటి వరకు గుంటూరు జిల్లా పిడుగురాళ్లలోని 49 సున్నపు బట్టీలకు సింగరేణి కాలరీస్ నుండి ప్రతి నెల 12 వేల మెట్రిక్‌టన్స్ కోల్‌ను తరలిస్తున్నారు. ఆ సున్నపు బట్టీలకు పర్మిట్స్ ఇస్తూ కొంతమంది అధికారులు, దళారులు పర్మిట్ హోల్డర్సుతో కుమ్మక్కై మెట్రిక్ టన్నుకు రు.350లు ఎక్స్‌ట్రాగా బ్లాక్‌లో కొనుగోలు చేసుకొని ఆ యొక్క బొగ్గును, పైన తెలిపిన 49 సున్నపు బట్టీలకు పనికిరాని కోల్‌ను సప్లై చేస్తున్నారు. 49 సున్నపు బట్టీలకు పర్మిట్స్ ఇస్తున్నారు. పిడుగు రాళ్ల వరకు పోతున్న లారీలకు సంబంధించి పర్మిట్ నెంబర్సు ఏమి ఉన్నాయి? మధ్యమధ్యలో అనేక గేట్ పాసులకు సంబంధించిన వివరాలున్నాయా? వాడినా, వాడకపోయినా సున్నపుబట్టీలకు అవసరం లేని ఈ బొగ్గును ఎందుకు అలాట్ చేస్తున్నారు? ఈ బొగ్గు ద్వారా కరెంట్ ఉత్పత్తి పెంచవచ్చు. సిమెంట్ ఫ్యాక్టరీలకు ఈ బొగ్గును చేరవేస్తే సిమెంట్ ఉత్పత్తి పెరిగి ఇందిరమ్మ గ్రామాలలో ఇళ్లు కడుతున్న వారికి సిమెంట్ కొరత తీర్చే విధంగా చేయగలుగుతాము. ప్రభుత్వం దగ్గర ఇంకా 100 సున్నపు బట్టీలకు పర్మిషన్ ఇవ్వాలని రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. ఎంక్వైరీ చేయించి తగు చర్యలు తీసుకుంటాము.

ఉ.11.00

శ్రీ యం. రాజశేఖర్ (చిలకలూరిపేట) : అధ్యక్షా, చిలకలూరిపేట – నరసరావుపేట ఆర్ అండ్ బి రోడ్డులో కుప్పగంజి వాగుపై వున్నటువంటి బ్రిడ్జ్ చాలా పాతదై పోయింది. రవాణా ప్రమాదకరమైనటువంటి పరిస్థితిలో వుంది. దాని మీద ప్రతిరోజూ నెంబర్ ఆఫ్ వెహికల్స్ వెళుతున్నాయి. అది చాలా నారోగా వుండడం వలన, రిపేర్లు వచ్చి వుండడం వల్ల ఇప్పటికే చాలా వెహికల్స్ ఆ వాగులో పడడం జరిగింది. ఈ విషయాన్ని నేను సంబంధింత డిపార్టుమెంట్ దృష్టికి తీసుకువచ్చినా, ఇప్పటికీ కూడా ఆ బ్రిడ్జ్ నిర్మాణాన్ని చేపట్టలేదు. కాబట్టి అక్కడ ప్రమాదాలను నివారించడానికి అది ప్రధానమైన రహదారి కాబట్టి వెంటనే బ్రిడ్జ్ నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు : నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ పి. విశ్వరూప్ (ముమ్మిడివరం) : అధ్యక్షా, నేను మాట్లాడే అంశం కొబ్బరి మద్దతు ధరకు సంబంధించినది. ఉభయ గోదావరి జిల్లాలలో ప్రధాన పంట అయినటువంటి కొబ్బరికి గత మూడు నెలలుగా మద్దతు ధర లేక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కనీస

మద్దతు ధర అంటే దాదాపు 1500 రూపాయలకు ఈనాడు కొబ్బరి ధర వుంది. గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమిటంటే నాఫెడ్ అధికారితో మాట్లాడి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ కొబ్బరికి మద్దతు ధర లేదని, మార్కెట్‌కి వచ్చి దానిని ఎవరూ కొనుగోలు చేసే వారు లేరనే విషయం చెప్పారు. ఈ విషయం మా దృష్టికి, ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఇప్పటికే నాఫెడ్ అధికారులతో ప్రభుత్వం మాట్లాడడం జరిగింది. నాఫెడ్ ద్వారా కొబ్బరిని కొనే ప్రయత్నాలు చేస్తున్నాము. త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాము.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి (కోవూరు): అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మంత్రి గారికి సంబంధించినది. నా నియోజక వర్గములో కామాక్షి, మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం వుంది. ఇది పవిత్ర పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రానికి వెంకటేశ్వర పురం దగ్గర ఆర్‌ఓబి.,లో మూడు కోట్ల రూపాయల మిగులు నిధులు వున్నాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ అనుమతితో మే నెలలో గౌరవ ముఖ్యమంత్రి డా.వై. యస్. రాజశేఖరరెడ్డి గారు మా నియోజకవర్గములో పల్లెబాట కార్యక్రమానికి విచ్చేసినప్పుడు వారి చేతుల మీదుగా శంఖుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. శంఖుస్థాపన కార్యక్రమం జరిగిన తరువాత ప్రభుత్వం దానికి టెండర్లు నిర్వహించింది. ప్రభుత్వం దానికి అనుమతి కూడా ఇవ్వడం జరిగింది. ఈ పరిస్థితులలో దురదృష్టవశాత్తూ ప్రభుత్వం నుండి పనులు ఆపమని, ఆర్ అండ్ బి శాఖ వారు దానికి అబ్జెక్షన్ పెట్టి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేసినటువంటి ఈ రోడ్డును ఆపడానికి కారణాలు ఏమిటి? ఇతరత్రా ప్రాబ్లమ్స్ ఏమైనా వున్నాయా? వుంటే అబ్జెక్షన్స్‌ను తొలగించి, ఇతర నిధుల నుండి అయినా సరే ఈ యొక్క రోడ్డుకు నిధులను మంజూరు చేసి త్వరితగతిన చేపట్టవలసిన అవసరమున్నది. ముఖ్యమంత్రి గారు వచ్చి రాజీవ్ పల్లెబాట కార్యక్రమంలో శంఖుస్థాపన చేసిన విషయాన్ని గురించి నిత్యం దిన పత్రికలు ఘోషిస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేసినటువంటి రోడ్డుకు ఇంతవరకూ మోక్షం కలుగలేదని ఎన్నో చర్చకు వస్తున్నాయి. తమ ద్వారా మంత్రి గారికి చెప్పేదేమిటంటే ఇమ్మీడియెట్‌గా దానికి సంబంధించిన అబ్జెక్షన్స్‌ను తొలగించి, ఏ నిధుల నుండి మీరు దానిని పూర్తి చేస్తారో చేయమని చెప్పి, వెంటనే పూర్తి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సమస్య పరిష్కారం చేస్తాము.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2007, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

SRI KANNA LAKSHMINARAYANA : Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment ) Bill, 2007 "

MR.SPEAKER: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment ) Bill, 2007".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 2. 2007, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMINARAYANA : Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment ) Bill, 2007".

MR.SPEAKER: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment ) Bill, 2007".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 3. 2007, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI PINNAMANENI VENKATESHWARA RAO : Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment ) Bill, 2007 ".

MR.SPEAKER: Motion moved. The question is

" That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment ) Bill, 2007 ".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) -పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **X (10)** - - హోం పాలన

అభ్యర్థన నెం. **VIII (8)** - రవాణా పాలన

అభ్యర్థన నెం. **V (5) -** రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సహాయం

అభ్యర్థన నెం. **VI (6)** - ఆబ్కారీ పాలన

అభ్యర్థన నెం. **VII (7)** -- వాణిజ్య పన్నుల నిర్వహణ

(ప్రతిపాదించబడినవి)

Sri K.JANA REDDY : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs. 2108,11,27,000/- under Demand No. X (10) - Home Administration."

SRI KANNA LAKSHMINARAYANA : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.73,35,07,000/- under Demand No. VIII (8) - Transport Administration."

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Minister for Revenue, Relief, Rehabilitation and Youth Services) : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1088,32,64,000/- under Demand No. V (5) - Revenue Registration and Relief."

SRI KONATHALA RAMAKRISHNA : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.198,97,98,000/- under Demand No. VI (6) - Excise Administration."

SRI KONATHALA RAMAKRISHNA : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.269,65,37,000/- under Demand No. VII (7) - Commercial Taxes Administration."

MR.SPEAKER : Demands moved. Cut motions from 516 - 648 are deemed to have been moved.

# జీరో అవర్

## (కొనసాగింపు)

శ్రీ ఎ. గోవింద నాయక్ : అధ్యక్షా, మధిర నియోజక వర్గం బోనకల్లు మండలం, బోనకల్లు బ్రాంచ్ కెనాల్, మధిర బ్రాంచ్ కెనాల్ నాగార్జునసాగర్ టేలెండ్‌లో సెకండ్ జోన్‌లో వున్నాయి. ఈ రెండు కాలువల క్రింద సాగర్‌కు రెండు నెలలుగా ఒక చుక్క నీరు కూడా ఇవ్వలేదు. అది టేలెండ్ ల్యాండ్‌కు సంబంధించినటువంటిది. వ్యవసాయ మంత్రి గారు ఇక్కడ వున్నారు, చాలా సంతోషం. దీనికి నలభై టన్నుల విత్తనాలు సబ్సిడీ మీద కావాలంటే వ్యవసాయ మంత్రి గారు ఇచ్చారు. ఈ నలభై టన్నులు వేసినటువంటి బిబిసి., క్రింద 500 ఎకరాలు ఇప్పుడు రబ్బీలో ఎండిపోయింది. ఇంతకుముందు ఖరీఫ్‌లో కూడా 500 ఎకరాలు ఎండిపోయింది. నేను ఎన్నిసార్లు నీళ్లు అడుగుతున్నా కూడా, ఆఖరుకి కలెక్టరు గారు కూడా మూడుసార్లు చెప్పారు. ఇప్పటికీ ఒక్క తడికి కూడా రెండు నెలల నుండి ఇవ్వలేదు. ఇప్పటికి 500 ఎకరాలు ఎండిపోయింది, మిగతాది కూడా ఎండిపోతుంది. దీనికి నష్టపరిహారం విచారణ జరపాలి. వ్యవసాయ మంత్రి గారు నష్టపరిహారం విచారణ జరపాలి. 25వ తారీఖు ఖమ్మం జిల్లా వస్తున్నారు, దీని లోపల ఈ 500 ఎకరాలు ఎండిపోయిన ప్రమాదాన్ని విచారణ జరపాలి. వెంటనే నీళ్లు ఇవ్వకపోతే మిగతాది కూడా ఎండిపోతుంది. వారు ఇచ్చిన విత్తనాలు అన్నీకూడా మొత్తం ఎండిపోయే ప్రమాదం వుంది. తక్షణమే నీళ్లు ఇవ్వాలి. వారు విచారణ జరపాలి. నష్టపరిహారం ఇవ్వాలి. మధిర బ్రాంచ్ కెనాల్‌లో కూడా నిదానపురం మేజర్, బోనకల్లు ఈ రెండు కాలువలకు తక్షణమే నీళ్లు ఇవ్వకపోతే పెద్దయెత్తున నష్టం జరిగే అవకాశం వుంది.

ఉ. 11.10

వ్యవసాయ శాఖమంత్రి గారున్నారు, నీటిపారుదల శాఖ మంత్రి గారు లేరు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నీళ్లు ఈరోజు నుండి ఇవ్వకపోతే మరికొంత ఎండిపోయే ప్రమాదం ఉందని వారికి నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సార్, గౌరవసభ్యులు చెప్పినటువంటి విషయాన్ని సంబంధిత శాఖ మంత్రి గారితో చెబుతాను. ఎనీవే, డీటెయిల్స్ నాకిస్తే అధికారులతో వివరాలు తెప్పించుకొని దానికి కావలసిన పరిష్కార మార్గాలను తెలియజేస్తాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో పోలీసు సిబ్బందికి ఎనిమిది నెలల క్రింద టి.ఎ, డి.ఎలు పెంచారు. క్రిస్టమస్‌కి ఇస్తామని, సంక్రాంతికి ఇస్తామని, ఉగాదికి ఇస్తామని అంటున్నారు. ఇంతవరకూ టి.ఎ, డి.ఎలు ఇవ్వలేదు. మనకు కాపలా కాసే గన్‌మ్యాన్లకు టి.ఎ, డి.ఎలు పెంచి ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా అన్యాయం. పి.ఆర్.సి ప్రకారం టి.ఎ, డి.ఎ లు, అరవై రూపాయల నుండి వంద రూపాయలు పెంచారు. వంద రూపాయలు ఇమ్మీడియేట్‌గా ఇవ్వాలని పోలీసు శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. వాళ్లకు పెట్రోల్ అలవెన్సు ఇచ్చేవారు. ముఖ్యమంత్రి గారు సెకిల్ అలవెన్సుని పెట్రోల్ అలవెన్సుగా మార్చారు. దానిని రెండు వందల రూపాయలు చేసారు. ఆ రెండు వందల రూపాయలను ఈసారి జీతంతో కలిపి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. పది సంవత్సరాలకు పైబడిన సర్వీసు ఉన్నవారికి సీనియర్లుగా ఇంక్రిమెంట్లు ఇస్తామన్నారు, అది

ఇవ్వలేదు. వారికి న్యాయం చెయ్యాలని కోరుతున్నాము. అదే విధంగా రెండు జతల డ్రస్సులు ఇస్తామని గవర్నమెంట్ ఒప్పుకున్నది, ఒకటే జత ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడే హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన డిమాండ్స్ మంత్రి గారు మూవ్ చేసారు. మంత్రి గారు చెబుతారులేండి.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వెంటనే పరిష్కరిస్తాము.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, .........

మిస్టర్ స్పీకర్ : మార్కెటింగ్ మినిస్టర్ గారు ! మీ అనుమానం ఏమిటి?

శ్రీ బొత్సా సత్యనారాయణ : నా అనుమానం ఏమి లేదు సార్. నర్సింహారెడ్డి గారు ఏది మాట్లాడినా తెలంగాణాకు సంబంధించి మాట్లాడుతారు. ఈ విషయాన్ని రాష్ట్రం మొత్తానికి వర్తించేలా చూడాలని చెబుతున్నారా లేక ఓన్లీ తెలంగాణా వారికే కావాలని కోరుకుంటున్నారా అనే చిన్న అనుమానం నాకు ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఈ ఇష్యూలో రాష్ట్రవ్యాప్తంగా ఉండాలని వారు అన్నారు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : మేము ఫస్ట్ మానవతావాదులం. అందుకొరకు ఆరు సంవత్సరాల నుండి ఆంధ్రా సోదరులను ఒక్కరినీ కూడా వేలు పెట్టి చూపించలేదు. మనం అధికారికంగా విడిపోదాం, అన్నదమ్ములుగా కలిసి ఉందాము.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను ఆంధ్రప్రదేశ్ హోం మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి వర్తిస్తుందనేది గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి.

శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం) : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో చెరుకు పంట పూర్తిగా ఎండిపోయింది. మాకు రెండు షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. కటింగ్ ఆర్డర్స్ ఇవ్వక చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా విజయరామగజపతి షుగర్ ఫ్యాక్టరీ లో కటింగ్ ఆర్డర్స్ ఇవ్వక రైతులు పొలాలలోనే మంట పెట్టుకునే పరిస్థితి ఉంది. అప్పుడే సంవత్సరంనర అయ్యింది. ఇప్పటివరకూ ఇవ్వలేదు. త్వరితగతిన కటింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ సంవత్సరం రైతులు ఎక్కువగా షుగర్‌కేన్ వెయ్యడం జరిగింది. ధర కూడా ప్రోత్సాహకరంగా ఉందని వారు వెయ్యడం జరిగింది. ప్రభుత్వం ఈరోజు సమావేశం ఏర్పాటు చేస్తుంది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Thank you, now, tea break for 10 minutes.

(The House then adjourned at 11.13 AM for Tea Break)

(The House re-assembled at 11.35 a.m. after Tea-Break)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the 44th Annual Administration Report of Andhra Pradesh State Road Transport Corporation for the year 2003-2004, as required under Section 35(3) of the Road Transport Corporations Act, 1950.

MR.SPEAKER: Now we will take up Calling Attention Matters. There are two Calling Attentions listed, one for the Minister for Municipal Administration and Urban Development and the other for Minister for School Education.

## 74వ నియమము క్రింద ప్రభుత్వము దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము

### 1. " ప్రకాశం జిల్లా కందుకూరు మునిసిపాలిటీలో ప్రభుత్వ భూములలో ఉన్న అనధీకృత నిర్మాణాలను క్రమబద్ధీకరించుట " ను గురించి

శ్రీ కోనేరు రంగారావు:- అధ్యక్షా, ఇది నా సబ్జెక్ట్ కాదు. కానీ రిపీటెడ్‌గా నాకే వచ్చింది కాబట్టి నేను ఆన్సర్ చేస్తున్నాను.

కందుకూరు పట్టణం, సర్వే నెం.874 లోని 146 చదరపు గజాల భూమిని శ్రీ కె. బాలయ్య, శ్రీ చినబాల *య్యలకు కేటాయించడమయింది. కందుకూరు పట్టణం, సర్వే నెం. 874 లోని 363.6 చదరపు గజాల (7 1/2 సెంట్లు) భూమిని కందుకూరు పట్టణంలోని శ్రీమతి టి. లక్ష్మీరాజ్యం, శ్రీమతి జి. భారతి,శ్రీమతి యు. ఉషారాణి లకు కేటాయించడమయింది. అదే విధంగా కందుకూరు పట్టణం సర్వే నెం.865/1, ఎ1ఎ2ఎ1 లోని 288 చదరపు గజాల భూమిని శ్రీమతి కె. భారతి, శ్రీమతి కె. కొండమ్మ లకు కేటాయించడమయినది. తదనంతరం, కేటాయింపుదారులు పట్టా గ్రాంటు నిబంధనలను ఉల్లంఘించారు. నిర్ణీత కాలం లోపల తమకు తాము గృహాలను నిర్మించుకోలేదు. గ్రాంటు నిబంధనలకు ఉల్లంఘిస్తూ, వారు రిజిస్టరు విక్రయపత్రం ద్వారా, ఆ భూమిని ఇతయలకు విక్రయించారు. 1977, ఆంధ్రప్రదేశ్ కేటాయింపు భూముల (పిఒటి) చట్టంలోని 3 (3) విభాగం ప్రకారం, పైన పేర్కొన్న లావాదేవీలు చెల్లనేరవు. అందువల్ల రెమిన్యూ శాఖ సంబంధితులకు నోటీసు లను జారీ చేసి, భూమిని తిరిగి స్వాధీనం చేసుకొంది. ఆ విషయం మీద పైన పేర్కొన్న భూముల కొనుగోలు దారులు నెం.22169/04, 21944/2004, 21242/ 2004 రిటుపిటీషన్ల ద్వారా గౌరవ హైకోర్టును ఆశ్ర యించారు. " కందుకూరు లోని మండల రెవిన్యూ అధికారి జారీ చేసిన ఆక్షేపణ ఉత్తరువును సవాలు చేస్తూ, కందుకూరు లోని సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి సమక్షంలో అప్పీలును దాఖలు చేసుకోవడానికి పిటీష*

*నర్లు హక్కు కలిగి ఉంటారని" గౌరవ హైకోర్టు ఆదేశాన్ని జారీ చేసింది. సదరు ఉత్తరువులను పురస్కరించు కొని, కందుకూరు పట్టణంలోని సర్వే నెం.874 లోని భూమికి సంబంధం,* కొనుగోలుదార్లు దాఖలు చేసిన అప్పీళ్లను, కందుకూరులోని మండల రెవిన్యూ అధికారి, కేటాయింపు భూములను సక్రమంగానే తిరిగి స్వాధీనం చేసుకొన్నారని అభిప్రాయపడుతూ, 12.7.2005 తేదీన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ తీర్పు ఇచ్చారు. అయితే, కందుకూరు పట్టణం సర్వే నెం.865/1 ఎ1ఎ2ఎ1 లోని భూమి కొనుగోలుదారులు అప్పీలును దాఖలు చేయకుండా, మార్కెటు విలువపై భూమిని కేటాయించవలసిందిగా విజ్ఞాపనను దాఖలు చేశారు. ఈ విషయాన్ని రెవిన్యూ శాఖ పరిశీలించడం జరుగుతున్నది. పైన పేర్కొన భూముల కొనుగోలుదారులు భవనాలను నిర్మించారు. నియమావళి ప్రకారం సదరు నిర్మాణాలన్నింటిపైన చర్య తీసుకోవడమవుతుంది.
ఉ.11.40

శ్రీ ఎం .మహీధర్‌రెడ్డి (కందుకూరు)ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ఈ ప్రశ్న నాకు సంబంధించింది కాదు. కానీ ఈ ప్రశ్నను తిరిగి నా శాఖకు కేటాయించారు. వాస్తవంగా ఇది రెవిన్యూ శాఖకు సంబంధించినదని చెప్పారు. అధ్యక్షా, ఈ ప్రశ్నను పోస్ట్ చేసినప్పుడు సమాధానం తెలుగులో ఒక విధంగా, ఇంగ్లీషులో మరొక విధంగా ఇవ్వడం జరిగింది. తెలుగులో ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ భూములలో ఉన్న అనధీకృత నిర్మాణాలను క్రమబద్ధీకరించుట అన్నారు. కానీ ఇంగ్లీష్‌లో Unauthorised constructions on Government lands in Kandukur Municipality అన్నారు. కానీ క్రమబద్ధీకరణ గురించి ట్రాన్స్‌లేషన్‌లో ఎక్కడా చూపించలేదు. అయితే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు అయినా దీనిని అర్థం చేసుకొని వారి శాఖాధికారులను అప్రమత్తం చేయాలని నేను మీద్వారా కోరుతున్నాను. 1927వ సంవత్సరంలో బ్రిటిష్‌వారు పూర్వం పంచాయితీగా ఉన్న కందుకూరులో వర్షపు నీరు పోవడానికి ఎకరా 25 సెంట్ల భూమిని ప్రైవేట్ వ్యక్తులనుంచి కొనుగోలు చేసి అ భూమిలోనుంచి వర్షపు నీరు పోవడానికి ఏర్పాటుచేశారు. అయితే ఆ భూమికి విపరీతమైన ధరలు వచ్చి ఇప్పుడు సుమారు ఎకరా కోటి రూపాయల పైచిలుకు పలుకుతుంటే ఆ స్థలంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ కట్టడాలు నిర్మించి, షోరూములు ఏర్పాటుచేసుకుంటే తత్సంబంధిత మునిసిపల్ అధికారులు ఏవిధమైన విచారణ లేకుండా వాటన్నింటికి అనుమతులిచ్చి , అక్రమ కట్టడాలను ప్రోత్సహించిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

రెండవది కందుకూరు మున్సిపాలిటీకి సంబంధించి గతంలో అనగా 2000వ సంవత్సరంలో జరిగిన అవకతవకలను రూపుమాపేందుకు మొత్తం రికార్డులను అర్థరాత్రి తగులపెట్టింది వాస్తవం కాదా? ఆ విషయాన్ని నిగ్గు తేల్చేందుకు నియమించిన దర్యాప్తు సంఘం ఇంతవరకు కూడా ఎలాంటి ఫలితాన్ని చూపించలేదు. ఆ విషయంలో దర్యాప్తు వివరాలు ఏమిటని, ఆ దర్యాప్తు ఎంతవరకు వచ్చిందని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

( డా.జి.కుతూహలమ్మ అధ్యక్ష స్థానాన్ని అధిష్టించారు)

అలాగే కందుకూరులో మంచి విలువైన భూమిని తాత్కాలికంగా లారీ స్టాండ్ ఏర్పాటుచేయడం కోసం ఇవ్వడం జరిగింది. కానీ ఈ రోజు ఆ స్థలానికి దగ్గరున్న కుంటను పూడ్చి లారీ స్టాండ్‌కోసం కేటాయించిన దానికన్నా ఎక్కువ విస్తీర్ణాన్ని ఆక్రమించి ఆ రోడ్డులో రోజూ కూరగాయల మార్కెటుకు వెళ్లే సాధారణ ప్రజానీకానికి ఇబ్బంది కలిగించే విధంగా అక్కడ నిర్మాణాలు జరుగుతున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అలాగే మునిసిపాలిటీకి ఆదాయం సమకూరడానికి విలువైన భూములలో ఇప్పుడు అక్రమ

నిర్మాణాలు జరుగుతుంటే ఆ భూములు ఎవరికి సంబంధించినవో మున్సిపల్ శాఖాధికారులు చూడకుండా అన్నింటికీ అనుమతులిచ్చారు. మునిసిపల్ అనుమతులు లేకుండా కూడా నిర్మాణాలు జరుగుతున్న భవనాలు కందుకూరు పట్టణంలో చాలా ఉన్నాయి. వీటి మీద ఈ రోజువరకు ఎలాంటి చర్య తీసుకున్న దాఖలాలు లేవు. సుమారు పదిహేను కోట్ల రూపాయల విలువైన భూమిలో ఈ విధమైన అక్రమ కట్టడాలు ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లాయి. ప్రభుత్వానికి సంబంధించిన ఈ భూములను మేం వెనక్కి తీసుకున్నామని మంత్రిగారు ఇక్కడ చెబుతున్నారు. కానీ అక్కడ భూములేమీ లేవు. అక్కడ పూర్తి స్థాయిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి, లేకపోతే రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లున్నాయి. వీటన్నింటిని వెనక్కి తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? వాటిని ఎలా వెనక్కు తీసుకోగలుగుతారు. ఈ భవనాలు క్రమబద్ధీకరించడానికి మీకు అర్జీ పెట్టుకొన్నచో మీరు వాటిని క్రమబద్ధీకరించే ఆలోచన చేస్తున్నారా అనే విషయాలను చెప్పవలసిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, కందుకూరు మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలను పరిశీలించి, విచారణ చేయడానికి నెల్లూరు ఎస్‌ఈ గారిని దర్యాప్తు అధికారిగా నియమించి, సమగ్రమైన నివేదిక సమర్పించవలసిందిగా వారిని ఆదేశించడం జరిగింది. మన గౌరవసభ్యులు శ్రీ మహీధర్‌రెడ్డిగారు చెప్పిన దానిలో వాస్తవం లేదని నేను అనడం లేదు. నూటికి నూరు పాళ్లు వాస్తవం కావచ్చు. ఆ విషయాలు మా నోటీసుకు వచ్చిన తరువాత సమగ్రరగా దర్యాప్తు చేసి సమగ్రమైన నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించడం జరిగింది. జీవో ఎమ్మెస్ నం . 1105, 1106 ప్రకారం ఈ విషయాలను దర్యాప్తు చేయడానికి అధికారిని నియమించడం జరిగింది. వారి నుంచి రిపోర్టు రాగానే తప్పకుండా తగిన చర్యలు తీసుకొంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం .మహీధర్‌రెడ్డిః అధ్యక్షా, 2000వ సంవత్సరంలో రికార్డులు తగులపెట్టిన విషయంలో దర్యాప్తు చేయడానికి ఒక కమిటీని వేశారు. దర్యాప్తు కమిటీని ఎప్పుడు నియమించారు? ఎప్పటి నుంచి దర్యాప్తు చేస్తున్నారు? ఆ దర్యాప్తు ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? దర్యాప్తు అధికారులను ఎప్పటిలోగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు? జీవో నం .1105, 1106 రికార్డులు తగులపెట్టిన విషయానికి సంబంధించింది కాదు. వాటి మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు? కందుకూరు పట్టణం చిన్న మునిసిపాలిటీ. ఇటువంటి చిన్న మునిసిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని రోజులు వనరులు సమకూరుస్తుంది. నిధులు సమకూర్చే ఆలోచన ఈ రోజు ప్రభుత్వాలకు లేదు. మునిసిపాలిటిలు స్వయంసమృద్ధిగా ఉండాలంటే మునిసిపాలిటీలోని ముఖ్యమైన ప్రాంతాలలోని స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు కానీ, ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లో నిర్మించే ఆలోచన చేసి వాటిని స్వయంసమృద్ధిగా తయారుచేయాల్సింది పోయి వాటినన్నింటినీ వెనక్కు తీసుకుంటాము, వెనక్కి తీసుకోడానికి చర్యలు తీసుకొంటామని చెప్పారు కానీ అక్కడ భూములు లేవు. భవనాలు ఉన్నాయి. వీటిని క్రమబద్ధీకరించే ఆలోచన మీకు ఉందా? లేకపోతే ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఆ విషయాలు చెప్పాల్సిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఆ స్థలాల్లో భవనాలున్నాయని నేను నా సమాధానంలోనే చెప్పాను. అవి మా నోటీసుకు వచ్చిన తరువాత అక్టోబర్ 2006వ సంవత్సరంలో సమగ్రంగా దర్యాప్తు చేయమని ఎస్‌ఈని ఆదేశించడం జరిగింది. కావున వారి దర్యాప్తు జరగాలి. ప్రభుత్వ భూముల్లో మున్సిపాలిటీ నుంచి భవనాల నిర్మాణంకోసం అనుమతులు ఇవ్వకూడదు. అటువంటి వాటిలో నిర్మాణాలకు సాధారణంగా ఎవరూ

అనుమతులివ్వరు. కానీ అనుమతి కోరిన వారికి ప్రభుత్వమిచ్చిన రిజిస్టర్ అయిన పట్టాలు, అవసరమైన పత్రాలు ఉంటే, వారి దగ్గర లింక్ డాక్యుమెంట్ ఉందా, లేక వేరే డాక్యుమెంట్ ఉందా అని చూడరు. వచ్చిన అథారిటేటివ్ డాక్యుమెంట్‌ను మాత్రమే చూసి అనుమతులిస్తుంటారు. వీటిమీద సమగ్రమైన దర్యాప్తు చేయడంకోసం ఆ బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. వారినుంచి రిపోర్టు వచ్చిన వెంటనే చాలా పర్టిక్యులర్‌గా బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ దర్యాప్తు కమిటీలో ఎస్ఈతోబాటు మరికొందరు అధికారులను కూడా సభ్యులుగా నియమించడం జరిగింది. వారినుంచి రిపోర్టు వచ్చిన వెంటనే తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం .మహీధర్‌రెడ్డిః అధ్యక్షా, 2000వ సంవత్సరంలో మునిసిపల్ రికార్డులు తగులపెట్టారు. దానిని విచారించడానికి ఒక కమిటీని వేశామని మంత్రిగారు చెప్పారు. దాని సంగతి చెప్పకుండా అక్టోబర్ 2006వ సంవత్సరంలో కమిటీ వేస్తున్నామని చెప్పారు. రికార్డులు తగలపెట్టిన కేసు దర్యాప్తు ఎంతవరకు వచ్చింది. రెండవది మంత్రి గారు చెప్పిన దానిలో భవనాల నిర్మాణం జరిగిన విషయమై వాటి మీద సమగ్రమైన దర్యాపు చేసి చర్య తీసుకొంటామని చెబుతున్నారు. అందుకు సంతోషం. తొందరగా చర్య తీసుకోమనే నేను కూడా కోరుతున్నాను. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కృష్ణబాబు అనే ఐఏఎస్ అధికారి 77 మునిసిపల్ స్థలాలు ఈ విధంగా అన్యాక్రాంతమయ్యాయని, ఈ విధంగా పరాధీనమైన ప్రభుత్వ స్థలాల వలన ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టడం జరిగిందని చెప్పారు. ఆ 77 స్థలాలను మీరు గుర్తించారా? గుర్తిస్తే వాటిని ఏ రకంగా పరిరక్షించగలుగుతారు? ఈ విషయాలు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఈవిధమైన స్థలాలను గుర్తించడానికి, వీటన్నింటినీ పరిశీలన చేయడానికే కదా మేం ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్ అధ్యక్షతన గత సంవత్సరం అక్టోబర్‌లో నియమించింది. వీటన్నింటి గురించి పరిశీలించి నివేదిక సమర్పించమని కమిటీ వేయడం జరిగింది. కావున ఆ కమిటీ ఆ విషయాలను పరిశీలన చేయాలి కదా. 2002లో జరిగిన సంఘటనల మీద పరిశీలన చేయరా అని సభ్యులు అడుగుతున్నారు. అవన్నీ కూడా పరిశీలన చేస్తారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి, దర్యాప్తు చేసి సమగ్రమైన రిపోర్టు తెప్పించుకొని తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మరొకసారి మనవిచేస్తున్నాను.

ఉ. 1150

శ్రీ యం . మహీధర రెడ్డి: అధ్యక్షా, మేము క్రమబద్ధీకరణ గురించి అడిగాము. క్రమబద్ధీకరణ జరుగుతుందా లేదా? ఆ ఆలోచన మీకు వుందా, లేదా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, క్రమబద్ధీకరణ కొరకే యింత ఆలశ్యం అయింది. లేనట్లయితే దీన్ని డిస్‌మ్యాంటిల్ చేయాలనో, కట్టాలనో చెప్పేవారము. చాలా హిస్టరీ వుంది కనుక చరిత్ర పరిశీలన చేసి సమగ్రమైన రిపోర్టును తయారుచేయవలసి వున్నది. ఆవిధంగా చేయడానికి టైమ్ పడుతుంది. దీన్ని మా నోటీస్‌లో వుంచుకొని దర్యాప్తు కమిటీ వేయడం జరిగింది. సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిశీలన చేస్తున్నారు. రిపోర్టు రానీయండి. రిపోర్టు సక్రమంగా అమలుజరపకపోతే, చర్యలు తీసుకోకపోతే అప్పుడు అడగండి.

శ్రీ యం . మహీధరరెడ్డి: 2002 సంవత్సరంలో వేసిన దర్యాప్తు సంఘం యొక్క రిపోర్టు ఎంతవరకు వచ్చింది? 2002లో రికార్డులు తగులబెట్టిన విషయంలో దర్యాప్తు కమిటీ వేశారు. 2006 లో మరలా దర్యాప్తు కమిటీ వేస్తే రిపోర్టు ఎప్పటికి వస్తుంది? 2012లో వస్తుందా?

శ్రీ కోనేరు రంగారావు: గౌరవసభ్యులు ప్రశ్న రూపంలో పంపిస్తే ఈ విషయాలన్నింటికి తప్పకుండా సమాధానం చెబుతాను.

## 2. ''తమ కోర్కెల సాధన కొరకు, జీవన ప్రమాణాల మెరుగుదల కొరకు అంగనవాడి వర్కర్లు చేస్తున్న ఆందోళన'' ను గురించి

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, జాతీయ బాలల విధానం నుండి సమగ్ర శిశు అభివృద్ధి పథకం ( ఐసిడియస్) రూపుదిద్దుకుంది. పిల్లలు, గర్భిణీ / బాలింత స్త్రీలు, కిశోర బాలికలకు అవసరమైన సేవలను అందించడానికి ఈ పథకం వుద్దేశించబడింది. ఇది నూటికి నూరు శాతం కేంద్ర ప్రతిపాదిత పథకం . అయితే అనుబంధ పౌష్టికాహార పథకం ఖర్చును కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరిస్తున్నాయి. మన రాష్ట్రంలోనే కాదు దేశంలోనే శిశు అభ్యుదయం కోసం అమలవుతున్న అతి పెద్ద కార్యక్రమం ఇది. ఈ పథకం ద్వారా శిశు సంక్షేమం, మహిళాభ్యుదయం, ఆరోగ్యం, విద్యా సేవలను అందించడంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఈ సమగ్ర శిశు అభివృద్ధి పథకాన్ని రాష్ట్రం అంతటా అమలుచేయడం జరుగుతోంది.

ఈ ‚సదకం ద్వారా శిశు అభ్యుదయం, గర్భవతులు, బాలింతలు, కిశోర ప్రాయంలో వున్న బాలికల ఆరోగ్యం, సంక్షేమం, సరిపడినంత పౌష్టికాహారం అందించడం, పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతోంది.

2006 నవంబర్ వరకు రాష్ట్రంలో 66,101 అంగన్‌వాడీ కేంద్రాలుండగా 2006 డిసెంబర్‌లో కేంద్రప్రభుత్వం మరో 9 కొత్త పట్టణ ప్రాజెక్టులు, అదనంగా మరో 7,843 అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేసింది. దీంతో రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య 73, 944కు పెరుగుతుంది.

అధ్యక్షా, రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 61,012 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 66,101 మంది హెల్పర్లు పని చేస్తున్నారు. వీరు రెగ్యులర్ సర్వీసుకు చెందినవారు కాదు. వీరందిస్తున్న సేవలకు గౌరవ భృతిని చెల్లించడం జరుగుతోంది.

అధ్యక్షా, గౌరవసభ్యులు అంగన్‌వాడీ కార్యకర్తల కోరికల విషయంలో ప్రభుత్వం గత మూడేళ్లలో ఏమి చేసిందని అడగడం జరిగింది. అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్ వాడీ వర్కర్స్‌కు , హెల్పర్స్‌కు రెండు పర్యాయాలు వేతనాలు పెంచడం జరిగింది.

గతంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు నెలకు వెయ్యి రూపాయలు, హెల్పర్స్‌కు నెలకు రు.500 గౌరవ వేతనంగా చెల్లించేవారు ఆ రోజుల్లో. ఈ ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌కు వేతనం నెలకు రు. 1400,

హెల్పర్స్‌కు రు. 700 వంతున పెంచడం జరిగింది.ఇందులో అంగన్‌వాడీ వర్కర్స్‌కు తన వాటా క్రింద కేంద్ర ప్రభుత్వం రు. 1000 మాత్రమే చెల్లిస్తూ వుండగా , రాష్ట్రప్రభుత్వం అదనంగా రు. 400 చెల్లిస్తోంది ఈనాడు. అలాగే హెల్పర్స్‌కు కేంద్రప్రభుత్వం నెలకు రు. 500 చెల్లిస్తూ వుంటే రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరొక రు. 200 చెల్లిస్తోంది. దీనివల్ల ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మీద రు. 43.69 కోట్లు అదనపు భారం పడింది. ఈ మొత్తం వచ్చే ఏడాదికి రు. 53.92 కోట్లకు పెరుగుతుంది. వాస్తవానికి ఐసిడియస్ పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అయినా ఇందులో పని చేస్తున్న కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తనవంతుగా అదనపు భారం మోయటానికి కూడా సిద్ధపడింది.

అధ్యక్షా, చాలాకాలంగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లను పెట్టిన మాట వాస్తవమే. అయితే యిందులో రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో వున్న మేరకు, చేయగలిగినవి చేస్తూనే వుంది. ఈమేరకే రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారమైనా అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల గౌరవ వేతనాన్ని గత మూడేళ్లలో రెండు పర్యాయాలు పెంచడం జరిగింది.

అధ్యక్షా, ఇదొక్కటే కాదు, గత ఏడాది అర్హతగల అంగన్‌వాడీ వర్కర్లను సూపర్‌వైజర్లుగా నియమించడం జరిగింది.

అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల ఉద్యోగాల స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలని వీరు చాలా కాలంగా కోరుతున్నారు. అయితే వీరు గౌరవ భృతి పొందుతున్నందున కనీస వేతనాల చట్టం పరిధిలోకి రారు. అలాగే అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు గౌరవ వేతనం పొందుతున్న దృష్ట్యా వీరికి బడవిష్యనిధి చట్టం కూడా వర్తించదు. అలాగే ఇ.యస్.ఐ. కార్డుల జారీ, పింఛను, ఇతర పదవీ విరమణ ప్రయోజనాలు కూడా వీరికి వర్తించే అవకాశం లేదు. అలాగే ప్రభుత్వ ఉద్యోగస్థులుగా గుర్తించి, వేతన స్కేళ్లు మంజూరుచేయడానికి నిబంధనలేమీ లేవని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకుముందే తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేశాను. ఐసిడియస్ పూర్తిగా కేంద్రప్రభుత్వ పథకం కాబట్టి , కేంద్రం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలప్రకారం రాష్ట్రప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేయాల్సి వుంటుంది.

ఇటీవల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల కోసం కేంద్రప్రభుత్వం, '' అంగన్‌వాడీ కార్యకర్తల భీమా యోజన పథకం '' ప్రారంభించింది. ఇప్పటికే ఈ పథకంలో 31,617 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 25,925 మంది హెల్పర్లు ఈ భీమా యోజన పథకంలో నమోదయ్యారు.

అధ్యక్షా, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమ విషయంలో రాష్ట్రప్రభుత్వం కట్టుబడి వుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మరోమారు తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు లోబడి, ఆపై రాష్ట్రప్రభుత్వం ఏమేరకు సాయంచేయగలదో ఆమేరకు సాయం చేస్తోందని , భవిష్యత్తులో కూడా ఈ

విషయంలో రాష్ట్రప్రభుత్వం వెనుకాడబోదని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల పదవీ విరమణ విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి యల్. లలితకుమారి (పలమనేరు): అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్ల జీవనప్రమాణాలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? అదేవిధంగా అంగన్‌వాడీ సెంటర్స్ నిర్వహణకు ఏమి చర్యలు తీసుకుంటోందని మేము అడిగాము. మంత్రిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. అంతా ఒట్టి కాగితాలమీదనే వుంటోంది. ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం వివరణ యిచ్చేది ఒకటి, అక్కడ జరుగుతోంది మరొకటి. మాటల్లో చెప్పేది ఒకటి, చేతల్లో చేసేది మరొకటిగా వుంటోంది. అంగన్‌వాడీ వర్కర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పనిచేస్తారు. ఈనాడు వారి మీద అదనంగా పనిభారం మోపుతూ వుండడం వల్ల వారు అనేక సమస్యల్లో, యిబ్బందుల్లో వున్నారు. వారి మీద పని భారం మోపుతూబ ఏవిధంగా కూడా కనికరం చూపించడం లేదు. వారు తమ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 9, 10 రికారఎలు మెయిన్‌టెయిన్ చేయవలసి వుంటుంది. అదే విధంగా అదనంగా అనేక కార్యక్రమాలను చేపట్టి వారు నిర్వహిస్తున్నారు.

మ.12.00

ఈ రోజు సమాజానికి కావలసిన అనేక కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టే కార్యక్రమాలు అంటే సర్వే కార్యక్రమాలు దగ్గర నుండి, ఆరోగ్య విషయాల దగ్గర నుండి, యుక్త వయస్సు బాలికలు పాటించవలసిన పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తల్ని ఎప్పటికప్పుడు తెలియచేయడం దగ్గర నుండి, నిరుపేద పిల్లలకు పౌష్టికాహారం అందించడం, గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలను ఇంటింటికి వెళ్లి తెలియచేయడం, పాలిచ్చే తల్లులకు ఆహారపు అలవాట్లు వివరించడంలో గాని, నిర్బంధ వేశ్య వృత్తిలోకి నెట్టబడిన మహిళలకు చేయూత ఇచ్చే కార్యక్రమాలు గాని, ఆరోగ్య శాఖ నిర్వహించే ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్‌లో గాని, ఈ విధంగా ఆరోగ్య శాఖ ఏ కార్యక్రమం చేపట్టినా కాని , ఆరోగ్య కార్యకర్తతో సమానంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసే కార్యక్రమాల్లో విధిగా పాల్గొనవలసి వస్తోంది. నిజానికి ప్రజాప్రతినిధులు కాని, అధికారులు గాని గ్రామాలకు వెళ్లినపుడు, మొట్ట మొదటగా అడిగేది అంగన్ వాడీ కార్యకర్తలు ఉన్నారా, అంగన్ వాడీ కేంద్రం ఏ విధంగా పనిచేస్తునదని అడుగుతారు. దాన్ని బట్టే తెలుస్తోంది మనకు, అంగన్ వాడీ కార్యకర్తల యొక్క ప్రాధాన్యత, వారు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నారు అనే విషయాలు. ఈ విధంగా అనేక విధాల అదనపు భారంతో అంగన్ వాడీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. వీటితోబాటు, ఈ కార్యకర్తలు అనేక రికార్డుల్ని కూడా మేయిన్‌టేయిన్ చేయవలసి ఉంటుంది. వారు ఉదయం ఆఫీసుకు 9 గం.లకు వస్తే, సాయంత్రం అయిదు గంటల వరకు ఉండాలి. రికార్డుల మేయిన్‌టేయిన్ చేయడం ఒక రోజుతో పూర్తి కాదు అధ్యక్షా, రెండు మూడు రోజులు పడుతుంది. కాని ఈనాడు మీరు అనేక నిబంధనల సాకుతో వారి మీద అదనపు పని భారాన్ని మోపుతున్నారు. కాని వారికి ఎలాంటి అదనపు బెనిఫిట్స్ ఇవ్వకపోవడం చాలా శోచనీయం. మీరు కేవలం కాగితాల వరకే పరిమితమై చెపుతున్నారు. ఆ విధంగా చెప్పకండి. ఫీల్డ్‌లో ఏ విధంగా ఉందో పరిశీలించండి. అదనపు భారానికి తగ్గట్లుగా ఏ విధంగా చేయూత ఇవ్వాలి అనే విషయం గురించి ఆలోచించండి. అంగన్ వాడీ కేంద్రాలు చక్కగా పనిచేయాలంటే, ఆయాలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పిల్లల్ని సెంటర్లకు తీసుకుని వచ్చి, ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం మూడున్నర గం.ల వరకు ఆ పిల్లల ఆలనా పాలనా చూడాలి. సెంటర్‌కు తీసుకుని వచ్చిన తర్వాత, కార్యకర్తలకు, ఆయాలకు ఇద్దరికీ చాలా పని

ఉంటుంది. అయినా కూడా ప్రభుత్వం, కేవలం గౌరవ వేతనాన్ని మాత్రమే ఇస్తోంది. పర్మినెంట్ స్కేల్ కూడా ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, గౌరవ వేతనం పెంచుతామని చెప్పారు. కాని కంటితుడుపు చర్యగా కేవలం కొద్ది మొత్తాన్నే పెంచారు. ఆ పెంచిన వేతనం ఇవ్వడానికి కూడా మూడు సంవత్సరాల కాలం పట్టింది. చాలా దయనీయమైన పరిస్థితి. ఈ మూడు సంవత్సరాల కాలంలో రెండుసార్లు గౌరవ వేతనం పెంచారు కాని అని కాగితాలకే పరిమితమయ్యాయి. జి.ఓ.లు వచ్చాయి కాని, వాస్తవానికి ఇంతవరకూ ఎవరికీ పెంచిన గౌరవ వేతనం ఇవ్వలేదు. ఒక ఉదాహరణ చెపుతాను -- చిత్తూరు జిల్లాలో ఆదర్శ గ్రామాల కార్యక్రమం చేపట్టారు. జిల్లా, మండల, నియోజకవర్గ మరియు సెంటర్ స్థాయిల్లో చేపట్టినా కాని, ఇంతవరకు అదనంగా పెంచిన గౌరవ వేతనాన్ని చెల్లించలేదు. చెల్లించకపోగా, మాకు వెంటనే రికార్డులను సరిచేసి ఇవ్వాలి, మేము వాటిని ఉన్నతాధికారులకు పంపించాలని చెప్పి ఆదేశాలు జారీ చేస్తున్నారు. అంటే అధికారులు తమకు కావలసిన రికార్డులను వ్రాసి ఇవ్వడానికే అంగన్‌వాడీ కార్యకర్తలు పనికి వస్తున్నారు, కాని వారికి ఇవ్వవలసిన బెనిఫిట్స్ ఏమి ఇస్తున్నారు? ఈనాడు సగటు మనిషి యొక్క జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయో మీ అందరికీ తెలిసిందే. కాస్ట్ ఆఫ్ లీవింగ్ పెరిగిపోయింది. ప్రతి వస్తువు ధర పెరిగిపోయింది. అటువంటి సందర్భంలో వారికి ఇస్తున్న రూ.1400 లు ఏ విధంగా సరిపోతుంది?

అదే విధంగా వారికి టి.ఏ., డి.ఏ.లు ఇవ్వడం లేదు. 8 కి.మీ. నిబంధన పెట్టారు. అంగన్ వాడీ సెంటర్ల వద్దకు చంటిపిల్లల్ని పెట్టుకుని వస్తారు, గర్భవతులు వస్తారు, ముసలి వాళ్లు వస్తారు. వారందరూ వచ్చారంటే ఒక రోజు పూర్తిగా పనిచేయవలసి వస్తోంది. కాని వారికి అంత దూరం వెళ్లినందుకు టిఏడిఏలు ఇవ్వరు. ఇవ్వమని నిర్మొహమాటంగా చెపుతున్నారు. కాబట్టి 5, 3 కి.మీ. లోపలకు వచ్చే అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్స్‌కు టిఏడిఏలు ఇవ్వాలని మా డిమాండ్. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ ఏ విధంగా చేయాలి, సెంటర్లను ఏ విధంగా మెరుగుపరచాలని అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడం అంటే సిగ్గుచేటైన విషయం. అయినప్పటికీ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సెంటర్లను ఇంతవరకు మెరుగుపరచలేకపోయారు. వాటికి కావలసిన సౌకర్యాలు అందించడంలో గాని, అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమస్యల్ని పరిష్కరించడంలో కాని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.....

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

మేము వాస్తవాలు చెపుతున్నాము. ఫీల్డ్‌లో చూసింది చెపుతున్నాము. ఈ మధ్య కాలంలో వారి సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేపట్టారు. జాతీయ స్థాయిలో, జిల్లా స్థాయిలో, హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా, వారి సమస్యల పరిష్కారం కొరకు ఇంతవరకు ఒక సమీక్ష చేసిన పాపాన కూడా పోలేదు. మేడమ్, మీరు ప్రాథమిక విద్య శాఖ మీద చూపుతున్న ఇంటరెస్టును మహిళా, శిశు సంక్షేమ శాఖ మీద కూడా పెట్టమని మా డిమాండ్. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రధానమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మీరేమి చేస్తున్నారు? ఆ విధంగా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా, గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వారు సమాధానం చెప్పాలి. అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రద్ధగా పనిచేయాలి, అంకిత భావంతో పనిచేయాలి, బాధ్యతతో పనిచేయాలి --ఈ మూడు అంశాలకు సంబంధించిన పని వారు చేయాలంటే, అందుకు కనీస సౌకర్యాలు ఉండాలి. అవి ఇచ్చిన పాపాన పోలేదు. ఇంకొకటి ఏమిటంటే, మేము ఒక పెద్ద మంచి కార్యక్రమం చేపట్టాము, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు అన్నారు. మీరు చేపట్టింది ప్రతిష్ఠాత్మక కార్యక్రమమే. మీరు ఒక పెద్ద బుక్‌లెట్ ఇచ్చారు. అందులో అంశాలు పొందుపరిచారు. అందులో కాలమ్ వైజ్‌గా ఇచ్చారు--అంగన్‌వాడీ సెంటర్లు ఎన్ని, వాటిని ఏ విధంగా మెరుగుపరచాలి, ఎటువంటి సౌకర్యాలు కల్పించాలి అని ఇచ్చారు. ఈనాడు పిల్లలు

దుమ్ములో కూర్చొని, చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారు. ఒక ఉదాహరణ చెపుతాను, నా పలమనేరు నియోజకవర్గంలోని యాదమర్రి మండంలోని 8 గ్రామాల్ని ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేశారు. కాని సిగ్గుచేటు విషయం ఏమిటంటే, ఆ ఎనిమిది గ్రామ పంచాయతీలను శాంక్షన్ చేశామని కాగితాల మీదే ఇచ్చారు. ఇతర ఆదర్శ గ్రామాల్లో 8 అంగన్ వాడీ కేంద్రాలు మంజూరు చేశామని కేవలం కాగితాల మీదే చూపించారు. కాని అవి అమల్లోకి రాకముందే, సెకండ్ స్టేజ్‌కు వెళ్లిపోయారు మేడమ్. ఇక మీరు అంగన్ వాడీ కార్యకర్తలను ఏ విధంగా ఉద్ధరిస్తారు? అంగన్‌వాడీ కేంద్రాలను ఏ విధంగా మెరుగుపరుస్తారు? కేవలం మాటల ప్రభుత్వమేనా ఇది? చేతల ప్రభుత్వం కాదా? కాని గొప్పగా చెప్పుకుంటారు, మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని. వట్టి కాగితాల మీదే ఉంది తప్ప, కేంద్రాల్ని మెరుగుపరిచే కార్యక్రమాలు చేపట్టలేదు. వర్కర్లను వాడుకుని ఆ తర్వాత వదిలివేస్తున్నారు. ఉదాహరణకు చెప్పాలంటే, కళ్లు ఉండి చూడనట్లు, చెవులు ఉండి విననట్లుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. వాళ్ల ప్రధాన డిమాండ్లు ఏమిటంటే, రూ.1400 గౌరవ వేతనాన్ని రెండు వేల రూ.లకు పెంచాలి, అదనపు భారానికి తగినట్లుగా వేతనం పెంచాలి. పని గంటలు పెంచారు, దానికి తగినట్లుగా రూ.400 లు పెంచామని చెపుతున్నది ప్రభుత్వం. వాస్తవానికి పెంచింది ఏమీ లేదు. రెండుసార్లు పెంచామని చెప్పుకుంటున్నారు. కాని ఆ పెంచింది ఇవ్వడానికి కూడా మూడు సంవత్సరాలు పట్టింది. అధికారులు కూడా ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి--మీకు జి.ఓ. కాపీలు చేతికి రాగానే, వాటిని అమలుపరచాలి. ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సాధించుకోవాలా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

మేము చేశాము. అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు మేము చేసిన విషయం అందరికీ తెలుసు. వాళ్లు అంటున్నారు--గత ప్రభుత్వమే మేలు, ఈ ప్రభుత్వం చేసింది ఏమిటని. అసలు మా సమయం అంతా ఆందోళనలు చేపట్టడానికే సరిపోతున్నదని అంటున్నారు. కాబట్టి వారి తరఫున మా డిమాండ్లు ఏమిటంటే, అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్యను పెంచాలి, అదనపు పని భారానికి తగినట్లుగా గౌరవ వేతనాన్ని పెంచాలి. అర్హత కల్గిన ఆయాల్ని వర్కర్స్‌గా ప్రమోట్ చేయాలి. అదే విధంగా వర్కర్స్‌ను సూపర్‌వైజర్లుగా ప్రమోట్ చేయాలి. అంగన్‌వాడీ కార్యకర్తల నియామకాల్లో కూడా అవినీతి చోటు చేసుకుంటున్నది. గతంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడుగారు మదర్స్ కమిటీని వేశారు........

(పాలకపక్షం నుండి అంతరాయం)

ఆ మదర్స్ కమిటీ ద్వారానే ఎంపికలు చేపట్టేవారు. అయితే ఇప్పుడు ఆ కమిటీ లేదు. కేవలం సెలక్టడ్ కమిటీగా మదర్స్ కమిటీ పనిచేస్తోంది. అధికార పార్టీకి చెందిన ఓడిపోయిన ఎమ్.ఎల్.ఏ.లు సెలక్టు చేసి లిస్టు తయారుచేసి ఇస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల నియామకపు నియమనిబంధనలు ఏమయ్యాయి? నియమనిబంధనలకు తిలోదకాలు ఇచ్చినారు. ఓడిపోయిన ఎమ్.ఎల్.ఏ.లకు, కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి, జాబితాలను తీసుకుని వచ్చి అధికారుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు.

మ.12.10

పాపం అధికారులేం చేస్తారు? ప్రేక్షక పాత్ర వహించాలి. అధికారులు పూర్తిగా వాళ్ల కనుసన్నల్లో మెలగాలంటే వారికి సాధ్యం కాదు. ప్రజాస్వామ్యబద్ధంగా సెలక్షన్ కమిటీలలో కూడా ఎవరైతే అర్హత కలిగి ఉంటారో అలాంటి వారికి అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు ఇవ్వాలని మా డిమాండు. వారికి రూ.2 వేలు జీతం ఇవ్వాలి. అంగన్ వాడీ కార్యకర్తలకు రేషన్ కార్డు లివ్వాలి. ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. పెరమనెంట్ హౌసింగ్ స్కీములో వీరికి కంపల్సరీగా ఇవ్వాలి. వారికి వేరే వారితో ముడిపెట్టకూడదు. కలెక్టరు గారి కోటా నుంచి ఇవ్వమనండి. ఆర్‌హెచ్‌పి ఎమ్మెల్యేల చేతులలో ఉంటుంది. మంత్రి గారి కోటా ఉంటుంది. అవి వారి చేతుల్లో ఉంటాయి. కలెక్టరు కోటా నుంచి ఇళ్ల స్థలాలు గాని, పెరమనెంటు ఇళ్లు గాని కట్టించాలని కోరుతున్నాను.

అలాగే మంత్రి గారిని ప్రార్థిస్తున్నాను, అవినీతిని దయచేసి అరికట్టమని. అవినీతిని అరికట్టి నిజాయితీగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న నియమనిబంధనలకు లోబడి అంగన్ వాడీ కార్యకర్తలను నియామకం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. దయచేసి, మినిస్టరు గారు శ్రద్ధగా వివరాలన్నీ ఇచ్చారు. దానికి తగినట్లుగా వారికి సౌకర్యాలు కల్పించి, అంగన్ వాడీ సెంటర్సులో వారికి పనికి తగిన వేతనాన్ని ఇవ్వాలని, ఫెసిలిటీస్ ఇవ్వాలని, ఇచ్చే జీతంలోనే అన్నీ అంటే కుదరదని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తూ, ఇంటి అద్దె రూ.100 ఇస్తున్నారు సెంటర్‌కి. వంద రూపాయలకి కిరాయికి ఎవరిస్తారు అధ్యక్షా? వంద రూపాయలకు పప్పు, ఉప్పు, నూనె కూడా రావు. ఒక్క నూనె ప్యాకెట్టుకు సరిపోతుంది ఆ వంద. కాబట్టి ఆ రూ.100 ను రూ.300 కు పెంచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ అంగన్‌వాడీ సెంటర్సుకు సంబంధించి చాలా సుదీర్ఘమైన జవాబు ఇచ్చారు. గౌరవ సభ్యురాలు లలిత కుమారి గారు కూడా వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా రెండు మూడు అంశాలను మాట్లాడతాను. ప్రధానంగా మంత్రి గారు వర్కర్సు, హెల్పర్సు సంక్షేమం కోసం ఈ గవర్నమెంటు వచ్చాక రూ.200 చొప్పున రెండు సార్లు పెంచామంటున్నారు. అది వాస్తవమే. అనేక ఆందోళనలు చేశాక గవర్నమెంటు స్పందించి పెంచింది. కాదనడం లేదు. దానికి తగినట్లు గతంలో ఉదయం 8.30 గం. నుంచి మధ్యాహ్నం 1.30 గం. వరకూ పని చేసేవారు. అంటే 5 గంటలు. ఇప్పుడు 1-4-06 నుంచి 8.30 నుంచి 3.30 వరకూ అంటే 7 గంటలకు పని పెంచారు. అదనంగా పని 2 గంటలు పని భారం పెంచారు. ఇప్పుడున్న పరిస్థితి 10 గంటలు. వీరికి ఉన్న భృతి విషయం గత బడ్జెటు సందర్భంగా చెప్పడం జరిగింది. పెంచినవి కూడా చాలా జిల్లాలలో అందని పరిస్థితి ఉంది. దానికి సంబంధించి మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

అలాగే బాధ్యతలు మాత్రం చాలా ఉన్నాయి. వీళ్లు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల సర్వే కూడా చేస్తున్నారు. అనేక ప్రభుత్వ పథకాలకు కూడా వీరు ముందుండి పని చేస్తున్నారు. మినిస్టరు గారు చెప్పేది, ఇది కేంద్ర ప్రభుత్వ పథకం అని. వాస్తవమే. రూ.1000 కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.400 ఇస్తోంది. అలాగే హెల్పర్సుకి రూ.500 కేంద్ర ప్రభుత్వం ఇస్తూ వుంటే, మీరు రూ.100 చొప్పున రెండు సార్లు పెంచారు. మొత్తం భారతదేశంలో చూస్తే, గోవాలో వర్కర్సుకి రూ.4200, హెల్పర్సుకి రూ.2500 ఉంది. తమిళనాడులో రూ.2500 వర్కర్సుకి, హెల్పర్సుకి రూ.1300 ఉంది. మన పక్క మహరాష్ట్రలో వర్కర్సుకి రూ.1600 ఉంది. హెల్పర్సుకి రూ.800 ఉంది. ప్రతి సంవత్సరం ఇంక్రిమెంటు కూడా వాళ్లకుంది. వాళ్లకి స్కేలు్సు ఇచ్చారు. మహరాష్ట్రలో స్కేల్ ఫిక్సేషను చేశారు. అంగన్ వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్న పరిస్థితి వివిధ రాష్ట్రాలలో, వివిధ పద్ధతులలో కొనసాగుతోంది. మన రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు కూడా ఆలోచించండి. పని గంటలు పెంచాము. వారితో పని తీసుకుంటున్నాము.

ఇతర రాష్ట్రాలతో పోల్చి, పరిశీలించి తప్పనిసరిగా వారి జీవన ప్రమాణాలను పెంచాలి. ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. నూనెలు, సబ్బుల ధరలు పెరిగాయి. ఈ పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని వారి వేతనాలను పెంచాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వెయ్యి రూపాయలకు అదనంగా మనం కూడా మరో వెయ్యి రూపాయలు పెంచితే సబబుగా ఉంటుంది. హెల్పర్సుకు రూ.500, వర్కర్సుకు రూ.1000 పెంచాలి.

ఇంటి అద్దె గ్రామాలలో రూ.50 నామ మాత్రంగా ఇస్తున్నారు. వర్కర్సు వారి జేబుల నుంచి పెట్టుకోవలసి వస్తోంది. అది కూడా కిరాయి సరిగ్గా రావడం లేదు. మీటింగులకు వెడితే టిఏ, డిఏలు రావడం లేదు. అనేక ఆవేదనలతో వారి జీవితాలు నడుస్తున్నాయి. బడుగు బలహీన వర్గాల పేద కుటుంబాల వారు వీరు. వేరే ఆధారం లేని వాళ్లు. విధిలేని, గత్యంతరం లేని పరిస్థితులలో పొట్ట కూటి కోసం కార్యక్రమాలు చేస్తున్న పరిస్థితి. అందువల్ల వీళ్ల సమస్యలకు ప్రభుత్వం స్పందించాలి. వీరి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం, కోర్కెల సాధన కోసం కనీస వేతన చట్టాన్ని తీసుకు రావాలని కోరితే, వీలు కాదని మంత్రి గారు చెబుతున్నారు. ఎందుకు కాదు? మనసుంటే మార్గం ఉంటుంది. తప్పనిసరిగా ఇళ్ల స్థలాలను, ఇళ్లను ఇచ్చి, వీరి సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, కనీస వేతన చట్టాన్ని ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగులుగా వీరిని గుర్తించి, సంక్షేమ పథకాల గురించి చర్చించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా వివరాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు వారి ఆవేదనను తెలియజేస్తున్నారు. నేను కూడా వారి ఆవేదనలో పాలు పంచుకుంటున్నాను. ఈ రోజు కనీసావసరాలకు కావలసిన సంపాదన ఉండాలని అందరం అనుకుంటాము. అయితే మీకు తెలుసు. నేను మొదటే చెప్పాను. ఇది కేవలం ఐసిడిఎస్ పథకం అని. కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన పథకం. కాని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి సాధకబాధకాలను గమనించి అక్కడ వారు పని చేసే సమయాన్ని గుర్తించి, వారికి కావలసిన సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే భృతి గాని అది జీతం కాదు. అది తక్కువ ఉందని ప్రభుత్వం భావించబట్టే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానికి అదనంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఈ 3 సంవత్సరాలలో ఇవ్వడం జరిగింది.

ఐసిడిఎస్ ప్రాజెక్టు ఈ 3 సంవత్సరాలలో వచ్చిన ప్రాజెక్టు కాదు. గత చాలా కాలంగా అమలులో ఉంది. ఆ రోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1000 ఇచ్చి, పని చేయించుకున్న మహానుభావులు వీళ్లు. ఈ రోజు వారి మీద పని భారం పెరిగిందని, టైము చాలడం లేదని, డబ్బు చాలడం లేదని చాలా చెబుతున్నారు. నేను ఒప్పుకుంటున్నాను. కాని నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా మనం పని చేయాల్సిన అవసరం ఉంది.

అలాగే టి.ఎ. చెల్లించడం లేదన్నారు. పట్టణ ప్రాంతాలలో ఈ టి.ఎ. చెల్లించడం జరుగుతోంది.

సోదరి లలిత కుమారి మాట్లాడుతూ కేవలం పేపర్సు మీద ఉన్న స్టేట్‌మెంటు చెప్పి, మాట్లాడేది ఒకటి ఇచ్చేది మరొకటి అన్నారు. అది పొరబాటు. సమాధానం పూర్తిగా ఇస్తాను నేను. సమాధానం పూర్తిగా ఇచ్చేక సభ్యులు తృప్తి చెందకపోతే, అప్పుడు సప్లిమెంటరీలను వెయ్యమనండి. సమాధానం చెబుతాను.

నేను చెప్పాను, ఇది చాలా బాధ్యతతో కూడుకున్న పని అని. చాలా కమిట్‌మెంటుతో చేయాల్సినవి. అంగన్ వాడీ కార్యకర్తలకు గాని, హెల్పర్సుకు గాని వీరు చేసే పనిని ఎవరూ చిన్న చూపు చూడటం లేదు. కేంద్ర ప్రభుత్వ పథకం అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన వంతు తాను ఏం చేయగలిగితే అది, వారి డిమాండ్సును అనుసరించి చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారం అయినా, ఇన్ని కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. రూ.43.69 కోట్లు ఖర్చు అవుతోంది ఇప్పటికి. పై సంవత్సరానికి రూ.53.92 కోట్లు అదనంగా అవుతుంది రాష్ట్రానికి.

మ. 12 . 20

అయినా కూడా ఈ భారం మోయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను తెలియజేయడం జరిగింది . అంగన్‌వాడి కేంద్రాలలో కంటితుడుపుచర్యగా రు . 400 లు పెంచి రెండు పనిదినాలు పెంచడం జరిగిందని చెప్పారు . అంగన్‌వాడి కేంద్రాలలో పని సమయం పెంచిన మాట వాస్తవం . సమయాన్ని పెంచాము కాబట్టి వారి గౌరవభృతి పెంచడం జరిగింది . అలాగే రికార్డులు చాలా మెయిన్‌టెయిన్ చేసేదానికి వారికి చాలా సమయం సరిపోతుంది అని వారు చెప్పడం జరిగింది . గతంలో ఈ రికార్డులు 13 ఉండేవి . ఇప్పుడు ఈ రికార్డుల సంఖ్యను బాగా తగ్గించడం జరిగింది . ఇప్పుడు గతంలో ఉండే 13 రికార్డులకు బదులుగా 7 రికార్డులు మాత్రమే మెయిన్‌టెయిన్ చేస్తున్నారని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను . గౌరవభృతి వెంటనే ఇవ్వడంలేదు . కాగితాలకు పరిమితం అయింది అని మరొక ఆరోపణ వచ్చింది . 2005 06 లో రాష్ట్రప్రభుత్వం పెంచిన మొత్తాన్ని వెంటనే చెల్లించడం జరిగింది . అయితే తప్పు ఒప్పుకుంటాను . 2006-07 లో పెంచిన గౌరవభృతిని డిసెంబరు నెలవరకు రెగ్యులర్‌గా ఇవ్వడం జరిగింది . కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా జనవరిలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవం . ఈ మొత్తం ఈ మార్చి నెలలో చెల్లించడానికి నిధులు మంజూరుచేయడం జరిగింది . సాధ్యమయినంత త్వరలో ఈ బకాయిలన్ని చెల్లిస్తాము . గౌరవభృతిలో జాప్యం కాకుండా ప్రతినెల చెల్లించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . అలాగే పథకాలు కాగితాల మీద ఉన్నాయి, అమలు కావడంలేదు అనేదానికి ఈ ప్రభుత్వంలో జరిగిందని కాదని మొదటే చెప్పాను . గతం నుండి కంటిన్యూ ప్రాసెస్‌గా వస్తున్న ప్రోగ్రాం . మేము ఇప్పటికి కూడా చెబుతున్నాము . మాది పనిచేసే ప్రభుత్వం . మాటల ప్రభుత్వం కాదని మళ్లీ మళ్లీ చెబుతున్నాను . కాబట్టి ఈ జరిగిన మూడు సంవత్సరాలలో రెండుసార్లు గౌరవ వేతనాన్ని పెంచడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న చర్యలు బాగానేవున్నాయని కొన్ని సూచనలు చేయడం జరిగింది . ఈ గౌరవ వేతనాల చెల్లింపు అనేది, కేంద్రప్రభుత్వంతో పాటు రాష్ట్రానికి సంబంధించింది . కేంద్రప్రభుత్వం ఇచ్చే భృతికి అదనంగా , రాష్ట్రప్రభుత్వం శక్తికొలదీ , మన వనరులను బట్టి , ఆర్థికస్థోమతను బట్టి చెల్లించడం జరుగుతున్నది . బయటనుండి వచ్చేవారికి టిఏ రావడంలేదు, ఇబ్బంది పడుతున్నారు, సమయం గడిచిపోతుంది అని చెబుతున్నారు . బయటనుండి వచ్చేవారికి సెలక్షన్ కమిటీలో ఒక నిబంధన ఉంది . లోకల్‌గా ఉండాలి . లోకల్‌వ్యక్తిగా ఉండి, 10వ తరగతి పాసై ఉండాలి, ఇంట్లో వుండి ఖాళీగా కూర్చోకుండా 10వ తరగతి చదివిన వ్యక్తి వారి సమయం వెచ్చించుకుంటూ, కొంత కుటుంబానికి తోడుగా ఉండడానికి , అటువంటి వారికి ఈ వెసులుబాటు కల్పించాము . లోకల్ పర్సన్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది .

అందువలన ప్రయాణఖర్చు, టిఏ, డిఏ కానీ ఇవ్వడం ఉండదు. అలాగే ఎంఎల్ఏలకు ఎటువంటి ప్రమేయం లేకుండా ఎక్స్ ఎంఎల్ఏలను కమిటీలలో నియమిస్తున్నామనే ఆరోపణ వచ్చింది. స్పష్టంగా రూల్స్‌లో ఉంది. స్థానిక మహిళలకే ఈ ఉద్యోగాలు ఇవ్వాలి, వర్కరుగానీ, టీచరుగానీ కమిటీలలో స్థానిక ఎంఎల్ఏ మెంబరుగా ఉంటారు. ఆ కమిటీ ఇంటర్వ్యూ చేసినపుడు ఎంఎల్ఏ కూడా ప్రాధాన్యత వహిస్తారు, వారితోపాటు కమిటీ మెంబర్లు కూడా ఇంటర్వ్యూలో కూర్చుంటారు. వీరు ఏదన్నా అబ్జక్షన్ చెబితే దానిని పాటించే అవకాశం ఉంది. అటువంటి వెసులుబాటు కమిటీలో ఇవ్వడం జరిగింది. అలాగే కొన్ని రూల్స్ ఉన్నాయి, వారికి ఇచ్చిన వివరణలో ఆ రూల్స్ ఉన్నాయి వారు స్పష్టంగా వాటిని చూస్తే, ఎందుకు స్వంత నిర్ణయం తీసుకోలేము అనేది స్పష్టంగా ఉంది. ఈ రోజు వాళ్లు పడే బాధలు, వాళ్ల డిమాండ్స్ వీటిని ప్రభుత్వదృష్టికి తెస్తున్నారు. ప్రభుత్వం వాటిని సానుకూలంగా పరిశీలిస్తుంది. పరిశీలించిన తరువాతనే రెండుసార్లు వేతనాలు పెంచడం జరిగింది. వారిమీద మాకు సానుభూతి ఉంది. పెంచిన వేతనాలు సకాలంలో చెల్లించడానికి చర్యలు తీసుకుంటాము. కానీ గౌరవసభ్యులు వెంకట రెడ్డిగారు చెప్పారు. ఇతర రాష్ట్రాల గురించి మెన్షన్ చేశారు. ఈ రోజు మన రాష్ట్రప్రభుత్వం మన శక్తిమేరకు చెల్లిస్తున్నాము. ఇతర రాష్ట్రాలలో అంగన్‌వాడి వర్కర్ల సంఖ్యకు, మన రాష్ట్రంలో సంఖ్యకు పొంతన లేదు. మీకు లెక్క కూడా చెప్పాను, ఎన్ని వేలమంది అంగన్‌వాడి వర్కర్లు మనరాష్ట్రంలో పనిచేస్తున్నారనేది చెప్పాను. ఈ సంఖ్యకు ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న వారి సంఖ్యకు సంబంధం లేదు. అదనపు భారం, అధికభారం కాకుండా మనకు ఎంతవరకు వెసులుబాటు ఉందో అంతవరకు సహాయం చేయడం అనేది జరుగుతుంది అని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. మీద్వారా అందరికీ తెలియజేస్తున్నాను. చివరగా, ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడిలలో పనిచేసే వర్కర్లు హెల్పర్లు మీద సానుభూతి ఉంది. కాబట్టే వారికి ఇచ్చే అద్దెను కూడా పెంచడం జరిగింది. టిఏలు ఇవ్వడం జరుగుతుంది. పెంచిన రు 400, రు. 200 సకాలంలో చెల్లించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో రు. 50 నుండి రు. 200 వరకు పెంచాము. పట్టణప్రాంతాలలో రు. 500 ల నుండి రు. 700 లకు పెంచడం జరిగింది. ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపట్టి, కేంద్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే కాకుండా వారి ఇబ్బందులను గమనించి ఇన్నిపనులు చేస్తుంటే, సభ్యులు ఇంత ఆవేదన వెలిబుచ్చుతున్నారంటే ఇది ఒక్కరోజులో జరిగే మార్పు కాదు. ఒక్కరోజులో వచ్చింది కాదు. ప్రస్తుతం 78 వేల సెంటర్లు ఉన్నాయి. అందరికీ కూడా స్వంత ఇండ,స్థలాలు, ఇండ్లు, రేషన్‌కార్డులు కావాలని గౌరవసభ్యులు అడగడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, ఇండ్లస్థలాలు తప్పనిసరిగా వస్తున్నాయనే విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ, ఇందులో అందరూ భాగం పంచుకుని వారు కూడా సహకరించాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. శ్రీదేవి (ఆసిఫాబాద్) : అధ్యక్షా, అంగన్‌వాడి వర్కర్ల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. నా కానిస్టిట్యుయన్సీ ఆసిఫాబాద్‌లో అంగన్‌వాడి వర్కర్లకు ఇంటర్వ్యూ పెట్టి సంవత్సరం అయింది. ఇంతవరకు సెలక్షన్ చేయలేదు. దానిని అధికారులు రాజకీయం చేయడం జరిగింది. దయచేసి అంగన్‌వాడి ఇంటర్వ్యూలు చేసినవాటిని సెలక్షన్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మారుమూల ప్రాంతాలలో అంగన్‌వాడి సూపర్‌విజన్‌కు ఎవరూ బాధ్యతలు తీసుకోవడంలేదు. చాలా అక్రమాలు కూడా జరుగుతున్నాయి. గిరిజన ప్రాంతాలలో సరైన సదుపాయాలు లేవు. మారుమూల ప్రాంతాలలో అంగన్‌వాడి కార్యకర్తలు చాలా ఇబ్బందులకు గురి కావడం కూడా జరుగుతుంది కాబట్టి

వారికి సరైన న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను . ఈ అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది . అంగన్‌వాడి సెంటర్ల సంఖ్య పెంచడంతోపాటు, సదుపాయాలు కూడా పెంచాలని కోరుకోవడం జరిగింది . ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

శ్రీమతి పి . అరుణ ః అధ్యక్షా, మంత్రిగారు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు . విద్యాశాఖ మంత్రిగారు చాలా చెబుతారు . ఆ విషయాలకు నేను పోవడంలేదు .
మ.12.30

కాని ఇక్కడ ఆమె మాట్లాడిన దానికీ, ప్రాక్టికల్‌గా జరుగుతున్న దానికీ ఎక్కడా పొంతన లేదు. వారు చెబుతున్నది ఎక్కడా ఆచరణ సాధ్యంగా వున్నట్లుగా కనిపించడం లేదు. ఈ రోజు సెంటర్లు అధికంగా వచ్చాయని అంటున్నారు. 1999-2000 సంవత్సరంలో స్టార్ట్ అయిన ప్రాజక్టులు ఈ రోజుకు కంప్లీట్ అయిపోతున్నాయి. అంతే కాని ఈ రోజు మీరొచ్చి కొత్తగా చేసిందేమీ లేదు. ఆ రోజున రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వున్నపుడు, సెంటర్‌లో ఎన్‌డిఎ ప్రభుత్వం వున్నపుడు వారి జీతాన్ని రు.800 నుంచి రు.1000 వరకూ పెంచడం జరిగింది.

ఎవరు గ్రామాలలోకి వెళ్లినా అంగన్‌వాడి కార్యకర్తలను, టీచర్లనూ అడుగుతున్నారు. పల్స్‌పోలియో కార్యక్రమాలకు కాని, ఇందిరమ్మ సెలక్షన్లకు కాని, అంగన్‌వాడి సిబ్బందిని వినియోగించుకుంటున్నారు. ఆఖరుకు లోకల్‌బాడీస్ ఎలక్షన్లలో పోలింగ్ ఏజంట్ల క్రింద, పోలింగ్ ఆఫీసర్ల క్రింద వారిని పంపించిన మాట వాస్తవమా, కాదా అనేది గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. వారు 8 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి పని చేయవలసి వస్తోంది. టి.ఎ. డి.ఎ.లను పెంచుతామని అన్నారు కాని పెంచలేదు. వారి టి.ఎ.డి.ఎ.లను పెంచవలసిన అవసరం వుంది.

ఏ గ్రామంలో, ఏ కార్యక్రమం చేపట్టినప్పటికీ, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, చేతనే పని చేయించుకుంటున్నాము. ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్లకు సంబంధించి అంగన్‌వాడి వర్కర్ల ద్వారా కార్యక్రమాలను చేపట్టిన సంఘటనలు వున్నాయి. అటువంటి సందర్భాలు మనకు పుష్కలంగా వున్న నేపద్యంలో వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది. కేంద్రంలో వున్న యు.పి.ఎ. ప్రభుత్వం మీదే కాబట్టి ఒకసారి ఈ విషయాన్ని గురించి ఆలోచించి, వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతున్నాను. పంచాయతీరాజ్, ఇరిగేషన్ వంటి రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్‌లో పని చేసే డెయిలీ వేజెస్ వర్కర్లు ఎవరైనా వుంటే, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తున్న సంఘటనలు చాలా వుంటున్నాయి.

కాని మన అంగన్‌వాడి వర్కర్లు, టీచర్లు, 10, 15 సంవత్సరాల నుంచీ పని చేస్తున్నారు కాని, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం లేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, మొత్తం 46000 మంది వున్నారని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు, వారి అందరి సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతున్నాను. వారు రోజుకు 8 గంటలు పని చేస్తున్నారని అంటున్నారు కాని, సుమారు 12 గంటల పాటు పని చేసిన దాఖలాలు కూడా వున్నాయి. ఇక టీచర్స్ కౌన్సిలింగ్‌కు సెలక్షన్ కమిటీలను వేసారు. అందులో శాసన సభ్యులు

కూడా మెంబర్లుగా వున్నారు. కాని శాసన సభ్యులు ఎంత వరకూ సెలక్షన్లకు వచ్చారో ఆలోచించాలి. సెలక్షన్ కమిటీలు కాంగ్రెస్ వారి పునరావాస కేంద్రాలుగా మారాయి.

సెలక్షన్ కమిటీలో తయారు చేసిన లిస్ట్‌లో ఒక పేరు వుంటే, బయటకు వచ్చిన తరువాత ఇంకొక పేరు వున్న పరిస్థితులు వున్నాయి. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ పనిచేసే అంగన్‌వాడి వర్కర్లకు స్థలం ఇచ్చి హౌజ్ కట్టించవలసిన అవసరం వుంది. అందులో చాలా మంది పేదవారు వున్నారు, వారికి వుండడానికి నీడ లేదు. ఇంటి అద్దె క్రింద రు.100 ఇస్తున్నారు. మీరు కనీసం ఇల్లయినా కట్టించి ఇస్తే, వారు ఆ గ్రామంలో వుండి మరింత ఉత్సాహంగా పని చేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ప్రతి అంగన్‌వాడి టీచర్‌కు కాని, హెల్పర్‌కు కాని ఇళ్లు కట్టించవలసిన అవసరం వుందని మరోసారి వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాదు, ఈ రోజున వారికి టిఎ, డిఎ లు పెంచామని మంత్రి గారు చెప్పారు. పెంచడమే కాదు, నెల నెలా ఇచ్చేలా ప్రయత్నం చేయాలి.

సెలక్షన్ కమిటీలో, అంగన్‌వాడి టీచర్లుగా పని చేస్తున్న వారిని సూపర్‌వైజర్లుగా ప్రమోట్ చేయడానికి కృషి చేయవలసిన అవసరం వుంది. వారి ఏజ్ దాటిపోతోంది. మీరు ఎందుకు చేయలేకపోతున్నారని అడుగుతున్నాను. మా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనేక మందిని సూపర్‌వైజర్లుగా ప్రమోట్ చేయడం జరిగింది. అదే విధంగా, అంగన్‌వాడి టీచర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా ప్రతి సెంటర్‌కూ రు.2 ఇస్తున్నారు. పెరిగిన ధరల గురించి మొన్ననే మనం శాసన సభలో చర్చించుకున్నాము. రెండు రూపాయలకు ఏమొస్తుంది ? అందువల్ల కనీసం ఇంకొక రూపాయి అయినా పెంచాలని నేను కోరుతున్నాను. ప్రస్తుతం ఇస్తున్న రు.2 లకు మరొక రు.1 కలిపి రు.3 ఇవ్వాలని కోరుతున్నాను.

అట్లాగే ప్రతి అంగన్‌వాడి సెంటర్‌లోనూ లెక్కకు మించి పిల్లలను వుంచుతున్నారు. అందువల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశాలు వున్నాయి కాబట్టి ప్రతి గ్రామంలో రెండేసి సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నెలకు రు.1400/- గా ప్రస్తుతం వారికిస్తున్న జీతాలను నెలకు రు.2000 లకు పెంచాలని కోరుకుంటున్నాను. అదే విధంగా ఆయాలకు రు.1000 వరకూ పెంచాలని కోరుతున్నాను. అంగన్‌వాడి టీచర్లకు మెరిట్ టెస్ట్ పెట్టి ఆ టెస్ట్ ప్రాతిపాదికన వారిని రెగ్యులరైజ్ చేయాలని, రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. మేము వారిని గుర్రాలతో తొక్కించామని వారు అంటున్నారు. మేము ఆ విధంగా చేయడం వల్లనేమో ఈ రోజున ప్రతిపక్షంలో వున్నాము. మరి మీరు మహిళలను కొట్టి పోలీసు స్టేషన్లలో పెట్టే దుస్థితికి వచ్చారు. కాబట్టి విమర్శించే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుకుంటూ, మా డిమాండ్లను అన్నిటినీ పరిశీలించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి.సుజాత (ఆచంట) ః అధ్యక్షా, ఈ రోజు వుమన్ అండ్ చైల్డ్‌కు, ప్రైమరీ హెల్త్ కేర్ మరియు సోషల్ సెక్యూరిటీ కల్పించవలసిన అవసరం వుంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడి కార్యకర్తలు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ ఉపయోగకరంగా వుంటున్నారు. సమాజంలోని అందరి జీవన ప్రమాణాలలోనూ మార్పు వస్తోంది. మంత్రిగారి సమాధానంలో ఇది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమని చెప్పారు. మరి ఈ పోస్టులను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుందా, లేక రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా ? కేంద్ర ప్రభుత్వం వారు సెలక్ట్ చేయడం లేదు కదా. పారదర్శకంగా వుండాలంటే రిటెన్ ఎగ్జామ్ కండక్ట్ చేసి, 100 శాతం మెరిట్ ప్రాతిపదికన సెలక్ట్

చేయమనండి. ఎంత దారుణమంటే, అంగన్‌వాడి పోస్టుల భర్తీలో కూడా అవినీతికి పాల్పడడమేమిటి ? ప్రభుత్వానికి ఈ నాటి వరకూ వారికి సూపర్‌వైజర్‌లగా ప్రమోషన్‌లను ఇచ్చే ఆలోచన లేనట్లుగా వుంది. నిజంగానే ఈ ప్రభుత్వానికి కేవలం మాటలు తప్ప చేతలు చేయడం తెలియనట్లుగా వుంది. అద్దె భవనాలకు గ్రామీణ ప్రాంతాలలో నెలకు రు.200 ఇస్తున్నారని అంటున్నారు. ఎక్కడా గ్రామీణ ప్రాంతాలలో 10 శాతం మేరకైనా అంగన్‌వాడి భవనాలు లేవు. ఆదర్శ గ్రామాలని 9 ఐటమ్స్ ఇచ్చారు.

చైర్మన్ : మీరు డిమాండ్స్‌లో మాట్లాడినట్లుగా మాట్లాడుతున్నారు. మీరు జస్ట్ క్లారిఫికేషన్ మాత్రమే అడగాలి. మహిళా సభ్యులకు అందరికీ అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అందరికీ ఇస్తున్నాను. మీరు దానిని మిస్‌యూజ్ చేసుకోకండి.

మ.12.40

శ్రీమతి పి. సుజాతః అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గ్రామీణ ప్రాంతాలలో అంగన్‌వాడీ అద్దె భవనాలకు రు.200 ఇస్తున్నామన్నారు, ఎక్కడిస్తున్నారు, అది స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అంతా కూడా ఎం.ఎల్.ఏల ప్రమేయం లేకుండా జరుగుతోంది. మాకేమీ తెలియదు. వారి ఇష్టం వచ్చినట్లు వారు చేస్తున్నారు. పరీక్షలు నిర్వహించడం లేదు. ఇందులో అంతా కూడా అవినీతి. దీనిని అరికట్టే ఆలోచన ఉందా? హెల్పర్స్‌కి ప్రమోషన్స్ ఇస్తామన్నారు. సీనియారిటి ప్రాతిపదికన లేదు. అదంతా కాగితం మీదనే పరిమితము. కాబట్టి సీనియారిటి ప్రాతిపదికన తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డిః ఈ రోజు అంగన్‌వాడీ వర్కర్స్ గురించి కొందరు గౌరవసభ్యులు మాట్లాడారు. మాట్లాడిన గౌరవసభ్యులకు తెలియచేసేదేమంటే, ఆ రోజు తెలుగుదేశం పరిపాలనలో అంగన్‌వాడీ వర్కర్స్ వారి హక్కుల కోసం పోరాటం సల్పుతుంటే, హైదరాబాద్ నడిబొడ్డున వారిని గుర్రాలతో తొక్కించి అవమానపరచడం జరిగింది. ఈ రోజు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వారి హక్కులను, వారి జీవన ప్రమాణాలను పెంచడం కోసం ప్రయత్నం చేయడం జరిగింది. ఆ రోజు ఆ పోస్టులు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వారి కార్యకర్తలకు ఇచ్చి అమ్ముకున్నారు. ఈరోజు కొన్ని ప్రాంతాల్లో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో ప్రతి చోట్లా ఎక్కడయితే అవసరం ఉందో, అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ అంగన్‌వాడీ సెంటర్స్‌ని ఏర్పాటు చేశారు. అందువల్ల ఉపాధి అవకాశాలు పెరిగాయి. అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు పెరిగారు. ఆనాటి పరిస్థితి వారు మర్చిపోయారు. అప్పుడు మహిళా స్పీకర్ ఉన్నారు. మహిళా సభ్యులు ఉన్నారు. అప్పుడు వారంతా మాట్లాడలేదు. వారంతా ఇప్పుడు మాట్లాడడం ఏమిటి? వారికి దీని మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో ఆలోచన చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో అంగన్‌వాడీ సెంటర్లలో టీచర్లకు ఇబ్బందులున్న మాట వాస్తవం. సమస్యలుంటే, ఆ సమస్యలు పరిష్కారం చేసే దిశలో మాట్లాడమనండి, వాటిని పరిష్కరిస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు చాలా సుదీర్ఘంగా వివరంగా నోట్ ఇచ్చారు. దీనిలో సారాంశం లేదు. దీనికి సంబంధించి 4వ పేజీలో 6లో అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్స్‌కి గృహాలు సమకూర్చడానికి ఉత్తర్వు ఇచ్చామన్నారు. అది కాగితాల మీదనే ఉంది. ఎన్ని కేంద్రాలకు పక్కా భవనాలు లేవు. ఎన్ని ఇచ్చారు. ఎన్ని పూర్తి చేశారు? ఈ వివరాలన్నీ తెలపవలసిందిగా కోరుతున్నాను. కార్యకర్తలకు ఇచ్చేది ఇస్తున్నామని చెప్పి వివరాలు చెప్పమనండి. కార్యకర్తలకు ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు. వీరికి తినడానికి తౌడులేదుకానీ, వారికి

తినడానికి పంచదార పెట్టమని ఆదేశాలు ఇచ్చామని అంటున్నారు. గతంలో ఇచ్చామని అన్నారు. చెప్పిన నోట్‌లో 31,617 మంది నియామకాలకు సంబంధించి ఏర్పా టు చేశామన్నారు. నేను అది అడగడం లేదు. ఒక్కటే, స్పెసిఫిక్‌గా చెప్పమనండి. వారు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగానూ, మంత్రిగానూ ఉన్నారు. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. నేను నల్గొండ జిల్లాలో అనుకున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. ఇది కాల్ అటెన్షన్ అయినా అందరికి మేడమ్‌గారి పుణ్యమాఅని అవకాశం దొరికింది. ఈచర్చ వచ్చింది. వీరు ఎన్ని సెంటర్స్ కొత్తగా ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించినంతవరకూ వర్కర్స్‌ని ఆల్‌రెడి ఏర్పాటు చేశారు. మా వద్ద ఓపెన్ చేసి సంవత్సరం అయింది, వర్కర్స్ ద్వారా నడుస్తోంది. కార్యకర్తలను ఇవ్వడానికి సిద్ధంగా లేరు. కార్యకర్తలకు ఇప్పటికి ఇన్ని మార్కులు కలపాలని, తీయాలనీ అంటూ లిస్ట్ పెండింగ్‌లో పెట్టారు. అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ అమౌంట్ అది కూడా అర్థం చేసుకోవాలి. కొంత గ్రాంట్ ఉంది. ఈ గ్రాంట్‌ని వాడుకునే దిశలో, ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ అమౌంట్ వాడుకునే దిశలో దీనికి వచ్చిందా, దానికి వచ్చిందా? రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో పెట్టడం అంటే, ఇది సమర్థతా, అసమర్థతా? రు.2,000 ఇవ్వడానికి వీలుంది. 7 గంటలు పని చేయించుకుంటున్నారు. అది కూడా మహిళలతో. వెట్టి చాకిరీ న్యాయం కాదు. ఏ విధంగా చూసినా 7 గంటలు పని చేయించుకున్నట్లే. కనీసం రు.2,000, రు.2,500 అయినా ఇవ్వడానికి వీలుంది. ఇస్తారా, ఇవ్వరా? పని గంటలు పెంచారు. అలా పెరిగినప్పుడు వేతనం నామమాత్రంగానే పెరిగింది. అది చేస్తారా, లేదా చెప్పమనండి. ఎప్పటిలోగా కొత్తగా నియమించిన కేంద్రాలను ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా చేస్తారు? సభ ద్వారా హామీ ఇవ్వాలని కోరుతున్నాను. వారు హోల్‌సేల్‌గా అమ్మితే, వీరు రీటైల్‌గా అమ్ముతున్నారు. అదీ ఒక భాగమే. రు.30,000, రు.40,000లకు ఒకటని పత్రికలలో కూడా వచ్చాయి, చూడమనండి. అప్పుడు గుర్రాలతో తొక్కించారు. వారే ఒప్పుకున్నారు. వీరు గాడిద చాకిరీ చేయించుకుంటున్నారు. ఇది కూడా చెప్పమనండి. అంగన్‌వాడీ వర్కర్స్‌కి సంబంధించి ట్రెజరీ పేమెంట్ ఇవ్వమనండి. రెగ్యులర్ వద్దంటున్నారు. వారికి నష్టం లేదు. ట్రెజరి నుండి ఇవ్వమనండి. అది ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా లేదా చెప్పమనండి. ఎప్పటి లోగా చేస్తారో చెప్పమనండి. వీరిని ఫుల్ ఫ్లెడ్జ్‌గా చేయమనండి. కొత్తగా నియమించిన కేంద్రాలన్నింటికీ చేయమనండి. క్యాబినెట్ మంత్రిగా జాయింట్ రెస్పాన్సిబిలిటి వారిపై ఉంది. ఇంకా ఒక్కసంవత్సరం అవుతుందా? రెండు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉంది.తరువాత వీరి కార్యకర్తలకు హోల్‌సేల్‌గా ఇచ్చుకుంటారో చెప్పమనండి. ఎప్పటిలోగా చేస్తారో చెప్పమనండి. పని గంటలు పెంచారు. పని గంటలు పెంచిన తరువాత పార్ట్‌టైమర్స్ అంటున్నారు. చట్టం ఒప్పుకోదు. పార్ట్‌టైమర్స్‌తో 7 గంటలూ పని చేయిస్తున్నారు. ఒక్క గంటే తక్కువుంది. వారిని ఏ విధమైన ఉద్యోగులుగా చూస్తున్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులుగా చూసినా, మరొక రకమైన ఉద్యోగులుగా చూసినా హనరోరియం ఇచ్చినా మినిమం రు.2,000 నుండి రు.2,500 వరకూ ఇవ్వాలి. పని భారం అయినా తగ్గించమనండి. ఇది ఎలా ఉందంటే, అమ్మ పెట్టదూ, అడుక్కోనివ్వదు అన్నట్లు అంటే ఎలా? ఆ పద్ధతిలో చేసి తగిన విధంగా సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, ఎప్పుడూ లేనిది ఈ రోజు కొత్తగా ప్రతిపక్షాలవారు ప్రతీదానికీ అంగన్‌వాడీ టీచర్స్ మీద ఈ రోజు ఎంతోప్రేమతో చాలా విషయాలు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీ టీచర్ల విలువలను గుర్తించి ఈనాడు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం వారికి జీతాలు పెంచడం జరిగింది. వారైతే పెంచలేదు సరికదా, వారి హక్కులను పరిరక్షించలేదు. వీరు ఇప్పుడు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారి చేత వెట్టిచాకిరీ చేయిస్తున్నారని అంటున్నారు. ఒక బాధ్యతను స్వీకరించిన తరువాత దానిని సక్రమంగా నిర్వర్తించాలావద్దా చెప్పమనండి. వారు పని చేయించమంటున్నారు, దానికి తగిన జీతం వీరు

ఇస్తామంటున్నారు. అసలు మొదటగా, అంగన్‌వాడీ టీచర్స్ అంటే ఎవరు? పసి పిల్లల జీవితాలకు మంచి పునాది వేసే గురువులు, వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడానికి జీతాలు పెంచడం జరిగింది. ఈ రోజు జీతాలు పెంచలేదని అంటున్నారు. కానీ వారు అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఎంతవరకూ పెంచారు? వారు గుర్రాలతో వీరిని తొక్కించారు. అది ఎంతవరకూ సమంజసం? వారితో మంచిగా పని చేయించమంటే అది ఈ రోజు తప్పా? నిజంగా అంగన్‌వాడీ సెంటర్లకు కొన్ని చోట్ల బిల్డింగ్స్ లేవు. ఖచ్చితంగా మనందరం కలిసి అడుగుదాము. కానీ పనులు తగ్గించండి, పనులు చేయించవద్దని అనడం తప్పు. ఇది చేతల ప్రభుత్వమేకానీ, మాటల ప్రభుత్వం కాదని తెలుపుతున్నాను. ముఖ్యంగా అంగన్‌వాడీ టీచర్స్‌కి ఖచ్చితంగా బిల్డింగ్స్ కావాలి, వారు సక్రమంగా పని చేసేటట్లు మంత్రిగారు చేయాలని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః చాలా సంతోషం అధ్యక్షా. చాలా మంది దీనిని ఒక చర్చగా తీసుకువచ్చారు. చాలా మంది కావాలని కోరుకుంటున్నారు. కాల్ అటెన్షన్ మోషన్ అయినా, తమరు అందరికి అవకాశం ఇచ్చి చర్చకు సమయం ఇచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అందరికి ఉండే అనుమానాలు తీర్చవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. నేను ముందే చెప్పినట్లుగా, ఈ రోజు 2006 నవంబర్ వరకూ రాష్ట్రంలో 66,101 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే, 2006 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం మరొక 9 పట్టణ ప్రాజెక్టులు, 7,843 అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేసిందని ముందే చెప్పాను. వాటితో కలిపి రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య మొత్తం 73,944 ఉన్నాయి.
మ.12.50

చాలా మంది చాలా అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది. సూపర్‌వైజర్స్ గా వారు ఒక డిబేట్‌లోకి వెళ్లారు. పాయింట్ బై పాయింట్ అయితే నేను కూడా పాయింట్ బై పాయింట్ సమాధానం చెప్పగలను. నేను సమాధానాలు చెపుతాను. ఎవరికి ఏ సమాధానం కావాలంటే వారు వాటికి టిక్కు పెట్టుకోమనండి అధ్యక్షా. అర్హత గల అంగన్‌వాడీ వర్కర్స్‌ని సూపర్‌వైజర్స్‌గా నియమిస్తున్నారా అని సభ్యురాలు శ్రీమతి అరుణమ్మ గారు అడిగారు. సూపర్‌వైజర్స్ ఖాళీలు ఉన్నంత వరకు భర్తీ చేస్తున్నాము. 2006వ సంవత్సరంలో 650 మంది వర్కర్స్‌ని సూపర్‌వైజర్స్‌గా నియమించడమయింది. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం అని అందరికి తెలుసు. కానీ అమలు చేసేది రాష్ట్ర ప్రభుత్వం. ఎవరికి ఎన్ని అంగన్‌వాడి సెంటర్లను అలాట్ చేస్తే, వాటిని గూర్చి శ్రద్ధ తీసుకొని అమలు చేయాల్సింది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు. అందువల్ల ఇది కేంద్ర ప్రభుత్వ పథకమైనా, ఇక్కడ అమలు చేసేది రాష్ట్ర ప్రభుత్వం. కాబట్టి వర్కర్స్ ఎంపిక రాష్ట్ర ప్రభుత్వానిదేనని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మాది, మా ప్రభుత్వం అని మేము సొంత నిర్ణయాలు తీసుకోవడం లేదు. కేవలం మెరిట్ ప్రాతిపదికపైనే ఎంపిక జరుగుతుంది. ముందుగానే అనౌన్స్ చేయడం జరుగుతుంది. అప్లికేషన్స్ వారు పెట్టుకోవడం జరుగుతంది. ఇంటర్వ్యూలు కండక్ట్ చేయడం జరుగుతుంది. దీనికి ఒక కమిటి ఉంది. ఆ కమిటి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. దీంట్లో స్థానికత మొదటి ప్రాతిపదికగా ఉంది. చదువు, వివాహము వంటి వాటిని చూసి వాటికి అనుకూలంగా గ్రేడింగ్ అవి ఉంటాయి. ఈ విషయాలన్ని గౌరవసభ్యులందరికి తెలుసు. మేము ఈ రోజు క్రొత్తగా ప్రవేశపెట్టిందేమి కాదని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలియజేస్తున్నాను. కొత్తగా ఏర్పాటు చేసిన సెంటర్లన్నింటికి ఈ ప్రక్రియ పూర్తి చేశారా అని అడిగిరు. కొంత వరకు భర్తీ చేయడం జరిగింది. కొంత వరకు భర్తీ చేయాల్సిన అవసరం కూడా ఉంది. త్వరలో భర్తీ చేయాలని జిల్లాలకు సర్క్యులర్స్ పంపడం జరిగింది. మంత్రి గారో, సెక్రెటరీనో ఈ ఖాళీలను భర్తీ చేయరు. ఏ జిల్లాకి ఆ జిల్లాలో ఒక కమిటి ఉంటుంది, వారు చూస్తారని తెలియజేస్తున్నాను.

చిన్న పిల్లలకు అనుబంధ పౌష్టికాహారం గురించి చెపుతూ నిధులు పెంచాలని కోరారు. ఆగస్టు 2006లో రూ.1.35ల నుండి దీన్ని రెండు రూపాయలకు పెంచడం జరిగింది. నవంబరు నెల నుండి ఇది అమల్లోకి వస్తుంది. అలాగే లబ్దిదారులు ప్రతి కేంద్రానికి 58 నుండి 82 మందికి పెంచడం జరిగింది. దీని కోసం గత డిసెంబరులో రూ.40కోట్లు అదనంగా కేటాయించడం జరిగింది. వచ్చే సంవత్సరం అందరికి ఈ కార్యాన్ని వర్తింపజేయడానికి బడ్జెటుని రూ.200 కోట్ల నుండి రూ. 400 కోట్లలకు పెంచడం జరిగింది. అలాగే ఇళ్ల స్థలాలు ఎంత మందికి ఇస్తారు , ఎంత స్థలం ఇస్తారనిఅని అడిగారు. వారి వారి అర్హతలని బట్టి, స్థలాలను జిల్లా అధికారులు ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. పంచాయితీరాజ్ సంస్థలను, విలేజీ ఆర్గనైజేషన్స్ సహకారంతో అంగన్‌వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకొంటున్నాము. ఇప్పుడు సాంక్షన్ అయిన సెంటర్స్ అన్నింటికి భవన వసతి కల్పించాలని అనుకొంటున్నాము. అది కూడా పాఠశాల భవనాల్లో స్థలం ఉంటే తప్పకుండా బిల్డింగ్ ఇచ్చే ఏర్పాటు చేయబోతున్నాము. అదే విధంగా కొన్ని స్థలాల ఎంపిక కూడా చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పాఠశాల భవనాలఎందుకు ఇస్తున్నామంటే, చిన్న పిల్లలు స్కూల్స్‌కి అలవాటు కావడానికి, ఆ ఆవరణలోనే అంగన్ వాడి సెంటర్ ఉంటే కూడా బాగుంటుందని, ఆ విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతొందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ నోముల నర్శింహయ్య గారు మాట్లాడుతూ, ఎన్ని సెంటర్స్, ఎన్ని భవనాలు ఉన్నాయి, నిధులు తదితరాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలో 66101 సెంటర్స్‌కి గాను 13740 సెంటర్స్‌కి సొంత భవనాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణాలకు డబ్బు ఇవ్వడం లేదు. కేంద్రం నుండి నిధుల విడుదల కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పంచాయితీ రాజ్ సంస్థల నుండి కూడా ఈ రోజు నిధులను కోరుతున్నాము. ఇందిరమ్మ గ్రామాలలో భవన నిర్మాణాలు చేపట్టే ప్రతిపాదన ఉందని గౌరవ సభులకు కూడా తెలిసిందే. కొత్తగా మంజూరైన కేంద్రాలు 9562. ఇందులో ఇంకా మొదలు పెట్టనివి 5890. దీనికి కారణం ఇంకా లోకల్‌గా ఉండే కారణాల వల్ల వర్కర్స్ ఎంపిక కాకపోవడం, ఇది మా తప్పు కాదు. మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. పార్టీ రహితంగా అందరు శాసనసభ్యులు సహకరించి వర్కర్స్ ఎంపిక పూర్తి చేస్తే ఈ కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇప్పటికే కలక్టర్స్‌ని కోరడం జరిగింది. గౌరవ సభ్యులు సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ఈ చర్చ వచ్చింది కాబట్టి ఏ ఏ సమస్యలు ఈ ప్రభుత్వం ముందున్నాయో, మీరు అడుగుతున్న ఏ డిమాండ్స్‌ని మేము తీర్చగలమో, అవన్నీ సవివరంగా చెప్పడం జరిగింది. అందరూ సహక రించాలని కోరుతున్నాను. ఈ సెంటర్స్ యొక్క లక్ష్యం నెరవేర్చడానికి మీ సహకారం కావాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

ఛైయిర్ పర్సన్ :- డిమాండ్స్‌పై చర్చ.

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) :-అధ్యక్షా, మేము మా ప్రొటెస్ట్ తెలియజేస్తాము. అధ్యక్షా, అంగన్‌వాడి వర్కర్స్ విషయమై సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ చర్చ ద్వారా, న్యాయం జరుగుతుందని వారు అందరూ ఎదురు చూస్తున్నారు. కానీ మంత్రి గారు పాత బాణిలోనే సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు. కానీ,

వారికి మేలు జరిగే ఒక్క కార్యక్రమం కూడా ప్రకటించనందుకు నిరసనగా వాకౌట్ చేయదలచుకొన్నాము. మంత్రి గార్ని అడుగుతున్నాను.

ఛైయిర్ పర్సన్ :–మీరు చేయదలచుకొన్నాక ఇంకా అడిగేది ఏముంది. వాకౌట్ చేయండి. ఇప్పుడు మీరు వాకౌట్ చేస్తామని ప్రకటించారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు :–అధ్యక్షా, మంత్రి గారిని మరోసారి రిక్వెస్ట్ చేస్తున్నాను.

(అంతరాయం)

ఛైయిర్ పర్సన్ :–వాకౌట్ చేద్దామా, వద్దా అని మళ్లీ మంత్రి గార్ని పర్మిషన్ అడుగుతున్నారా. క్లారిఫై చేయండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు :– మేముఅడిగిన డిమాండ్స్‌పై మంత్రి గారు మనసు మార్చుకొని కొన్నింటినైనా ఒప్పుకోమని మరో మారు అడుగుతున్నాం. అధ్యక్షా, మేము అడిగిన ఒక్క డిమాండ్‌ని కూడా వారు ఒప్పుకోలేదు. రాష్ట్రంలో అంగన్‌వాడి వర్కర్స్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ప్రతి 40మంది పిల్లలకి ఒక అంగన్‌వాడి కేంద్రం ఉండాలి. ప్రతి 40 మందికి ఒకి కేంద్రాన్ని మంజూరు చేయాలని అడిగాము. దాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఎవరైతే చిన్నపిల్లల తల్లిదండ్రులు వారందరికి గ్రామాల్లో కమిటిలు వేసి రాజకీయాలతో సంబంధం లేకుండా ..........

ఛైయిర్‌పర్సన్ :– ఇప్పుడు మీరు మంత్రి గారి నుండి సమాధానం రాబట్టాలని మాట్లాడుతున్నారా. మీరు వాకౌట్ చేస్తామని అన్నారు. నేను అవకాశం ఇచ్చాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు :– మేము ఏ విషయమ్మై వాకౌట్ చేస్తున్నామో చెప్పాలి కదా.

ఛైయిర్‌పర్సన్ :– ఇంతకు ముందు వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు కదా. అంటే రెండు సార్లు చెపుతారా. చెప్పండి. గంటసేపు ఈ అంశంపై చర్చ జరిగింది. చాలా మందికి అవకాశం ఇచ్చాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు :– అధ్యక్షా, ఆ రోజు రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరైతే పిల్లలు ఉన్నారో వారి తల్లిదండ్రులతో కమిటి వేసి, ఈ అంగన్‌వాడి వర్కర్స్‌ని రాజకీయముతో సంబంధం లేకుండా ఎంపిక చేశాము. ఆ పద్ధతినే ఇప్పుడూ అవలంభించమని చెప్పాము. ఎమ్.ఎల్.ఏ. లకు అధికారాలు ఇచ్చి, ఏకపక్షంగా ఈ పోస్టులన్నింటిని రూ.20,30 వేలకు అమ్ముకొంటున్నందుకు నిరసన తెలియజేస్తున్నాము. అదే విధంగా అంగన్ వాడి వర్కర్స్‌చే రోజుకి 12 గంటలు పనిచేయిస్తున్నారు. వారికి కనీస జీతం రూ.2500వరకు పెంచాలని తెలుగుదేశం పార్టీ తరపున చెప్పాము. అయినా, ప్రభుత్వం తరపునుండి సమాధానం రానందుకు నిరసన తెలియజేస్తున్నాము. ఈ రాష్ట్రంలో అంగన్ వాడీ భవనాలు ఎక్కడా లేవు. గ్రామాల్లో భవనాలు లేవు. భవనాలను నిర్మించాలని కోరుతున్నా, ఎక్కడా నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేయనందుకు నిరసన తెలియజేస్తున్నాను. అంగన్‌వాడి వర్కర్స్‌ని సూపర్‌వైజర్స్‌గా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి మొరపెట్టుకొన్నా, దానికి అంగీకరించనందుకు నిరసన తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం అంగన్ వాడి కార్యకర్తలను మోసం

చేసిందని చెప్పి ఆనాడు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న రాజశేఖరరెడ్డి గారు లేని పోని హామీలను అందించి, అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత, వారిని పూర్తిగా విస్మరించినందుకు నిరసన తెలియజేస్తున్నాను. అంగన్‌వాడి కార్యకర్తలకు గ్రామాల్లో ఇళ్ల స్థలాలను అడిగాము. అలాగే ఇళ్లు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరాము. దానిని అంగీకరించ నందుకు నిరసనగా, తెలుగుదేశం పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు చాలా విషయాలు చెప్పాము ఎస్.టి.లు పసి పిల్లల్ని అమ్ముకొంటున్నారు. దీనికి ప్రధాన కారణం, ఈ ఐ.సి.డిఎస్. నుండి, ఈ కేంద్రాలను ఏర్పాటు చేసి చైతన్యం చేయాలని చెప్పి ఒక పెద్ద 2000 పేజీల రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టు వారి దృష్టికే రాలేదు. ఇది అత్యంత బాధాకరం. వీటికి సంబంధించిన సెంటర్లను ఏర్పాటు చేయాల్సి ఉండేది. ఆ ఆలోచనే ప్రభుత్వం చేయడం లేదు. ఎ.పి. ఫూడ్స్ అనే ప్రభుత్వ రంగ సంస్థ ఉంది. పౌష్టికాహారానికి సంబంధించి, వారితో మనం సమీక్షిస్తే, అదనంగా పౌష్టికాహారం ఇవ్వడానికి వీలు ఉంటుంది. ఆ ఆలోచనే మీకు లేదు. ఆ రకమైన పనిలో మీరు లేరు. అంగన్‌వాడి అనాథలకు సంబంధించి, గతంలో ఏమి జరిగినా, సమీక్ష జరుగుతుందని అనుకొన్నాము. అధికారుల సమీక్ష జరగడం లేదు. మంత్రి గారితో సమీక్ష జరగడం లేదు. అసలు ప్రభుత్వం సమీక్షించి, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, డివిజన్స్ వారిగా చర్చ జరిపితే, కొంతలో కొంతైనా లాభం జరిగేది. దీన్ని పూర్తిగా మర్చే పోయారు. వీరంతా పేద పిల్లలు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో 66వేల సెంటర్స్ ఉంటే, 13 వేల భవనాలు మాత్రమే ఉన్నాయి. అద్దె రూ.50లు. చెట్ల క్రింద పేదలు ఉండే పరిస్థితి ఉంది. ఇది అత్యంత బాదాకరంగా ఉంది. వీటిని ఎట్లా పూర్తి చేస్తారో చెప్పాలి. ఇంకా దారుణమైన అంశం ఏమంటే, 9వేల కొత్త పోస్టులు ఉంటే 5వేలు ఇంకా నియమించబడలేదు. వర్కర్స్ మాత్రం ఉన్నారు. ఆయాలు ఉన్నారు. ఆయాలే సెంటర్స్‌ని ఎన్ని రోజులు నడుపుతారు. మనం డబ్బు ఖర్చు చేయడంలో విఫలమై పోయాము. 5వేల నియామకాలు చేయలేని పరిస్థితి అంటే, రాజకీయనాయకులు కొట్లాడుతున్నారని అంటే ఎట్లా. అసలు ప్రభుత్వం ఎందుకు. మీరు ఎవర్నైనా ఒకర్ని పెట్టండి. అది 30వేలకు పోయిందో, 40వేలకు పోయిందో కానీ భర్తీ చేయడానికి కూడా సంవత్సరాల తరబడి పోతోంది. ఇది అత్యంత బాధాకరం. వారి వేతనాలు పెంచరు. రూ.2500పై చిలుకు వేతానాలు ఉండాలని చెపితే, దాని గురించి కూడా మాట్లాడం లేదు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారు గుర్రాలతో తొక్కించింది వాస్తవమే. ఇప్పుడు గాడిద చాకిరీ చేయిస్తున్నాము. ఇది గమనించండి. వీరి వేతనం పెంచండి. మహిళల ద్వారా ఇంకా గౌరవం పొందండని చెపుతున్నాము. ప్రభుత్వం నియామకాల విషయంలో అన్ని రకాల విషయాల్లో వెనుకబడిఉంది. 5వేల మందిని నియమించడానికి కష్ట పడుతున్నారు. మా దగ్గర వర్కర్స్‌తోనే ఈ సెంటర్లు నడుస్తున్నాయి. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ సమర్థతకు ఒక ప్రశ్నార్థకంగా మిగిలిందని తెలియజేస్తున్నాను. మేము ప్రభుత్వానికి ఈ విషయంలో అనేక మార్లు ఫిర్యాదులు ఇచ్చినా చూడనందుకు నిరసనగా మా సి.పి.ఎమ్. పార్టీ వాకౌట్ చేస్తున్నది.

( సి.పి.ఎమ్. పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారు)

మ. 1.00

جناب سیّد احمد پاشاہ قادری۔ آنگن واڑی کی کئی جائیدادیں خالی ہیں۔ آنگن واڑی ٹیچرس کیلئے کوئی سہولتیں نہیں ہیں۔ اُن ٹیچرس کو 8 8 مہینوں سے تنخواہیں نہیں مل رہی ہیں۔ وہ پریشان حال ہیں۔ یہاں پر ہزاروں کی جائیدادیں خالی پڑی ہوئی ہیں ان جائیدادوں کو پُر نہیں کیا جارہا ہے۔ مجلس اتحاد المسلمین اس پر سخت احتجاج کرتی ہے۔

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గార్కి ఈ అంగన్‌వాడి వర్కర్, హెల్పర్స్ గురించి నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మేము అనేక విషయాలను ముఖ్యమంత్రి, మంత్రి గార్ల దృష్టికి అనేక సందర్భాల్లో తీసుకువచ్చాము. అంగన్‌వాడి వర్కర్ల పని భారం పెంచారు. బాధ్యతల బరువు పెంచారు కానీ భృతి పెంచడం మరిచారు. వేరే రాష్ట్రంలో ఉన్న పద్ధతిలోనైనా ఇక్కడ పెంచడానికి, కనీసం పరిశీలిస్తామని కూడా ప్రభుత్వం చెప్పలేదు. వీరు 7గంటలు పనిచేస్తున్నారు. సర్వే పనులు కూడా చేస్తున్నారు. కనీసం, కనీస వేతనాల చట్ట పరిధిలో వీరిని తీసుకువెళ్లడానికి కుడా ప్రభుత్వం ఆలోచించడం లేదు. వేతనాలకు సంబంధించి చెప్పినా, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా, దాన్ని పరిశీలిస్తామని కూడా ప్రభుత్వం ముందుకు రాకపోవడం విచారకరమని తెలియజేస్తున్నాను. వృత్తికి సంబంధించి పట్టించుకొనే పరిస్థితి లేదు. వారిచే పది గంటలకు పైగా పని చేయించుకొని వారి వేతనం పెంచడానికి ఆలోచన చేయడం లేదు. ఇప్పుడున్న పరిస్థితులో, ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం చెపుతున్నా అది అమలు కావడం లేదు. పని గంటలు పెంచి భారం మోపిన దృష్ట్యా, గోవా తదితర రాష్ట్రాల్లో ఇస్తున్న పద్ధతుల్లో కనీసం రెండు వేల రూపాయల వరకైనా జీతం పెంచాలని, హెల్పర్స్‌కి వెయ్యి రూపాయల జీతం పెంచాలని తెలిపినా ఈ ప్రభుత్వం పరిశీలన చేయడం లేదు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించనందుకు నిరసనగా, కనీస చర్యలైనా తీసుకోడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసన తెలియజేస్తూ నేను కూర్చొంటున్నాను.

డా. జి. విజయరామారావు :- అధ్యక్షా, అంగన్‌వాడి సెంటర్స్, ఇవి మాత శిశు సంక్షేమం కాపాడాల్సిన కేంద్రాలు. ఆరోగ్యవంతమైన, పటిష్టవంతమైన సమాజం నిర్మాణం కోసం తోడ్పడాల్సిన ఈ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడి వర్కర్స్ వారి జీతాల కోసం పోరాటం చేస్తున్నారు. మంత్రి గారు చాలా సేపు సమాధానం చెప్పారు. వారి సానుభూతి అపారంగా అందించేట్లు చెప్పడం జరిగింది. ఈ స్కీమ్‌ని కేంద్ర ప్రభుత్వమే నూటికి నూరుపాళ్లు ఇస్తుంది. ఇందులో రాష్ట్రప్రభుత్వం తన షేరు క్రింద కొంత అమౌంట్ దీంట్లో కలిపి జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. వారు దాదాపు రోజుకి 8 గంటలు పనిచేస్తున్నారు. వీరిచే 8 గంటలపాటు శ్రమ చేయించుకొని, మనము వారి శ్రమని దోపిడి చేసి, సరైన జీతాలు చెల్లించకపోవడం, కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది తప్ప మరొకటి కానే కాదు. ఈ మధ్య కాలంలో అనేక జిల్లాలలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఇంటర్వ్యూలు చేసిన తరువాత రిజల్ట్స్ డిక్లేర్ చేయకుండా పెండిగ్‌లొ పెట్టారు.
మ. 1.10

ఒక వేళ ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తే తక్షణం వారి జీతభత్యాలు ప్రభుత్వ ఖజానాపై పడుతాయని తప్పించుకునే ప్రయత్నంలా ఇది కనపడుతోంది. దుబ్బాక, సిద్దిపేటలలో, అలాగే హైదరాబాద్ , వరంగల్ ప్రాంతాలలో , ఇతర అనేక జిల్లాలలో ఎంపిక జరిగిన తర్వాత, ఇంటర్వ్యూలు జరిగిన తర్వాత కూడా ఈ ఎంపిక ప్రక్రియ పూర్తి చేయకుండా పెండింగులో పెట్టినందుకు, అక్కడ అంగన్ వాడీ సెంటర్సులో కనీసం ప్రాధమిక వసతులు కల్గించనందుకు, వారి డిమాండ్సును అంగీకరించనందుకు, ఆ విధంగా కార్యక్రమాలను చేసేందుకుగాను ప్రభుత్వం ముందుకు రానందుకు నిరశనగా, ఈ ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తున్న సందర్భంగా మా టిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

ఛైర్ పర్సన్ : ( టిఆర్ఎస్ ) డిమాండ్సులో లక్ష్మీ కాంత రావు గారి పేరు ఉంది. వారు మాట్లాడతారా లేదా? అయితే పోయి తొందరగా రండి. మరి డిమాండ్సులో వారి పేరు ఉంది.

(టి.ఆర్.ఎస్. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ చాలా ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా, అందుకు నాకు చాలా విచారంగా ఉంది. ఇది ఈ 3 సంవత్సరాలలో తీసుకున్న కార్యక్రమం కాదు. గత ప్రభుత్వ కాలంలో తీసుకున్న కార్యక్రమమని ఇంతకు ముందే నేను చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం కాలంలో అంగన్ వాడీ వర్కర్సు గానీ , హెల్పర్సు గానీ కేంద్ర ప్రభుత్వం అందచేసినటువంటి గౌరవ భృతికి అదనంగా ఒక్క పైసా అయినా ఆ ప్రభుత్వం అందజేసిందా అనేది నా వైపు నుంచి ఒక ప్రశ్న. అలాగే, కేంద్రం నుంచి ఇచ్చే గౌరవ వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదని, అంగన్ వాడీ వర్కర్సు, హెల్పర్సు ఎన్ని సార్లు అడిగినా, ఆందోళన చేసినా కూడా గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించిందనేది నా రెండవ ప్రశ్న. అలాగే డాక్టరు రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఉండేటువంటి ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుకున్నది కాబట్టే, నేడు ఈ అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు ఆవేదనను అర్థం చేసుకుని, రాష్ట్ర ఖజానాకు భారం పెరిగినా కూడా 2005 లో ఒకసారి, 2006 లో ఒకసారి, మొత్తం రెండు సార్లు వారికి ఇచ్చే గౌరవ భృతిని పెంచడం జరిగింది. అది నామినల్‌గానే అని వారు అంటున్నారు. డిమాండ్సు ఉన్నాయి. కానీ డిమాండును బట్టి పెంచడం అనేది సాధ్యం కాదని , అలా పెంచేందుకు మనం ఆర్థిక వనరులు చూసుకోవాలి. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చూసుకోవాల్సి ఉంది. అలాంటప్పుడు, ఒకే శాఖకు మనం కేటాయించడం అన్నది సాధ్యం అవుతుందా? ఒకేసారి సాధ్యం అవుతుందా అన్నదాన్ని గురించి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో తెలుగు దేశం సభ్యులు కూడా మాట్లాడితే ఎలా? మంచి చేస్తూ ఉంటే అభినందించకుండా , విమర్శించడం న్యాయం కాదని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

మీకు ఒకటి , రెండు విషయాలు చెప్పాలి. ఈ రోజు ఎపి ఫుడ్స్ ద్వారా 213 ప్రాజెక్టులకు ఆహారాన్ని మనం సరఫరా చేస్తున్నాము. అలాగే 159 ప్రాజెక్టులకు లోకల్ ఫుడ్సు సరఫరా చేస్తున్నారు. కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ కేర్ సంస్థల సహకారంతో ఆహారాన్ని ఈ రోజు మనం సరఫరా చేయడం జరుగుతోంది. రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి అంగన్ వాడీ వర్కర్సు, హెల్పర్సు ద్వారా కేంద్ర ప్రాతినిధ్యంలో, పరిధిలో ఉన్నటువంటి ప్రతి పిల్ల వాడికీ ఈ ఏడాది అనుబంధ పౌష్టిక ఆహారాన్ని అందచేయబోతున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకే బడ్జెటును రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్లకు పెంచడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎమ్మెల్యేలకు అధికారాలు ఇచ్చారు, వారు పోస్టులను అమ్ముకుంటున్నారని సభ్యులు అచ్చన్నాయుడు ఆరోపించారు. దానికి నేను అందరి తరఫునా అభ్యంతరం తెలియజేస్తున్నాను. కేవలం ప్రభుత్వం తరఫునే కాదు, వారు చేసిన ఆరోపణ హౌస్‌లో ఉండే అందరినీ అవమానించినట్లే అవుతుందని నేను అనుకుంటున్నాను. మరి అందరూ ఏమనకుంటున్నారో ఏమో నాకు తెలియదు. వారు చేసిన పనిని మా మీద రుద్దుతున్నారా? లేదా పచ్చ చొక్కాలు, పచ్చకళ్లతో చూస్తున్నారా? ఏమిటన్నది నాకు అర్థం కావడం లేదు. వారు చేస్తున్నది మాత్రం చాలా పొరపాటు. దానిని వారు వెనుకకు తీసుకోవాలని నేను వాళ్లను మీ ద్వారా అడుగుతున్నాను.

( వాకౌట్ చేసిన సభ్యులు సభలోకి ప్రవేశించారు)

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )

# గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పై చర్చ

(కొనసాగింపు)

శ్రీ క్యాప్టెన్ లక్ష్మీకాంత రావు (హుజూరాబాద్) . వి : అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయం పైన, సహకారం పైన, పశుసంవర్ధక శాఖ పైన, మత్స్య శాఖపైన నాకు ఈ సమావేశంలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, మన రాష్ట్రంలో దాదాపు 70 శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు ఉన్నారు. బహుశా వ్యవసాయానికి జరిపిన కేటాయింపులు సరికాదని మేము అనుకుంటున్నాము. ఎందుకంటే అవి ఆశించిన రీతిలో పెరగలేదు. రూ 32 వేల కోట్లు దాటిని ప్రణాళికా ప్లాన్ బడ్జెట్‌లో కేవలం రూ. 728 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించారు. ఇది మొత్తానికి చూస్తే 2.20 శాతం మాత్రమే. మరి ఈ కేటాయించిన డబ్బు కూడా పూర్తిగా సంవత్సరం వెళ్లే లోపు ఖర్చు చేయబడాలి. ఆ విధంగా ఆ డబ్బు ఖర్చు చేయడం ఈ రోజు జరగడం లేదు. కేంద్రం ఇస్తున్న నిధులు కూడా ఖర్చు చేయని పరిస్థితులు ఉన్నాయని చెప్పడానికి నిదర్శనాలున్నాయని కూడా నేను ఈ రోజు చెప్పదలచుకున్నాను.

ఉదాహరణకు , జాతీయ వాటర్ షెడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని మనం పరిశీలిస్తే , అందులో 2004-05 లో బడ్జెటు కేటాయింపు రూ. 884 లక్షలు కాగా, చేసిన ఖర్చు రూ. 718 లక్షలు మాత్రమే. అంటే రూ. 166 లక్షలు మనం ఖర్చు చేయలేదు. అదే విధంగా 2005-06 లో చూస్తే కేటాయించింది రూ. 575 లక్షలు అయితే, రూ. 449 లక్షలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అంటే మనం రూ. 126 లక్షలు ఖర్చు పెట్టలేకపోయాము. ఇప్పుడు ఈ సంవత్సరం చూస్తే డిశెంబరు వరకూ రూ. 687 లక్షలు మొత్తం కేటాయించబడితే, ఇప్పటి వరకూ రూ. 431 లక్షలు మాత్రమే ఖర్చు చేయగా, ఇంకా రూ. 256 లక్షలు ఖర్చు చేయవలసిన ఉంది. ఏమిటంటే అగ్రికల్చర్ మంత్రి గారు అన్ని విషయాలూ తెలిసిన వారు. వారు మనకు బడ్జెటు కేటాయించడమే కాదు. దానిని ఏవిధంగా ఖర్చు పెట్టాలో, దాని ఫలితాలు ఏవిధంగా వస్తున్నాయో తెలిసిన వారు. ఆ విషయాలను చూడవలసిన అవసరం మనకు చాలా ఉందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే వ్యవసాయంలో లాభం లేకపోయినా, పంటలు పెంచాలనీ, ధరలను పెంచాలని తెలిసినా, వేరే ఏ వృత్తులూ చేయలేని వారు ఈ రోజు చాలా మంది ఈ వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయంలో లాభాలు లేవు, వసతులు లేవు. ఈ నాడు వ్యవసాయం చేస్తున్న రైతులు, లాభం ఉందని వ్యవసాయం చేయడం లేదు. ఈ విషయాన్ని మనం తెలుసుకోవాలి. బడ్జెటులో కేటాయించిన డబ్బులు అత్యధిక శాతం సబ్సిడీలకు పోతోందని, వ్యవసాయం కోసం తక్కువేనని చెప్పక తప్పదు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పరిస్థితులు ఎక్కడా ఒకే విధంగా లేవు. ఎందుకంటే ఆంధ్ర కోస్తాలతో వ్యవసాయాన్ని పోల్చి చూస్తే , ఆంధ్రలో కెనాల్సు ఉన్నాయి. నీళ్లు వచ్చే అవకాశం వారికి బాగా ఉంది. నీటి సౌకర్యాలు బాగా ఉన్నాయి. కాబట్టి ఆంధ్రలో వ్యవసాయానికి ఒక మాదిరిగా ఉంటుంది. తెలంగాణాలో చూస్తే ఆంధ్రతో దానిని పోల్చితే ఇక్కడ వేరేగా ఉంటుంది. కాబట్టి నీళ్లకు ఇక్కడ నీళ్ల అందుబాటులో ఉండే ప్రదేశం తక్కువగా ఉందని, ఇక్కడ కొంత వెనుకబడి ఉందని చెప్పక తప్పడం లేదు. అందువల్ల పంటలు అనుకున్న ప్రకారం రాకపోవడం, నీళ్లు అందకపోవడం మూలంగా రైతుల ఆత్మహత్యలు, వలసలు వంటివి తెలంగాణాలో అత్యధికంగా ఉన్నాయని చెప్పకతప్పదు. ఈ రాష్ట్రంలో కలసి ఉన్నందున , ఈ 50 ఏళ్ల నుంచి ఇప్పటి వరకూ తెలంగాణాను చూసినట్లైతే, 20 లక్షల ఎకరాల తెలంగాణా భూములు బీడుగా మారాయి. 1956 వ సంవత్సరంలో మనం చూసినట్లయితే, పంట భూములు ఒక కోటీ 15 లక్షల ఎకరాలు తెలంగాణాలో ఉండగా , అవి ఇప్పుడు అంటే 2004-05 సంవత్సరంలో 93 లక్షల ఎకరాలకు తగ్గిపోయాయి.

మ.1.20

ఆంధ్రప్రాంతంలో చూస్తే 1956లో 1,63,90,000 ఎకరాలు ఉండగా 2004-05లో 1,63,94,000 ఎకరాలు అయినది. అంటే 4,000 ఎకరాలు పెరిగింది. ఆంధ్రప్రాంతంలోని పంట భూమి ఒక్క ఎకరం కూడా బీడు భూమిగా మారలేదు. సమైక్య రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయనటానికి ఇది ఒక నిదర్శనం. అభివృద్ధి చెందిన ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేస్తున్నారు. అభివృద్ధి చెందని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అభివృద్ధి, అభివృద్ధి అని అంటున్నారు తప్ప ఇప్పటివరకు ఎన్ని ఎకరాలకు నీరు పారిస్తున్నారనేది తెలియదు. తెలంగాణా ప్రాంతంలో 56 లక్షల ఎకరాలకు నీరు పారుతుందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. సమాధానం చెప్పేప్పుడు నీరుపారే ఈ 56 లక్షల ఎకరాలు ఎక్కడెక్కడున్నాయో చెప్పాలని మీద్వారా కోరుతున్నాను. ఎక్కడైతే నీరు ఉన్నదో, ఎక్కడైతే వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నదో అక్కడనే న్యాయంగా డబ్బు ఎక్కువ ఖర్చవుతుంది. ఇప్పుడు నేను చెప్పిన ప్రకారం ఆంధ్రప్రాంతంలో వ్యవసాయం చేయటానికి అవకాశం ఎక్కువగా ఉన్నది కాబట్టి అక్కడనే డబ్బు ఎక్కువ ఖర్చుపెడుతూ అభివృద్ధి చేస్తుంటే ఈ తెలంగాణా ప్రాంతం మరింతగా వెనుకబడిపోతుంది. ఆంధ్రప్రాంతంలో 86% భూమికి ప్రభుత్వం తరపునుండి నీటి వసతి ఉన్నది. తెలంగాణా ప్రాంతంలో 80% సాగుభూమికి రైతులే సొంత ఖర్చులతో బోర్లు వేసుకోవాలి, బావులు త్రవ్వుకోవాలి, నీటి వసతి ఏర్పాటుచేసుకోవాలి. ఆ బావులకు కూడా వచ్చీరాని కరెంట్ ఒక సమస్య. 2004-05 గణాంకాలను పరిశీలిస్తే తెలంగాణాలో ప్రాజెక్టులు, చెరువులక్రింద సాగయ్యే భూమి కేవలం 6 లక్షల ఎకరాలే. 1956లో అప్పుడు 13.82 లక్షలు సమైక్య రాష్ట్రంలో ఉండేది. అప్పుడు 13.82 లక్షలు ఉంటే ఇప్పుడు ఎంత వచ్చింది? పూర్తిగా తగ్గిపోయింది. దీనినిబట్టి చూస్తే తెలంగాణా బాగుపడిందా లేక బ్రతికి చెడిందా? 1956లో తెలంగాణాలోని మొత్తం పంట భూమిలో 12% భూమికి ప్రభుత్వం సాగునీరు అందిస్తే 50 ఏళ్ల తరువాత 6.47% భూమికి మాత్రమే ప్రభుత్వ ఖర్చుతో సాగునీరు అందిస్తోంది. ఇవి స్టాటిస్టికల్ ఆబ్‌స్ట్రాక్ట్‌నుండి తీసుకున్న గణాంకాలు. అప్పటికి ఇప్పటికి చూస్తే సగానికి తగ్గిపోయినట్లు కనపడుతుంది.

రైతులు బోర్లు, బావులు త్రవ్వుకోవటానికి ఈ ప్రభుత్వంద్వారా సౌకర్యం కల్పించటంలేదు. పైగా డార్క్ ఏరియా పేరుతో బోర్ల త్రవ్వకాన్ని నిషేధించటం జరిగింది. మొదలే నీరు లేదు. ఉన్న గ్రౌండ్‌వాటర్ అయినా తీసుకుందామంటే అది కూడా నిషేధిస్తే తెలంగాణా పూర్తిగా వ్యవసాయానికి అక్కరరాకుండా పోతుంది. కుక్కను చంపటం పాపమే. కాని ఆ కుక్కను చంపాలని అనుకున్నప్పుడు first we call it as a mad dog, then we will kill it. ఇక్కడ కూడా అదే పద్ధతిలో ఉంది కాని వేరే పద్ధతి కాదు. మొదలు ఏ పద్ధతి ఉండి ఉండేది? 50 ఏళ్ల క్రిందట నిజాం పరిపాలన కాలంలో కుంటలు, చెరువులు, ఆ తరువాత పెద్ద చెరువులు ఉండి ఒక గొలుసు రూపంలో ఉండేది. ఆ కుంటలు పోయాయి. చెరువులు కూడా శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని బాగుచేస్తే వాటితో గ్రౌండ్‌వాటర్ పెరుగుతుంది, నీటి పారకం జరుగుతుంది. అది మాత్రమే తెలంగాణాకు కావాలి. వ్యవసాయ మంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. నీరు నిల్వ చేసుకోవటంలేదు కాబట్టి మొత్తం తెలంగాణా ప్రాంతమే డార్క్ ఏరియాగా మారే అవకాశం ఉన్నది. రైతాంగం అనేక కష్టాలను ఎదుర్కొంటోంది. రైతుకు కావలసినది పంట పండించుకోవటమే కాదు, నీరు మరియు కరెంట్ కూడా కావాలి. అవి రెండూ అనుకూలంగా లేనప్పుడు ఆ భూములు దేనికి పనికవస్తాయి? ఆ భూములను మనం ఏమి చేసుకుంటాము? బోర్లు, బావులు త్రవ్వుకోవటానికి లక్షనుండి రెండు లక్షలవరకు అప్పులు చేస్తున్నారు. సహకార బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు 75% నుండి 80% వరకు ఎవరికైతే సౌకర్యం ఉన్నదో వారికి

మాత్రమే అప్పులు ఇవ్వటంవలన ఈ అప్పులు నిజంగా అవసరమైనవారికి పూర్తిగా వినియోగించబడటంలేదని చెప్పటానికి విచారిస్తున్నాను.

కోఆపరేటివ్ మంత్రిగారు ఇక్కడ ఉన్నాయి. మార్చ్ 31 తేదీ లోపల కడితే ఇంట్రెస్ట్ 50% మాఫీ చేస్తామని కోఆపరేటివ్ బ్యాంక్‌లవారు చెబుతున్నారు. మార్చ్ 31 లోపల మనకు పంటలు రావు. ఆ రైతులు ఎక్కడనుండి తెచ్చి కడతారు? కనుక కోఆపరేటివ్ మంత్రిగారిని కోరేదేమంటె ఇంట్రెస్ట్ మాఫీచేసే వ్యవధిని మరో రెండు నెలలపాటు పెంచండి. మే, జూన్ చివరి వరకు గడువు ఇస్తే అప్పుడు కడతారు. అప్పుడు మీరు ఇచ్చే బెనిఫిట్‌ను రైతు వినియోగించుకోగలడు. ఈ ప్రకారం మనం చేయలేనప్పుడు రైతు ఇబ్బందిపడి ప్రైవేటు వ్యక్తులవద్ద అప్పులుతెచ్చి ఆ అప్పు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడతాడు. గత 10 ఏళ్లుగా చూస్తే దేశంలో ఎక్కువమంది ఆత్మహత్యలు చేసుకున్న ప్రాంతం ఈ ప్రాంతమేనని చెప్పకతప్పదు. మా జిల్లాలో 1998 నుండి 2004 వరకు చూస్తే 318 మంది ఆత్యహత్యలు చేసుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు, ఫిబ్రవరి వరకు మా జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో 507 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరందరూ రైతులే. ఇప్పటివరకు 163 మందికి మాత్రమే రిలీఫ్ దొరికింది. 282 మంది కేసులు రిజక్ట్ చేయబడ్డాయి. దాంట్లో 62 కేసులు ఇంకా విచారణలో ఉన్నాయి. రైతు ఒట్టిగా ఆత్మహత్య చేసుకోడు. మనం కొంత చెయ్యి ఇచ్చి దులుపుకోవటం కాదు. వ్యవసాయశాఖామంత్రిగారిని కోరేదేమంటే ఒక జిల్లాలో ఈ మూడేళ్లలో 507 మంది ఆత్మహత్య చేసుకుంటే మీరు ప్రకటించిన రూ.1.50 లక్షలు 163 మందికి మాత్రమే ఇచ్చి 282 మంది రైతులే కారని అనటం అన్యాయం. ఆర్.డి.ఓ.గారు గ్రామానికి వెళితే ఎవరో ఒకరు ఏదో ఒక కథ చెబితే, ఆయన అందుకోసం చనిపోలేదు ఎందుకొరకో చనిపోయాడనో, రైతు కాదనో చెప్పటం జరుగుతోంది. దానిని కూడా ఆపవలసిన అవసరం ఉంది. రైతులకు న్యాయం చేయాలి. ఆపద్బాంధవు స్కీమ్‌లో ప్రభుత్వం తరపున టార్గెట్స్ ఫిక్స్‌చేస్తున్నారు. నేను నిన్ననే చూశాను. ఆత్మహత్యలకు, టార్గెట్స్‌కు ఏమి సంబంధం? 2004–05లో మా జిల్లాలో ఆపద్బాంధవు డెఫినేషన్‌క్రింద వచ్చేవారు 205 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.
మ.1.30

మరి తక్కినవాటికి మాత్రం ఏవిధమైన శాంక్షన్స్ జరగలేదు. అయితే వీటికి అలాటెడ్ బై ది గవర్నమెంట్....... అంటే టార్గెట్స్ ఫిక్స్ చేశారు. 2002-03లో 189 టార్గెట్. 2003-04లో 163. 2004-05లో 205 టార్గెట్. 2006-07లో 162 ఇప్పటి వరకు ఇవ్వడం జరిగింది. అసలు ఈ టార్గెట్ ఫిక్సేషనఏ ఏమిటి అధ్యక్షా? ఒకవేళ నిజంగానే రైతులు ఆత్మహత్య చేసుకుంటేనో లేకపోతే ఏదో కారణంతో చనిపోతేనో అది ఇవ్వకుండా ఈ టార్గెట్ ఫిక్సేషన్ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. టార్గెట్ పెట్టి ఆ టార్గెట్ వరకే మేం ఇస్తాము, తక్కినవాటికి ఈ స్కీం క్రింద ఇవ్వమనడం మాత్రం సమంజసం కాదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. అయితే దీనికి ఒకటే కారణం. మేం ఈ హౌస్‌లో చూస్తున్నదేమంటే తొమ్మిదేళ్ల నుంచి మీరేమి చేశారని ఒకరంటే మూడేళ్లలో మీరేమి చేశారని మరొకరంటున్నారు. నేను ఇప్పటికైనా కోరుకునేదేమంటే ఎవరేమి చేసినప్పటికీ మనందరం కూడా రైతుల కొరకే చేస్తున్నాము కాబట్టి దయచేసి తొమ్మిదేళ్ల పాలనలో కానివ్వండి, లేకపోతే మూడేళ్ల పాలనలో కానివ్వండి తొమ్మిదేళ్ల పాలనను మూడేళ్ల పాలనతో పోల్చి, లేకపోతే మూడేళ్ల పాలనను తొమ్మిదేళ్ల పాలనతో పోల్చి మాట్లాడుకుంటున్నట్లు మాత్రం కాకుండా మనం రైతులకు ఏమి చేయాలి? రైతులకు ఏ సదుపాయాలు కల్పించాలి? రైతులు ఎట్లా బాగుపడతారు? మనం కేటాయించిన డబ్బు రైతులకు ఏవిధంగా చేరుతున్నదని, దానికి ఏ విధమైన ఫలితాలు వస్తున్నాయని దాని మీద మనం మాట్లాడుకోవాలి కాని ...... ఏది మాట్లాడినా తొమ్మిదేళ్లలో మీరేమి చేశారని, లేకపోతే మూడేళ్లలో

మీరేమి చేశారని కంపేర్ చేసుకోవడం కాదు. మనం చేస్తున్న పనికి ఫలితం ఏమి వస్తున్నదని మాత్రం విచారించడం సమంజసమని మీ ద్వారా నేను తెలియపరుస్తున్నాను. రైతులఆత్మహత్యలుజరిగిన16జిల్లాలలో వాటిని నివారించడానికి వడ్డీ మాఫీ చేయాలని నేను ఇంతకు మొదలే చెప్పాను. ఆ ప్రకారంగా చేయాల్సిన అవసరమున్నది. రైతుల వడ్డీ మాఫీ గురించి కేంద్రం వాటా 50 శాతం అనుకున్నా రాష్ట్రం వాటాగా కనీసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించవలసివుండగా ఈ బడ్జెట్‌లో పది శాతం అంటే వంద కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి ఏ విధంగా వారందరికీ ఇవ్వబోతున్నారనేది తెలుసుకోవాల్సిన అవసరమున్నది. సొంత ఖర్చులతో బోర్లు, బావులు త్రవ్వుకొని కష్టపడుతున్న రైతులకు ..... నేను ఇంతకుమొదలే చెప్పినట్లు తొమ్మిది గంటల కరెంట్ ఇవ్వాలి. మాకు మొదలే ఇబ్బంది ఉన్నది. మేం చచ్చీ చెడీ బోర్లు, బావులు త్రవ్వుకుంటే అందులో నీళ్లు లేవంటే...... మరీ ఏడు గంటల కరెంట్ అంటే ఈ ఏడు గంటల కరెంట్ కూడా రాత్రి వస్తున్నది. ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ మంత్రి గారు వరి పొలం పెట్టుకోవద్దని, మెట్ట పంటలు వేసుకోమని చెబుతున్నారు. అంటే బాగాయతులలో వ్యవసాయం చేసుకోవాలంటున్నారు. బాగాయతులలో వ్యవసాయం చేసుకోవాలంటే దానికి పగటిపూట నీళ్లు పెట్టుకోవాలి. పగటిపూట నీళ్లు పెట్టుకోవాలంటే మీరిచ్చే రాత్రి పూట కరెంట్ వల్ల రాత్రిపూట నీళ్ల కోసం పోతే పాములు కుట్టి, తేళ్లు కుట్టి, కరెంట్ షాక్ కొట్టి అతను చనిపోతే ఆ రైతు కుటుంబానికే నష్టం కాకుండా ఆ పంటకు కూడా నష్టం కలుగుతుంది. ఎంతో కష్టపడి , అప్పులు చేసి రైతులు బోర్లు, బావులు త్రవ్వించుకొని, వాటికి కరెంట్ మోటార్లు బిగించుకొని చేస్తే మనం ఇవ్వాళ వాళ్లకి తగిన కరెంట్ ఇవ్వకపోవటం వల్ల అతను పడిన కష్టానికి నష్టమే జరుగుతున్నది కాని ఏ విధమైన లాభం కలగడం లేదు. నీళ్లు సమయంలో కట్టకపోతే పంట దిగుబడి రాదు. వచ్చినా నాణ్యత తగ్గిపోతుంది. ఇవన్నీ తగ్గినా సపోర్ట్ ప్రైస్ ఏమైనా ఇస్తారా అంటే దానికి కూడా వీలు లేదు. రాయలసీమలో రెండో పంటకు నీళ్లివ్వడం కోసం మా తెలంగాణా ప్రాంతంలోని పంటలు ఎండిపోయినా ఫరవా లేదని మీరు ఆలోచించినప్పుడు ఇక్కడి రైతులు ఆందో ళన చేశారు. మా ప్రాంతంలోని జిల్లాలో నేను సొంతంగా తిరిగి చూశాను. నా నియోజకవర్గంలో పంటలు ఎండిపోయాయి. మక్క జొన్నపంటను ఎంతో కష్టపడి పండించుకొని దానిని తీసివేసే సమయంలో చంకబాగుడు అంటాము.

వరి పొట్టలో ఉన్నప్పుడు కరెంట్ లేకపోవడం వలన అటు వరి ఎండిపోయింది. ఇటు చంకబాగుతున్న మక్కజొన్న కూడా ఎండిపోయింది. అలాంటప్పుడు రైతులు ఎక్కడికిపోవాలి? కరెంట్ లేకపోయిందని పంటలు ఎండిపోతే ఏమి చెయ్యాలి? మాకు కరెంట్ ఎందుకు రావడం లేదు. శ్రీశైలంలో నీళ్లు ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో కూడా పూర్తి స్థాయిలో నీళ్లు ఉన్నాయి. కాని, కరెంటు ఉత్పత్తి మాత్రం పూర్తి స్థాయిలో చెయ్యలేదు. మేము మొత్తుకున్నాము. ఈ తెలంగాణాలో కరెంటు లేకపోతే రైతులకు ఇబ్బంది కలుగుతుంది. మీరు కరెంటు పూర్తి స్థాయిలో జనరేట్ చెయ్యాలని చెప్పాము. అంటే, లేదు మేము కరెంటు కూడా ఉత్పత్తి చెయ్యాలి. నీళ్లు కూడా మనం దాచుకోవలసిన అవసరం ఉంది, ఆ నీటిని మంచిగా వినియోగించుకోవాలి. ఇప్పుడు కరెంటు కనుక ఉత్పత్తి చేసినట్లయితే నీరు సముద్రంలోకి పోతుంది కాబట్టి చెయ్యడం లేదని అన్నారు. ఇక్కడ వీరి ప్రాణం పోయినా ఫరవాలేదు కాని మీరు మాత్రం కరెంటు ఉత్పత్తి చేసి సముద్రానికి నీళ్లు వదిలిపెట్టదలచుకోనట్లే కదా. నీళ్లు దాచుకొని ఇక్కడి రైతులకు పంట నష్టం జరిగినా ఇక్కడి రైతుల గురించి పట్టించుకోకపోతే ఎట్లా? ఇవ్వాళ వారి భూమి ఎండిపోయింది. దానికి కారణం ఎవరు? దాని గురించి స్టేట్‌మెంట్ అడిగితే ఎక్కడా పంట ఎండలేదని కూడా చెప్పారు. ఇక్కడ చూస్తే తెలుస్తుంది. వరి పొలాలు కానివ్వండి, మొక్కజొన్న పంటలు కానివ్వండి ఒకటేమిటి బోలెడంత ఈ ఏరియాలో పంటలు ఎండిపోయాయి. మేము అన్ని వెళ్లి చూసాము. రైతుల ఏడుపు కూడా చూసాము. మా దగ్గర ఒక సేయింగ్ ఉంది. ఎద్దు ఏడ్చిన

వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ముందర పడదని. కనుక రైతును మనం ఎప్పుడూ ఏడ్పించకూడదు. రెండవ పంటకు శ్రీశైలం వాటర్ కొసం రైతులుఅడిగినా పట్టించుకోకుండా శ్రీశైలంలో నీటిని నిలువ చేస్తూ వచ్చారు. ఇక్కడ రైతులు ఆందోళన చేసిన తరువాత వాటిని నిలిపివేయడం జరిగింది. రాత్రి పూట కరెంటు గురించి ఇప్పుడే నేను చెప్పాను. అందుకే ఇప్పటికైనా సరే ఇంకా కరెంటు కొన భూములకు, కొన పంటలకు మా ప్రాంతంలో అవసరం ఉంది కాబట్టి ఆ సదుపాయం దినం పూట కల్పించాలని మాత్రం మీ ద్వారా తెలియపరుస్తున్నాను. రాత్రి పూట కరెంటు ఇవ్వడం వల్ల తెలంగాణా రైతులు ప్రతి ఏటా ప్రత్యేకంగా చని పోతున్నారు. నేను ఇప్పుడే ఆ ఫిగర్స్ కూడా చూపించాను. నష్టపరిహారం ఇవ్వడానికి కూడా మనం ఏదో విధంగా టార్గెట్స్ పెట్టి ఏదో విధంగా నష్టపరిహారం ఇవ్వకుండా చేస్తే ఆ రైతులు ఎక్కడికి పోవాలి, ఏమి చెయ్యాలి? రైతుకు ఇంకొక పని లేదు. అతను చేయవలసిన అవకాశం కూడా లేదు. ఇక నల్గొండ నీళ్లలో ఫ్లోరైడ్ ఉన్నదని అందరికీ తెలుసు. ఈ ఫ్లోరైడ్ పంటలలో కూడా వస్తున్నదని మన దగ్గర నుండి వెళ్లిన ఒక ప్రొఫెసర్ గారు చెప్పారు. ఆయన పరిశోధన చేసి పంటలలో ఫ్లోరైడ్ ఉందని ఆ పంట తింటే కూడా ఫ్లోరైడ్ వస్తుందని చెప్పారు. దాని వల్ల నల్గొండ ప్రజలు ఎక్కడికీ పోలేకపోతున్నారు. ఇక వాళ్ళు ఎక్కడికి పోలేక అక్కడే పడి ఉన్నారు. మనం వారి గురించి ఏమైనా ఆలోచిస్తున్నామా? నీళ్ల గురించి, పంటల గురించి, భూముల గురించి మనం వారికి ఏమైనా చేస్తున్నామా? మేము ఎంత మొత్తుకుంటున్నామో నల్గొండ ప్రజల గురించి. కాని, ఈ బడ్జెట్‌లో వారి కోసం ఏమైనా కేటాయించడం జరిగిందా? అదే మాదిరిగా ఇవ్వాళ మన రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయదారులున్నారు. వారికి కావలసిన సౌకర్యాలు ఏమి చెయ్యాకుండా ఉంటే వారు ఎక్కడికి పోవాలి? పంటలు పండించుకోవాలంటే కరెంటు లేదు. నీరు కావాలంటే, ఎంత లోతుకుపోయినా నీళ్లు రావాయో. ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి పంటలు వేసినా పంటలు పూర్తిగా పండే నమ్మకం లేకపోయే. రైతులకు ఎక్కడా అప్పు దొరకదు. గవర్నమెంటు అప్పులు ఇవ్వదు. కోఆపరేటీవ్ బ్యాంకులు కూడా అప్పులు ఇవ్వడం లేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రైతులు ఆందోళన చేసినప్పటికీ వారిని పట్టించుకోకపోతే వారి బ్రతుకు ఏమి కావాలి? మనం ఈ బడ్జెట్ గురించి ఎంతో చెబుతున్నాము. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఎన్నో కోట్లు పెంచామని అంటున్నారు. ఆ పద్దు క్రింద అన్ని కోట్లు పెంచాము, ఈ పద్దు క్రింద ఇన్ని కోట్లు పెంచామంటున్నారు. ఈ పద్దులతో రైతులకు ఏ విధమైన లాభం అవుతుంది? ఇప్పటికైనా వారిలో ఏమైనా ఎదుగుదల ఉన్నదా అనేవిషయాల గురించి ఒక గ్రాఫ్ మనం వేసుకోవడం అవసరమని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను.

మ.1.40

అధ్యక్షా, ఇక పంటల నష్టపరిహారం చూస్తే, పంటల బీమా పంటల బీమా అని అంటున్నాం గానీ అది ఎక్కడ వచ్చిందో, ఏమి జరిగిందో తెలియదు. ఫ్లోరైడ్ ఇబ్బంది కూడా రైతులకే ఉంటుంది గానీ ఎవరికో ఉండదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను కూడా రైతునే. లాల్‌బహదూర్ శాస్త్రిగారు జైజవాన్, జై కిసాన్ అని అన్నారు. అందుకనే నేను కూడా కిసాన్‌గా వచ్చి పని చేస్తున్న వాణ్ణి . రైతులు పడుతున్న బాధలను చెప్పడానికి ఇంతకన్నా మంచి అవకాశం, వేదిక లేదు కాబట్టి చెబుతున్నాం, ఏదో అహో ఒహో అనడం కాదు. దాని వల్ల రైతులకు ఏమైనా లాభం జరుగుతుందా? రైతుల బాధలేమిటో దయచేసి చూడండి. ఇక్కడ టైము కేటాయించబడింది రైతులకుండే బాధలేమిటో పరిశీలించడానికి . ఎవరైనా మీకు వ్యతిరేకంగా మాట్లాడితే మొత్తుకోవడం కాదు. నేను ఒక రైతుగా ఈ విషయాలను బయటపడుతున్నాను. ఆ విషయాలను సభా దృష్టికి తీసుకొస్తున్నాను.

మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను, వాటిని పరిశీలించడానికి ప్రయత్నం చేద్దాం, మాట్లాడేటప్పుడు లొల్లి పెట్టవద్దని సభ్యులందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తాటికాయలంత అక్షరాలతో దినపత్రికలలో పతాక శీర్షికన వార్తలువచ్చాయి ఈ వ్యవసాయం గురించి, రైతుల బాధల గురించి. " సాగర్ చివర వున్న భూములకు నీరు లేదు, తెలంగాణాలో కరెంటు లేదు, కందులు, పసుపు, పంచదారకు అన్యాయం, క్రషింగ్‌కు నోచుకోని చెరకు, గిట్టుబాటుగాని పొగాకు ధర, మిర్చీదీ అదే దారి, సీమలో కిలో టమాటాలు ఇరభై పైసలు " పరిస్థితి ఈ విధంగా వుంటే అన్నదాతను ఆదుకునే వాడు లేడనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఒకటి సంతోషమేమంటే, మొన్నటి కలెక్టర్ల మీటింగులో ముఖ్యమంత్రిగారు కలెక్టర్లను ఆదేశించడం జరిగింది. పత్రికలలో ఇటువంటివి వస్తే మాత్రం తూచా త ప్పకుండా స్పందించి విషయమేమిటో కనుక్కొని దాని మీద వెంటనే యాక్షన్ తీసుకోమని ముఖ్యమంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు కాబట్టి నేను చెప్పిన ఈ విషయాల మీద కూడా యాక్షన్ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణాలో పండించే పంటకు అయ్యే ఖర్చును ఆంధ్రలో పండించే పంటకు అయ్యే ఖర్చుతో పోల్చి చూసినపుడు, తెలంగాణాలో ఖర్చు, పెట్టుబడి ఎక్కువ అవుతుందనే విషయం మనందరికీ తెలుసు . దీనికి కారణం – సాగయ్యే భూమిలో 80 శాతం భూమి కేవలం బోర్లు, బావుల క్రింద వుండడమే. బోర్లు, బావులు తవ్వడానికి చేసిన అప్పుల వడ్డీలు, విద్యుత్ సౌకర్యం, నిర్వహణకు అయ్యే ఖర్చు తదితరవన్నీ కూడా తెలంగాణా రైతుపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో, పంటలకు కనీస మద్దతు ధరను నిర్ణయించేటపుడు కాల్వల క్రింద సాగయ్యే పంటలకు, బోర్లు బావుల క్రింద పండే పంటలకు వ్యత్యాసం పాటించవలసిన అవసరం వుంది. ఎందుకంటే తెలంగాణాలో కరెంటుతో బోర్లు, బావుల క్రింద పంటలు పండించడానికి అయ్యే ఖర్చు ఎక్కువ . 80 శాతం ప్రభుత్వ నీళ్లతో ఆంధ్రలో పండించే పంటలకు అయ్యే ఖర్చు తక్కువ. అటువంటపుడు మమ్ములను కూడా వారితో బాటు చూస్తే మా పరిస్థితి ఏమి కావాలి? కనీస మద్దతు ధర వారికి, మాకు ఒకే రకంగా ఇస్తున్నారు, అలా గాకుండా కాల్వల క్రింద సాగయ్యే పంటలకు, బోర్లు బావుల క్రింద పండే పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించేటపుడు వ్యత్యాసం పాటించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. బోర్లు, బావుల క్రింద పండించే పంటలకు కనీస మద్దతు ధరను పెంచవలసిన అవసరం వుందని మరొకసారి మంత్రిగారికి మనవి చేస్తున్నాను. చెరకును పండించిన రైతులకు కనీస మద్దతు ధర పెంచాలని కొన్నేళ్లుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

సాగునీటి వసతి తక్కువగా వున్న ప్రాంతాలలో 80 శాతం మెట్ట పంటలు వేయాలని ప్రభుత్వం రైతులను కోరుతోంది. కాని మెట్ట పంటలపై తగిన రీతిలో పరిశోధనలు జరగడం లేదు. వాటిపై కూడా పరిశోధనలు చేయించ వలసిన అవసరం వుంది. మొన్న మేము పసుపు ధరను పెంచమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తే, మీకు డిమాండ్స్‌పై, బడ్జెటుపై మాట్లాడే అవకాశం వస్తుంది, అప్పుడు మాట్లాడండని అన్నారు. ఇప్పటి వరకు పసుపు ధర గురించి ఏమి నిర్ణయం తీసుకున్నారో తెలియదు, మరొకసారి ఆ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నాం . ఇప్పటికి ఐదు రోజులైంది, ప్రభుత్వం ఏమి నిర్ణయించిందో తెలియదు. దాని గురించి కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రత్యేకంగా వ్యవసాయదారునికి వుండే ఇబ్బందేమంటే, తాను పండించిన పంటకు ధరను నిర్ణయించలేడు. కానీ ఉదాహరణకు ఇప్పుడు ఈ మైకును తీసుకోండి, దీని ఉత్పత్తిదారుడు ఎవరైతే ఉంటారో అతనే రూ. 500 లనో లేక మరొక రేటనో ధర నిర్ణయిస్తాడు. కానీ ఈరోజు రైతు పరిస్థితి ఏమిటి? ఎవరైతే వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారో వాళ్లే ధరను నిర్ణయిస్తున్నారు గానీ రైతు మాత్రం నిర్ణయించడం లేదు. వ్యవసాయాన్ని బాగు చేస్తామని అంటున్న వ్యవసాయ మంత్రిగారున్నారు కాబట్టి ఈ విషయంపై తప్పకుండా పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఉత్పత్తి చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది, ఎంత శ్రమ వెచ్చించాల్సి వస్తోంది, అమ్ముకోవడానికి ఎంత ఖర్చు అవుతోందనే విషయాలపై పూర్తి అవగాహన ఆ వస్తువును ఉత్పత్తి చేసిన వాళ్లకే అవగాహన వుంటుంది. కాని దేశంలో 70 శాతం పైగా రైతులున్నప్పటికీ, వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించే అధికారం ఆ ఉత్పత్తులను సృష్టించిన రైతులకు లేకుండా పోయింది. వ్యవసాయోత్పత్తులు కొనుగోలు చేసే వ్యక్తులు వాటి ధరలను నిర్ణయించడం దురదృష్టకరం . రైతు ఇంటి నుంచి మధ్యవర్తికి చేరిన తర్వాతే ఆ వ్యవసాయోత్పత్తుల ధర పెరుగుతోందే తప్ప రైతు దగ్గర వున్నంత కాలం మాత్రం ఎప్పుడూ రేటు పెరగడం లేదనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. అయితే గవర్నమెంటైనా ముందుకు రావాలి ఆ ధరను ఇవ్వడానికి, లేదంటే రైతులు ఆ మధ్యవర్తులకు తక్కువ ధరకు అమ్ముకోవాలి. గవర్నమెంటు ముందుకు రాకపోతే రాబోయే ప్రణాళికలో 4 శాతం వృద్ధిని సాధించాలని ఏదైతే కోరుకుంటున్నారో అది జరగడానికి అవకాశం తక్కువగా వుంటుంది. మనం పద్దుల ప్రకారం ఏవైతే డబ్బులు ఖర్చు పెడుతున్నామో, వాటి వల్ల పూర్తిగా రైతులకు లాభం చేకూరాలంటే మన దగ్గర అటువంటి మెషినరీ కూడా వుండాలి. కాని అటువంటి మిషనరీ మన దగ్గర లేదు. ఖాళీగా వున్న మండల వ్యవసాయాధికారుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని డిమాండ్స్ పత్రాలలో పేర్కొన్నారు. అయితే ఈ పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి, ఎన్ని భర్తీ చేశారో తెలిసే పరిస్థితి లేదు.

ఛైర్మన్ : కాంతారావుగారూ, ఇంకా ఎంత సేపు మాట్లాడుతారు?

కెప్టెన్ లక్ష్మీకాంతారావు : ఇంకొక గంటైనా మాట్లాడుతాను మేడమ్. ఇంకా వెటర్నరీ సబ్జెక్ట్ వుంది. కావాలంటే రేపు కంటిన్యూ చేస్తాను.

ఛైర్మన్ : ఓ.కె. , రేపు కంటిన్యూ చేద్దురుగానీ . Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on 22and March, 2007.

( The House then adjourned at 1.49 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 22nd March, 2007. )

***********